మాన్యుల్ గత వారం రోజుల్లో వెల్లడైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

20-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 79, పేజీలు : 10+4 వెల : 6.50

దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం

చర్చి పునర్నిర్మాణంలో కూలిన గోడ, ఇద్దరు మృతి

5లో

## నిజాలెందుకు దాచారు?

### అవినాష్ రెడ్డిని గుచ్చిగుచ్చి ప్రశ్నించిన సిబిఐ అధికారులు



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ మరింత వేగం పుంజుకుంది. సిబిఐ విచారణలో భాగంగా బుధవారం నాడు ఓవైపు కడప ఎంపి అవినాష్ రెడ్డిని ఐదు గంటల పాటు విచారించిన అధికారులు ఇదే సమయంలో చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సుధీర్ఘంగా ప్రశ్నించారు. మొదట అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను వేరు వేరుగా విచారించిన సిబిఐ అధికారులు ఆ తరువాత ముగ్గురిని కలిపి విచారించినట్లు సమాచారం. విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు రాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వైద్య పరీక్షల తరువాత సాయంత్రం ఐదు గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సంచలనం రేపిన వైఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ వేగంగా సాగుతోంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ విచారణలో భాగంగా అనుమానితులుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టుచేసి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వుంచడం తెలిసిందే. ఇదే ≫7

# సెప్టెంబర్ నుంచి విశాఖ పాలన

### నౌపడ సభలో సిఎం బహిరంగ ప్రకటన

### రూ.5756 కోట్లతో నాలుగు అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నం నుంచే పరిపాలన సాగిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నౌపడ బహిరంగ సభలో ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో బుధవారం గ్రీన్ ఫీల్డ్‌పోర్టుకు సిఎం శంకుస్థాపన, సముద్రపూజ చేశారు. రూ.4362 కోట్లతో నిర్మించనున్న పోర్టుకు పైలాన్ ఆవిష్కరణ అనంతరం హెలికాప్టర్‌లో నౌపడ బహిరంగ సభకు వచ్చారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా ముఖచిత్రమే మారుతుందన్నారు. జిల్లాలో 193 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్నప్పటికీ గడిచిన 75 ఏళ్లలో ఇంత వరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మీబిడ్డ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో మూలపేట పోర్టుతో పాటు బుడగట్లపాలెం హార్బర్ తెచ్చుకున్నామన్నారు. అలాగేఈరోజు మహేంద్రతనయ రిజర్వాయర్, గొట్ట ≫2



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి అమర్‌నాథ్ తదితరులు

## సిబిఐ విచారణ సక్రమమేనా?

### అనేక ఆరోపణలు చేస్తున్న సాక్షులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్19:** వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ ఉద్దేశ పూర్వకంగా తప్పుడు విచారణ చేస్తుందని భావించేందుకు అనేక తార్కాణాలు ఉన్నాయి. ఈ విషయంలో సిబిఐ అధికారులపై సాక్షులు ఆరోపణలు చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2019 మార్చి 14వ తేదీ మధ్యరాత్రి పులివెందులలోని తన నివాసంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. కొంత మంది సాక్షులు న్యాయస్థానాల ముందు పోలీసు అధికారుల ముందు దాఖలు చేసిన ఫిర్యాదులను బట్టి సాక్షులు తమ వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు సిఆర్‌పిసి 164 కింద వాంగ్మూలాలను ఇచ్చేందుకు అంగీకరించినప్పుడు వారిపై సిబిఐ దర్యాప్తు అధికారులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి స్వతహాగా స్త్రీలోలుడు అనే అంశాన్ని కూడా సిబిఐ ఉద్దేశ పూర్వకంగా విస్మరించింది. సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసేందుకు ఆడియా, వీడియో సాధాలను ఉపయోగించలేదు. రాంసింగ్ అడిషనల్ ఎస్పీ నేతృత్వంలోని సిబిఐ దర్యాప్తు బృందం సాక్షులపై థర్డ్ డిగ్రీ టార్చర్‌ను ప్రయోగిస్తున్నారి సాక్షులు వాపోతున్నారు.
నేరంతో సంబంధంలేని వ్యక్తులపై తప్పుడు సాక్ష్యం చెప్పమని సిబిఐ అధికారులు బలవంతం చేశారు. హత్య జరిగిన పడకగదిని శుభ్రపరిచిన సమయంలో అక్కడ ఉన్న సాక్షులతో మాట్లాడినతర్వాత వచ్చినఅభిప్రాయాల మేరకు వీరిలో కొందరు సాక్షులను ఇంత వరకు సిబిఐ విచారించనేలేదు. ఆ సమయంలో అక్కడ వివేకానందరెడ్డి స్నేహితులైన లాయర్ కరుణాకర్‌రెడ్డి,అతని సోదరుడు డాక్టర్ నాగేంద్ర రెడ్డి లాంటి విద్యావంతులను సిబిఐ వారు ఉద్దేశపూర్వకంగానే విచారించలేదు. వారినివిచారిస్తే వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి,వైఎస్ అవినాశ్ రెడ్డిలపై సిబిఐ వారు చేసే తప్పుడు ఆరోపణలు నిలువవని ≫2

### జనాభాలో చైనాను అధిగమిస్తున్న భారత్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఇన్నాళ్లుగా చైనా కాపాడుకుంటూ వస్తున్న రికార్డు ఇప్పుడు బద్దలైంది. 142.86 కోట్ల జనాభాకు చేరుకున్న భారత్, చైనా రికార్డును బద్దలు కొట్టింది. తద్వారా ఈ భూమి మీద అత్యధిక జనాభా కలిగినదేశంగా భారత్ ఆవిర్భవించింది. ప్రస్తుతం చైనా జనాభా 142.57 కోట్లుగా ఉంది. దీన్ని భారత్ అధిగమించినట్లు ఐక్య రాజ్య సమితి అధికారికంగా కీలక ప్రకటన చేసింది. 1950ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభాను గణించడం మొదలు పెట్టింది. అప్పటినుంచి ఇప్పటి వరకూ భారత్ ≫2



### 1000 కిమీ మైలురాయికి చేరిన 'యువగళం'

### లక్ష్యం దిశగా లోకేష్ అడుగులు

### ప్రతి 100 కి.మీకు ఓ వరం

**కె.సురేష్‌బాబు/అమరావతి**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక 'యువగళం' పాదయాత్ర 1000 కిలోమీటర్ల మైలురాయి చేరుకుంది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం పుంచి పాదయాత్ర ప్రారంభించిన యువనేత అవిశ్రాంతంగా లక్ష్యందిశగా దూసుకుపోతున్నారు. 77 రోజుల పాటు 27 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లక్షలాది మంది ప్రజలను చైతన్యవంతం చేయటంలో సఫలీకృత మయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఉమ్మడి అనంతపురంలో 9 అసెంబ్లీ ≫7




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.



బుధవారం మూలపేటలో గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు శంకుస్థాపన సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# సిబిఐ విచారణ సక్రమమేనా?

≫ సిబిఐకి తెలుసునని అర్థమవు తోంది. నేరస్థలంలో దొరికిన వివేకానందరెడ్డి రాసిన లేఖను దాచిపెట్టమని చెప్పడంలో నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రవర్తన అత్యంత అనుమాన స్పదంగా ఉంది. నేరం జరిగిన మొదటి క్షణంలో మరణించిన వ్యక్తి వైఎస్ వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోషించిన పాత్ర చాలా విచిత్రంగా,అత్యంత అనుమానాస్పదంగా ఉంది. అందరికంటే ముందుగా నేరస్థలం చేరుకున్న వివేకానందరెడ్డి పిఏ ఎం.వి. కృష్ణారెడ్డి,నేరం జరిగినప్రదేశంలో మరణించే ముందు వివేకానందరెడ్డి రాసిన లేఖను కొనుగొన్నాడు. అందులో 'నేను డ్యూటీకి త్వరగా రావాలని కోరినందుకు నా డ్రైవర్ నన్ను దారుణంగా కొట్టాడు, చాలాకష్టపడి ఈ ఉత్తరం రాశాను. డ్రైవర్ ప్రసాద్‌ని వదలొద్దు, డ్రైవర్‌ను వదిలిపెట్టవద్దు, మీ వివేకానందరెడ్డి' అని ఉంది. వెంటనే ఎం.వి. కృష్ణారెడ్డి హైదరాబాద్‌లో ఉన్న నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఫోన్ చేసి ఆ ఉత్తరం గురించి తెలియజేసి ఫోన్‌లో చదివి వినిపించారు. కానీ నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి లేఖను ఇతరులకు తెలియకుండా దాచిపెట్టమని,పోలీసులతో సహా ఎవరికీ చూపించవద్దని గట్టిగా ఆదేశించారు. ఆలాచేస్తే పోలీసుల నుంచి సమస్య వస్తుందని కృష్ణారెడ్డి భయాన్ని వ్యక్తపరచగా, తాను పులివెందులకు వచ్చిన తర్వాత ఆ లేఖసంగతి చూసుకుంటానని చెప్పాడు, అయుతే ఇనయతుల్లా,వైఎస్ అవినాష్‌రెడ్డి నేరం జరిగిన ప్రదేశానికి రాకముందే ఆయన ఆతేలిను ఎడ్డల ప్రకాష్‌ద్వారా తన ఇంటికి పంపారు. ఈ విషయం అవినాష్‌రెడ్డికి తెలిసి ఉంటే పోలీసులకు హత్య జరిగిందని సమాచారం ఇచ్చేవాడు, వివేకానందరెడ్డి ఇంటి తలుపులను పోలీసులు వచ్చేవరకు మూయించి ఉండేవారు. మొత్తంగా యెర్ర గంగిరెడ్డి, అతని గ్యాంగ్ వివేకానందరెడ్డిని హత్య చేస్తారని నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ముందే తెలుసునని అర్థమవుతోంది. లేఖను దాచి పెట్టడం గురించి, వివేకానందరెడ్డి రెండో వివాహం గురించి,అదే విధంగా రెండో భార్య 'షేక్ షమీమ్' వాంగ్మూలములోని సంగతులను సిబిఐ వారు తమ చార్జిషీట్లలో ఇనుమంత కూడా పేర్కొనక కోర్టుల దృష్టి నుంచి పెట్టారని తెలుస్తోంది. అప్రూవర్‌గా మారిన హంతకుడు షేక్ దస్తగిరి వాంగ్మూలాలలో పరస్పర విరుద్ధ విషయాలు ఉన్నాయి. ఇది రాజకీయ హత్య కాదని, కేవలం సెటిల్‌మెంట్ చేయించిన వీలునామాలు దొంగిలించడానికి వ్యక్తి అల్లుడే చేయించిన హత్య అని ఆధారాలు మేరకుతెలుస్తున్నాయి. నేరస్థలం నుంచి దొంగిలించిన డాక్యుమెంట్స్ బెంగుళూరు లాండ్ సెటిల్మెంట్‌కు సంబంధించినవి కావని, అవి తన రెండో భార్య,తన కుమారుని పేర వివేకానందరెడ్డి రాసిపెట్టుకున్న నోటరీ చేయించబడిన వీలునామాలే, ఉద్దేశపూర్వకంగానే సిబిఐ ఇన్వెస్టిగేషన్ దారి తప్పించిన తెలుస్తోంది. వివేకానందరెడ్డిది హార్ట్ ఎటాక్ కథను వైఎస్ అవినాష్‌రెడ్డి సృష్టించారనేది పూర్తిగా అవాస్తవమని, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యము లేకున్నా పదే పదే నోటీసులు ఇస్తున్నారని తెలుస్తోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు కుట్రదారులైన నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నర్రెడ్డి సునీతలు హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు శంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,అవినాశ్‌రెడ్డి,మనోహర్‌రెడ్డిలను ఈ కేసులో ఇరికించేందుకు సిబిఐతో కలిసి కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదనపు ఎస్పీ శ్రీరాంసింగ్ విచారణాధికారిగా వచ్చిన తర్వాతే ఈ కుట్ర ప్రారంభించారని, గతంలో సేకరించిన విచారణాధికారులు సేకరించిన సాక్ష్యాలు, ప్రస్తుత విచారణాధికారి వండిపెట్టిన ప్రస్తుత ప్రాసిక్యూషన్ కథనానికి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి.

# విశాఖ పాలన

≫ బ్యారేజ్ వద్ద ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రానున్న రెండేళ్లలో శ్రీకాకుళం జిల్లా వెనుకబాటు జిల్లా నుంచి అభివృద్ధి చెందుతున్న జిల్లాగా మారనుందని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యధిక మత్స్యకారులు ఉన్న శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు వారి జీవితాల్లో వెలుగులు రేఖలు నింపుతుందన్నారు. గంగపుత్రుల కళ్లల్లో కాంతులు నింపడానికి రూ.366 కోట్లతో బుడగట్లపాలెంలో ఫిషింగ్‌హార్బర్, మంచినీళ్లపేటలో రూ.85 కోట్లతో ఫిష్ లాండింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. ఐదంతా రానున్న రెండేళ్లలో మత్స్యకారుల జీవితాల్లో ఆనందం రాబోతుందన్నారు. మనం అధికారంలోకి రాక ముందు ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలించారు. అప్పుడు ఈ తీర ప్రాంతం, మత్స్యకారులు వారికి కనబడలేదా అని సిఎం ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం రూ.700 కోట్లతో కిడ్నీ రిసెర్చ్ సెంటర్‌ను జూన్‌లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. వచ్చే నెల 3న భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి భూమిపూజ చేస్తున్నామని సిఎం ప్రకటించారు. తాను అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రతి ఇల్లు అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని ప్రతి అక్క చెల్లెమ్మ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రెండు లక్షల ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఎలాంటి లంచాలు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ప్రతి ప్రాంతము అభివృద్ధి చెందాలని కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నామని ఇది కొంత మంది నాయకులకు నచ్చక మీ బిడ్డపై కక్ష కట్టి పని చేస్తున్నారన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి వ్యక్తి అభివృద్ధి కోరుకునే మనం ఎప్పుడూ అజెండాతో ప్రజలు నమ్ముందే వారికి రానున్న రోజుల్లో మీరే తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు ఇచ్చారు. రానున్న యుద్ధంలో నా నమ్మకం మీరే నా ఆత్మీయులు మీరే. దేవుని దయ మీ చల్లని దీవెనలు ఉంటే ఆ దుష్ట చతుష్టం ఏమీ చేయలేదని అన్నారు. నాపైమీరు ఎలా చల్లని దీవెనలతో ఆశీర్వదించుతున్నారో అలాగే టెక్కలిలో మీ దువ్వాడ శ్రీను కూడా ఆశీర్వదించి అతనికి అండగా నిలవాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కిల్లి కృపారాణి, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠ్కర్, ఎంపీపీ మేడుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, సర్పంచ్ జీరు బాబూరావు, పిలక బృందాదేవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అవినాష్ నుంచి నాకు ప్రాణ హాని ఉంది

## భద్రత పెంచాలని ఎస్పీని కలిసిన అప్రూవర్ దస్తగిరి

**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉండి, అప్రూవర్‌గా మారిన దస్తగిరి తనకు సిఎం జగన్, ఆయన సోదరుడు ఎంపి అవినాష్ నుంచి ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్‌ను కలిసి తనకు సెక్యూరిటీ పెంచాలని ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంపి అవినాష్‌రెడ్డి పదేపదే తనను డబ్బులకు అమ్ముడుపోయాడని ఆరోపించడం సరికాదన్నారు. డబ్బు తీసుకున్నట్లు వారునిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని నిరూపించ లేని పక్షంలో తన పదవికి రాజీనామా చేసి జైలుకు వెళ్లాలా అనిప్రశ్నించారు. వివేకా హత్య అవినాష్ 'రెడ్డి డైరెక్షన్‌లో జరిగిందని సూత్ర, పాత్రధారుడు అవినాష్ అని తన వరకు వచ్చే సరికి ఆరోపణలు చేస్తున్నారని విచారణ ఏంజరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉందంటున్నారు న్నారు. తన ప్రాణానికి ముప్పువాటిల్లితే సిఎం జగన్,అవినాష్‌రెడ్డి బాధ్యత వహించాలని తెలిపారు. తనకు జిందింపమ్ను పెంచాలని సిబిఐ, కడప ఎస్పీ రిజిష్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపిస్తానని పేర్కొన్నారు.

# సిఎం జగన్ యూరప్ పర్యటనకు సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ యూరప్ వెళ్లేందుకు హైదారాబాద్ సిబిఐ కోర్టు అనుమతినిచ్చింది. కుటుంబసభ్యులతో కలిసి యూరప్ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి నివ్వాలని కోరుతూ ఈ నెల 10న జగన్ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించి అనుమతించాలని పిటిషన్‌లో కోరారు. జగన్ పిటిషన్‌పై ఈ నెల 17న సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది.దీనిపై మంగళవారం వాదనలు ముగిసాయి. దీంతో ఈ నెల 21 నుంచి 29 వరకు యూరప్ పర్యటనకు వెళ్ళేందుకు సిఎం జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతినిచ్చింది.



బుధవారం అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్

# పవిత్ర రంజాన్ ఐక్యతకు నిదర్శనం

## మంత్రి విశ్వరూప్

**అమలాపురం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** పవిత్రమైన రంజాన్ ఐక్యతకు నిదర్శనమని, అందరూ సోదరభావంతో ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా ఉదయం నుండిఎంతోదీక్షతో ఉంటూ అల్లాహ్‌నిప్రార్థిస్తూ ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా రంజాన్ పవిత్రతను ఆయనకొనియాడారు. ముస్లిం ప్రజల విశిష్టమైన ఈ మాసం ఎంతో పవిత్ర మైన దని అన్నారు. అమలాపురంలో ఎప్పుడూ విభేదాలు లేకుండా సోదరభావంతో ఉండటం జరుగుతోందని, ఒకరి కొకరు గౌరవించడం వారితనముందన్నారు వాటుతో దన్నారు. ముందుగా ముస్లింపెద్దలతో కలిసి ప్రార్థనలతో మంత్రి పాల్గొన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, నాయకులు సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో మంత్రి చెల్లుబోయిన

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త):** స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు మంజీరా కన్వెన్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఏపి ప్రభుత్వం, జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపి మార్గాని భరత్‌రామ్, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తదితరులు హాజరయ్యారు. అనంతరం మైనారిటీ వైస్సార్‌సిపి నేతలతో కలిసి అల్లాని ప్రార్థించారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో అంతా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజులోనే 10వేలు దాటిన కరోనా కేసులు

## మరో 27 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశంలో కరోనా కొత్తకేసులు మళ్లీ పదివేలు దాటి నమోదయ్యాయి. గడచిన రెండు రోజులుగా పదివేల లోపే నమోదయిన కొత్త కరోనాకేసులు గడచిన 24 గంటల్లో చూస్తే పది వేలకుపైబడి నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది. గత 24గంటల్లో 10, 542 కొత్తకేసులు నమోదయ్యాయి. అలాగే 27 మంది చనిపోయారు. ముందురోజు 7633 మందికి నిర్థారణ అయిన కేసులు ఇపుడు క్రమేపీ పెరుగుతున్నాయి. దీనితో క్రియాశీలకేసులు 63, 562కి పెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తం బాధితుల్లో 0.14శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక 27 కొత్తమరణాలతో భారత్‌లో కరోనా మృతులు 5,31,190కి పెరిగాయి. ఇక జాతీయ స్థాయిలో మొత్తం 4.42,50,649 మంది కోలుకున్నట్లు తేలింది. కరోనా రికవరీ రేటు 98.67శాతం ఉంటే మరణాలుకూడా 1.18శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 4.39శాతంగాఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 5.14శాతంగా నిలిచింది. ఇప్పటివరకూ 220.66 కోట్లడోసుల కరోనా టీకాలు వేసామని కేంద్రం ప్రకటించింది. అలాగే 92.46 కోట్లమందికి పరీక్షలు నిర్వహించామని, గత 24 గంటల్లోనే 2,40,014 మందికి పరీక్షలు నిర్వహిస్తే 10,542 మందికివైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని వెల్లడించింది. కాగా కరోనా దేశంలోని పదిరాష్ట్రాల్లోనే ఎక్కువగా సోకుతు న్నది. మహారాష్ట్ర, ఢిల్లీ, కేరళ,హార్యానా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కొత్తకేసులు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

# చైనాను అధిగమిస్తున్న భారత్

≫ అగ్రస్థానంలో నిలవలేదు. కానీ తాజాగా 142.86 కోట్ల జనాభాను చేరుకోవడం ద్వారా భారత్ ఈ లిస్టులో అగ్రస్థానం సాధించింది. అదే సమయంలో 1960 తర్వాత చైనా జనాభాలో భారీగా పతనం చోటు చేసుకోవడం కూడా భారత్‌కు కలిసి వచ్చింది. చైనా మాజీ అధినేత మావో జెడాంగ్ వినాశకర వ్యవసాయ విధానాల కారణంగా ఆ దేశ జనాభాలో తొలిసారిగా భారీగా తగ్గుదల నమోదైంది. మరోవైపు చైనాలో జననాల రేటు పడిపోవడం, దాని శ్రామిక శక్తి వయస్సు తగ్గిపోవడం కూడా జనాభా క్షీణతకు కారణమైందని చెబుతున్నారు. దీంతో చైనాలో అనేక ప్రాంతాలు జననాల రేటును పెంచే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. కానీ ఈ ప్రయత్నాలతో జనాభా పెరుగుదల మాత్రం చేయలేకపోయారు. మరోవైపు భారత్‌లో 2011 నుంచి జనాభా లెక్కలు గణించకపోవడంతో మన జనాభా ఎంత అనేది అధికారికంగా లెక్కించలేదు. వాస్తవానికి పదేళ్ల కోసారి చేసే జనగణనకు ఈసారి కరోనా కారణంగా అవాంతరాలు ఎదురయ్యాయి. కరోనా తగ్గినా ఇంకా జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ యేడాది మధ్యలో దాదాపు 3 మిలియన్ల మందితో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరిస్తుందని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన డేటా వెల్లడించింది. దీంతో భారత్ ఇకపై ప్రపంచంలో బలమైన శక్తితో పాటు జనాభాలోనూ టాప్‌లో నిలిచినట్లయింది. ఈ ఏడాదిమధ్యలోనే చైనాకంటే భారత్‌లో 2.9 మిలియన్ల జనాభా పెరుగుతారని అంచనావేసింది. చైనాలో ప్రస్తుతం 1.4257 బిలియన్ల జనాభా ఉంది. అదేసమయంలో భారత్ 1.4286 బిలియన్లకు ఈ ఏడాదిమధ్యస్తంలో చేరడంతద్వారా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా మారుతుందని ఐక్యరాజ్యసమితి క్రటించింది. ఆసియా దేశాలు ప్రపంచ జనాభాలో మూడోవంతు జనాభాతో ఉన్నాయి. గడచిన 70 ఏళ్లుగా ఇదే స్థాయి కొనసాగుతోంది. చైనా జననాల రేటు ఇటీవలికాలంలో భారీగా తగ్గింది. గత1961తర్వాత మొట్టమొదటిసారి గత ఏడాది భారీగా తగ్గినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. భారత్‌లో పదేళ్లకోసారి నిర్వహించాల్సిన జనాభా సర్వే కొవిడ్ కారణంగా రద్దుచేసారు.

ఆ తర్వాత 2022కి వాయిదాపడింది. ఇపుడు 2024లో జనాభా గణన నిర్వహించాలనినిర్ణయించారు. సమితి జనాభా అంచనాలవిభాగం చీఫ్ పాట్రిక్ గెర్లాడ్ మాట్లాడుతూ భారత్ ఈమధ్యస్తంలోనేచైనాను అధిగమిస్తుందని చెప్పారు. ఈ ఏడాది నవంబరునాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకెఉ దాటుతుంది. అయితే ఈ వృద్ధి శరవేగంగా మాత్రం లేదని నిపుణులు అంచనావేస్తున్నారు. 1950నుంచి మందగమనంతోనే జనాభా వృద్ధి ఉందని వెల్లడి అయింది. భారత్, చైనాలు రెండూ కూడా వాటి జననాల రేటు పరంగా ఎంతో తక్కువగా ఉన్నాయి. వచ్చే ఏడాదికూడా జననాల రేటు క్షీణత వల్ల జనాభాపరంగా తక్కువ ఉంటుందని అంచనా. 2016లో అమలుచేసిన ఒకే కుటుంబం ఒకే సంతానం అన్న విధానానిన రద్దుచేసి ఇపుడు ఇద్దరుముగ్గురు పిల్లలున్నవారికి ప్రోత్సాహకాలు కూడాప్రకటిస్తోంది. జీవన వ్యయాలు పెరుగుతుండటంతో ఉద్యోగాల్లో మహిళలు అత్యధికశాతం పాల్గొంటున్నందున వారు పిన్నవయసులోనే సంతానానికి విముఖత చూపిస్తున్నారు.

భారత్‌లోకూడా ఇటీవలి దశాబ్దాల్లో జననాలు క్షీణించాయి. ప్రతి మహిళకు 5.7 జననాలున్న రేటు ఇపుడు 2.2జననాలకు క్షీణించింది. జనాభా పెరుగుదలకు, గర్భందాల్చేందుకు, సంతానోత్పత్తిని పెంచుకునేందుకు విముఖత చూపించడానికి ప్రధాన కారణం ఆర్థిక సమస్యలేనని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. జనాభాలో చైనాను అధిగమించడం పెద్ద ఆందోళన చెందాల్సిన అంశంఏమీ కాదని సమితి ప్రతినిధులే చెపుతున్నారు. ఇదొక ప్రగతికి నిదర్శనమని, అభివృద్ధి,ప్రజల వ్యక్తిగత ఆకాంక్షలు, హక్కులు, వంటివాటికి నిదర్శనమని సమితి నివేదిక స్పష్టంచేస్తోంది.

# గాలిజనార్ధన్‌రెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

**బెంగళూరు, ఏప్రిల్ 19:** కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్థన్‌రెడ్డి సొంతంగా కల్యాణ రాజ్యప్రగతిపక్ష పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆయన పార్టీ పోటీచేస్తోంది. రోవైపు అక్రమ మైనింగ్‌కేసులో నిందితుడిగా ఉన్న ఆయన బెయిల్‌పై ఇపుడు బయటకు వచ్చారు. అయితే బళ్లారికి వెళ్లకూడదనే బెయిల్‌షరతు ఆయనకు ఉంది. ఈనేపథ్యంలో బెయిల్ షరతులను సడలించాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను బళ్లారికి వెళ్లేందుకు అనుమతించాలని సుప్రీంను ఆయన కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెయిల్ నిబంధనలను సడలించడం కుదరదని స్పష్టంచేసింది. అక్రమ మైనింగ్‌కేసులో జనార్థన్‌రెడ్డితోపాటు మరో తొమ్మిదిమందిపై సిబిఐ కేసులు నమోదుచేసింది. 2011 సెప్టెంబరులో ఆయన్ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత జైలుజీవితం గడిపిన జనార్థన్‌రెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు.

## వారం - వర్జ్యం

**20-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి అశ్వని
అమావాస్య ఉ.09-37; అశ్వని రా.11-21
వర్జ్యం రా.07-25 ల 08-59
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు.బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి వుంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీర్చి మానసిక ప్రశాంతత పొందుతారు. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. మానసిక సంఘర్షణకు లోనవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 389895
2nd Prize Rs.7000/- 64681
3rd Prize Rs.3500/-
00568 13404 24420 46929 48037
72320 79104 84798 86776 93347
4th Prize Rs.200/-
1120 2860 2986 5134 5281 5543 6056
6741 7320 9860
5th Prize Rs.100/-
1290 3478 5137 5780 5979 8204 8723
8761 9265 9367
6th Prize Rs.50/-
0007 1673 2772 4225 5934 7043 9244
0010 1683 2830 4270 6065 7063 9255
0309 1716 2894 4661 6113 7462 9263
0408 1812 2956 4827 6403 7825 9325
0564 1892 3113 4987 6620 8184 9338
0745 1916 3195 4989 6704 8186 9433
0793 1925 3243 5074 6740 8201 9542
1081 2239 3618 5188 6766 8399 9639
1095 2244 3853 5198 6774 8470 9765
1158 2473 3887 5311 6784 8482 9944
1160 2548 3924 5335 6860 8527
1440 2574 3971 5435 6938 8726
1578 2733 3987 5465 6978 9009
1600 2750 4005 5742 6986 9186
1630 2763 4167 5891 7003 9234

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 154738
2nd Prize Rs.7000/- 15083
3rd Prize Rs.3500/-
08064 17490 32221 55668 55893
74873 86058 88970 89556 97830
4th Prize Rs.200/-
0636 0904 0927 1889 2432 4077 6003
7166 7603 7689
5th Prize Rs.100/-
0563 1360 1402 1730 4383 5421 5936
6532 7205 9243
6th Prize Rs.50/-
0127 1472 2923 5125 6590 7834 8891
0218 1566 2990 5129 6736 7845 8979
0229 1932 3155 5162 6824 8091 9058
0440 2014 3299 5178 6836 8248 9063
0477 2101 3493 5397 7032 8298 9513
0540 2127 3648 5430 7043 8324 9587
0626 2129 3657 5531 7122 8411 9716
0756 2216 3662 5607 7196 8441 9727
0769 2309 4009 5621 7221 8547 9811
0939 2338 4163 5894 7275 8552 9832
1001 2359 4280 6025 7436 8565
1062 2656 4688 6041 7471 8671
1233 2667 4702 6160 7504 8718
1259 2784 4953 6438 7567 8804
1292 2855 4987 6500 7768 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 551356
2nd Prize Rs.7000/- 34024
3rd Prize Rs.3500/-
05077 07913 11787 20568 23578
32966 44599 47278 84620 86254
4th Prize Rs.200/-
0536 0751 1559 2228 2683 3004 4576
7049 8819 9577
5th Prize Rs.100/-
0228 0235 0678 2350 3435 3925 4450
5326 7249 7687
6th Prize Rs.50/-
0289 1846 3151 4980 6598 7905 9196
0379 1864 3442 5039 6723 8060 9406
0382 1869 3532 5190 6818 8124 9460
0399 1906 3736 5219 6854 8235 9478
0458 2263 4096 5323 6868 8365 9542
0651 2302 4277 5334 7156 8497 9724
0982 2547 4389 5467 7218 8606 9799
1205 2727 4458 5621 7349 8608 9807
1329 2793 4459 5778 7532 8637 9854
1365 2848 4532 5833 7605 8670 9970
1421 2895 4698 6035 7644 8804
1564 2961 4891 6448 7723 8852
1668 3046 4893 6483 7757 8960
1727 3122 4898 6527 7861 8992
1845 3128 4950 6559 7867 9030

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 876249
2nd Prize Rs.7000/- 59265
3rd Prize Rs.3500/-
12236 12626 17325 35646 35946
61468 88262 91649 97373 98600
4th Prize Rs.200/-
0881 1655 2012 3419 4111 6157 6729
7738 8544 9273
5th Prize Rs.100/-
0194 1180 2472 2704 3915 4004 5274
5304 7382 8708
6th Prize Rs.50/-
0104 1540 2839 4377 5558 7389 9176
0157 1613 2894 4428 5585 7473 9197
0251 1736 2901 4479 5901 7577 9378
0319 1831 3162 4681 6207 7618 9396
0372 1924 3194 4734 6222 7693 9407
0491 1969 3243 4853 6335 7809 9488
0693 1992 3280 4863 6656 7815 9618
0982 2029 3453 4942 6743 8052 9688
1016 2088 3644 4986 6790 8235 9771
1018 2104 3739 5050 6866 8360 9950
1163 2418 3875 5132 6930 8523
1270 2612 3938 5156 7044 8665
1339 2618 3984 5333 7126 8682
1465 2679 4252 5359 7342 8815
1537 2700 4283 5465 7347 8836

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 484122
2nd Prize Rs.7000/- 55517
3rd Prize Rs.3500/-
01667 02102 16623 40237 42540
47630 52635 55265 63416 98933
4th Prize Rs.200/-
1208 1612 1656 2482 3862 3941 5994
6256 6836 7557
5th Prize Rs.100/-
1790 3079 3359 4524 4856 5752 5990
7523 8013 8568
6th Prize Rs.50/-
0043 1133 3535 4864 7007 7795 8936
0142 1317 3679 4964 7022 8003 8976
0275 1350 3788 5042 7242 8070 9137
0316 1370 3962 5296 7243 8139 9217
0354 1398 3979 5722 7274 8141 9365
0359 1399 4065 5819 7378 8184 9568
0444 2525 4128 5941 7379 8229 9635
0560 2644 4233 6216 7395 8370 9684
0591 3034 4263 6234 7438 8494 9687
0641 3207 4503 6300 7533 8543 9903
0696 3273 4514 6304 7578 8606
0791 3358 4543 6479 7605 8609
0882 3408 4609 6612 7636 8764
0900 3482 4652 6946 7656 8780
0903 3516 4828 6985 7768 8824

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 29924
3rd Prize Rs.3500/-
00593 04287 06846 07747 10336
27567 49534 76853 92381 96762
4th Prize Rs.200/-
0542 1578 2799 3598 4734 5629 7085
7373 8289 9245
5th Prize Rs.100/-
1094 2699 2757 3000 3122 5487 6116
8447 8774 9167
6th Prize Rs.50/-
0026 0965 2228 3303 5413 7080 8492
0028 1039 2357 3425 5641 7084 8620
0081 1099 2580 3501 5724 7327 8657
0142 1297 2584 4018 5772 7351 8671
0342 1316 2644 4041 5869 7360 9081
0441 1342 2715 4213 5901 7393 9112
0522 1383 2741 4263 5976 7468 9370
0658 1417 2774 4342 6186 7607 9653
0694 1427 2856 4344 6272 7641 9886
0719 1704 2859 4425 6320 7703 9899
0725 1720 2888 4543 6627 7898
0728 1901 2912 4591 6694 8011
0785 1925 2950 4770 6755 8167
0855 2047 2994 4829 6911 8179
0916 2088 3295 5145 6930 8341

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 554707
2nd Prize Rs.7000/- 76024
3rd Prize Rs.3500/-
00835 02869 40042 40112 59976
61506 72537 74516 94363 96384
4th Prize Rs.200/-
1657 2462 2969 3757 3986 4386 4506
6026 7228 9137
5th Prize Rs.100/-
0809 1090 1222 1955 3143 3818 5240
5965 6122 9275
6th Prize Rs.50/-
0203 1150 2177 3458 5320 6615 8774
0265 1227 2204 3547 5342 7186 8825
0287 1236 2321 3566 5367 7319 8869
0529 1325 2353 3769 5372 7346 9061
0594 1336 2417 3831 5542 7388 9189
0679 1484 2493 3958 5557 7413 9298
0719 1489 2541 3989 5718 7546 9347
0832 1666 2563 4153 5730 7607 9402
0840 1881 2591 4303 5763 7782 9632
0879 1921 2683 4318 5865 7833 9714
0943 1964 2820 4828 5875 8418
1024 2013 2843 4874 5900 8465
1030 2078 3166 4895 6259 8741
1050 2112 3258 4909 6294 8752
1102 2172 3447 5164 6451 8758

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 791999
2nd Prize Rs.7000/- 74378
3rd Prize Rs.3500/-
34648 37064 41680 43502 43550
53144 54847 61273 73898 88886
4th Prize Rs.200/-
1562 2063 3042 3815 5135 5190 7938
8092 8889 9987
5th Prize Rs.100/-
1773 2058 4243 4289 4986 5388 6991
7728 7800 8638
6th Prize Rs.50/-
0047 1502 2970 4347 6613 7953 9358
0119 1524 3049 4354 6687 8241 9377
0139 1557 3065 4406 6688 8246 9580
0186 1612 3157 4462 6940 8342 9609
0187 1664 3365 4549 7206 8450 9619
0412 1703 3376 4657 7268 8480 9742
0446 1836 3395 4799 7342 8594 9758
0497 2068 3719 4881 7384 8864 9864
0588 2108 3721 4982 7419 8887 9877
0592 2126 3730 5154 7590 9005 9941
0772 2351 3927 5907 7713 9102
0818 2590 4095 6040 7876 9109
0954 2596 4101 6064 7888 9233
1171 2656 4177 6257 7898 9235
1253 2751 4329 6425 7940 9266

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 332707
2nd Prize Rs.7000/- 57104
3rd Prize Rs.3500/-
01824 03340 17696 23365 24170
26891 36209 54400 57352 82880
4th Prize Rs.200/-
0733 1697 2661 4036 5426 6919 7554
7597 7970 8535
5th Prize Rs.100/-
0390 1890 3143 3762 4409 5724 5833
7188 7899 9935
6th Prize Rs.50/-
0052 1731 2795 4480 6153 7225 9149
0073 1776 3049 4610 6194 7523 9150
0275 1779 3119 4966 6236 7529 9203
0315 1820 3146 5223 6251 7543 9241
0418 1969 3163 5318 6302 7611 9300
0585 2010 3220 5328 6305 7655 9461
0658 2034 3238 5373 6513 7807 9701
0743 2238 3500 5433 6579 8115 9760
0767 2259 3761 5540 6707 8303 9864
0804 2312 3913 5698 6789 8449 9994
1120 2427 4126 5799 6807 8457
1122 2468 4168 5992 7022 8678
1220 2472 4365 5998 7024 8917
1265 2616 4391 6007 7086 9094
1565 2751 4441 6138 7146 9125

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 736205
2nd Prize Rs.7000/- 46343
3rd Prize Rs.3500/-
19155 28120 32163 52709 55227
61947 71273 71863 87211 95657
4th Prize Rs.200/-
1392 4043 4702 4866 5120 5918 6761
8606 8659 9562
5th Prize Rs.100/-
2045 4738 5467 5544 5586 5827 6080
6320 7912 8836
6th Prize Rs.50/-
0155 1311 3263 4472 5727 6905 8759
0401 1321 3282 4489 5955 6909 8764
0406 1679 3300 4589 5978 7274 8771
0503 1728 3326 4745 5995 7297 8862
0556 1946 3583 4880 6062 7310 9025
0566 2009 3673 5028 6209 7479 9135
0802 2527 3795 5075 6262 7530 9223
0827 2541 3818 5241 6282 7779 9563
0941 2721 3892 5378 6296 7870 9685
0945 2798 4056 5441 6415 7911 9804
0989 2933 4180 5459 6440 8232
1010 2982 4223 5557 6539 8262
1049 3106 4307 5570 6696 8331
1147 3132 4403 5695 6699 8621
1257 3232 4430 5726 6715 8653

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 843631
2nd Prize Rs.7000/- 65964
3rd Prize Rs.3500/-
19917 21785 32519 43101 43867
54601 65333 76743 87218 98378
4th Prize Rs.200/-
1633 3926 4109 4185 4366 6647 7140
8248 8418 9332
5th Prize Rs.100/-
2059 3302 4172 4399 5117 5850 6007
7739 8461 9235
6th Prize Rs.50/-
0180 1773 3256 5656 6592 7686 8982
0396 1954 3516 5679 6690 7724 9111
0551 2152 3647 5740 6779 7862 9311
0584 2217 3666 5745 6844 7890 9490
0640 2429 3673 5779 6876 7895 9504
0757 2482 3925 5810 6887 7971 9614
0853 2526 4144 5921 6923 7980 9638
0948 2640 4150 6092 6933 8068 9676
0995 2732 4198 6141 7102 8289 9785
1048 2758 4625 6213 7120 8442 9875
1257 2771 4906 6223 7241 8517
1367 2782 5291 6247 7266 8776
1500 2823 5355 6442 7339 8824
1654 3122 5523 6516 7402 8867
1684 3244 5654 6540 7588 8890

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 29430
3rd Prize Rs.3500/-
18345 29202 31452 31771 42312
53921 64217 75412 86515 97270
4th Prize Rs.200/-
0514 0959 1153 1836 3186 3280 7111
7804 8303 9465
5th Prize Rs.100/-
3253 3377 4423 5030 5108 6240 7893
7937 8926 9320
6th Prize Rs.50/-
0026 1256 2605 4265 5544 6882 9173
0084 1329 2637 4281 5589 6946 9176
0132 1542 2898 4291 5798 7216 9197
0247 1597 2913 4456 5835 7328 9259
0258 1934 3101 4672 5857 7616 9274
0306 2018 3115 4708 5917 7628 9593
0324 2029 3151 5038 5950 8075 9614
0369 2031 3196 5070 5984 8086 9839
0650 2060 3222 5127 6094 8088 9864
0696 2090 3226 5189 6097 8210 9996
0722 2244 3265 5210 6130 8369
0733 2262 3681 5434 6227 8563
0874 2409 3726 5490 6284 8650
0888 2481 4159 5495 6558 9045
0910 2510 4177 5535 6602 9110

# శ్రీవారి దర్శనం, సేవా టిక్కెట్ల క్యాలెండర్ విడుదల



## నేటి నుంచి ఆన్‌లైన్‌లో జులై నెల సేవా టిక్కెట్లు

### వరుసగా భక్తులకు దర్శన టిక్కెట్ల బుకింగ్‌కు అవకాశం

**తిరుమల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ విదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆపదమొక్కులవాడు... అనాధ రక్షకుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఈసారి అందుకు భిన్నంగా టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి రానున్న జులైనెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు లక్కీ డిప్‌లో టిక్కెట్లు విడుదలవుతాయి. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారుచేసుకోవాలి.

అలాగే రోజువారీగా జులైనెలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:** శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి జులైనెల కోటాను 20వతేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది.

**21న అంగప్రదక్షణ టోకెన్లు:** ఏడుకొండల వెంకన్నను భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా వేకువజామున 2.30గంటలకు తడిబట్టలతో పవిత్రంగా భక్తితో అంగప్రదక్షణ చేస్తారు. జులైనెలకు సంబంధించి ఈ ఉచిత టోకెన్లను ఏప్రిల్ 21న శుక్రవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా:** ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని దర్శనాల క్యూలైన్లను ఆపివేసి ప్రత్యేకంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా టిటిడి అమలుచేస్తున్న ప్రత్యేక దర్శనాల కోటాలో వృద్ధులు, దివ్యాంగుల దర్శన టోకెన్లను మేనెలకు సంబంధించి 21న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు.

**24న వర్చువల్ సేవా టిక్కెట్లు:** వర్చువల్ సేవలు, వాటి దర్శనస్లాట్లకు సంబంధించి మేనెల కోటాను ఈనెల 24వతేదీ ఉదయం 10గంటలకు, జూన్‌నెల కోటాను 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు.

**25న రూ.300 ఎస్‌ఇడి టిక్కెట్లు:** దేశంలోని అనేక ప్రాంతాలనుంచి అధికశాతంమంది భక్తులు బుక్‌చేసుకునే ప్రత్యేక ప్రవేశ దర్శనాలు (ఎస్‌ఇడి)కోటాను 25వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఈ కోటాను వేసవిసెలవుల దృష్ట్యా టిక్కెట్లు కుదించే అవకాశం ఉంది. ప్రస్తుతం రోజుకు 25వేల వరకు టిక్కెట్లు జారీచేస్తారు.

**గదులకోసం 26,27న బుకింగ్:** తిరుమలకు వచ్చేభక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదూపాయం ఉంది. మే నెలకు సంబంధించి తిరుమలలో గదుల కోటాను 26వతేదీ బుధవారం ఉదయం 10గంట లకు, తిరుపతిలో గదుల కోటకు 27వతేదీ గురు వారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోవిడుదల చేస్తారు. గోవిందుని భక్తులు ఈ సమాచారం తెలుసుకుని తమ దర్శనాలు, వసతి సౌకర్యం ముందుగానే బుక్‌చేసుకుని రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.



## కమర్షియల్ ప్రయోగానికి

# అంతా రెడీ

## 22న నింగికి ఎగరనున్న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్

### సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలలో భారత శాస్త్రవేత్తలకు పలుమార్లు గఘన కీర్తి సాధించిపెట్టిన పిఎస్ఎల్‌వి రాకెట్ మరోసారి గగనతలానికి గురిపెట్టి ఉంది. ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్ఎల్‌వి సి-55 పేరుతో శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించనున్నారు. సింగపూర్‌కు చెందిన టెల్ ఇఓఎస్-02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి సింగపూర్ దేశ శాస్త్రవేత్తలు గత కొన్నిరోజులుగా షార్‌లోనే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సారి రాకెట్ నిర్మాణ దశలను కొత్త అనుసంధాన భవనంలో సిద్ధం చేసిన కారణంగా ప్రయోగానికి కొంత సమయం తీసుకున్నారు. ఈ కారణం చేత ఈ రాకెట్‌ను సరికొత్త ప్రయోగంగా ఇస్రో అభివర్ణిస్తోంది. ఇక నుంచి వడివడిగా పిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగించడానికి మార్గం చూపించే ఈ రాకెట్ ప్రయోగ విజయం కోసం శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రెండుచోట్ల అనుసంధానం పనులు పూర్తి చేసుకున్న పిఎస్ఎల్‌వి రాకెట్ ఉపగ్రహం కాకుండా ప్రయోగ సమయంలో 321 టన్నుల బరువు కలిగి ఉంది. 44.4 మీటర్ల పొడవుతో నాలుగు దశలతో దీన్ని నిర్మించారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 57వ ప్రయోగం. వరుస విజయాలతో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడం ద్వారా పిఎస్ఎల్‌విలు ఇప్పటికే మనకు వాణిజ్య లాభాలు తెచ్చిపెట్టి ఉన్నాయి. ఆ కోవలో పిఎస్ఎల్‌వి సి-55 కూడా చేరుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అన్నీ అనుకూలిస్తే శుక్రవారం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. శనివారం మిట్టమధ్యాహ్నం ప్రయోగం జరగనుంది. సందర్శకులను కూడా అనుమతిస్తున్నారు. షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వేలమంది వీక్షించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగం జరగనుండగా షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు షార్‌కు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు.



## భక్తుల లగేజీల అందజేతకు

# మరిన్ని కేంద్రాలు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల లగేజీని స్వీకరించి ఆ లగేజీని భద్రపరిచే సామర్థ్యం పెంచేందుకు యాంత్రీకరణ చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. తిరిగి భక్తులకు లగేజీలను అప్పగించేందుకు మరిన్ని డెలివరీ కేంద్రాల సంఖ్యను పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడక మార్గం భక్తుల లగేజీ స్వీకరణ, తిరిగి అందజేయడం పారదర్శకంగా ఉండేలా చూసేందుకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. అలిపిరి నడకమార్గం,శ్రీవారిమెట్టుమార్గం ద్వారా నడిచి వచ్చే భక్తుల లగేజీని మరింత సులభంగా తిరుమలలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇఒ ఆదేశించారు. ప్రస్తుతం కంప్యూటర్ అప్లికేషన్‌తో ప్రయోగాత్మకంగా పనిచేస్తున్న కేకెసి, సుపథం కేంద్రాల వద్ద రోజువారీ లగేజీ డెలివరీల సంఖ్య పెంచేందుకు భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. లగేజీ డెలివరీ కేంద్రాల్లో అవసరమైనన్ని ట్రాలీలు ఏర్పాటుచేయాలని, సివిల్ పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

# ఇక కొండపై రాగి, స్టీల్ మంచినీళ్ల సీసాలు!

## భక్తులకు అందుబాటు ధరల్లో టిటిడి విక్రయం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను పూర్తిగా మూడేళ్లుగా నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పుడు వాటిస్థానంలో రాగి,స్టీల్ మంచి నీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనల మేరకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులతో లోతుగా సమీక్షించి తిరుమలకు చేరుకున్న వారికి తాగునీటికి ఇబ్బంది లేకుండా సౌలభ్యంగా నీటిసీసాలను విక్రయిస్తే,పలుచోట్ల ఉన్న శుద్ధిచేయబడిన స్వచ్ఛమైన జలప్రసాదిని నీటిని భక్తులు పట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది. ప్లాస్టిక్‌నీటి సీసాలను పూర్తిగా నిషేధించిన టిటిడి వాటి స్థానంలో భక్తులకు గాజుసీసా నీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ నీటిసీసాల ధర అమాంతంగా 60రూపాయల వరకు విక్రయిస్తుండటం, నీటిని సేవించిన తరువాత ఖాళీబాటిల్‌ను ఏ దుకాణంలో అయినా వెనక్కు ఇస్తే 30 రూపాయలు తిరిగి భక్తులకు ఇస్తున్నారు. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తులచేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే.

ఇన్ని సమస్యలతో కొండకు చేరుకున్న పెద్ద సంఖ్యలో సామాన్యభక్తులు గాజుసీసా నీటిని కొనుగోలుచేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీదుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. లక్షవరకు మంచినీటి గాజుసీసాలు తిరుమలకు సరఫరా అవుతోంది. అయితే హోటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో భోజనం చేయడానికి వస్తున్న భక్తులు,యాత్రికులు మాత్రమే గాజునీటి సీసాలపై ఆధారపడుతున్నారు. మిగిలిన సామాన్యభక్తులు తమ వెంట తెచ్చుకుంటున్న స్టీల్, ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాల్లో జలప్రసాదిని నీటిని పట్టుకుని సేవిస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు టిటిడినే విక్రయించేందుకు ముందుకు వచ్చింది.

వీటి ధరలు కూడా సామాన్యులకు అందుబాటులోనే ఉన్నాయి. రాగినీటిసీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. తొలిదశలో తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ సీసాలు అందుబాటులో ఉన్నాయి. భక్తుల నుంచి వచ్చే స్పందనబట్టి మిగిలిన అన్ని గదుల విచారణ కార్యాలయాలు, విశ్రాంతి గృహాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆలోచన. ఈ నేపథ్యంలో తిరుమలలో భక్తులకు సౌకర్యంగా స్వచ్ఛమైన పరిశుభ్ర తాగునీటిని జలప్రసాదిని పై అధికశాతం భక్తులు ఆధారపడుతున్న వారి సంఖ్య పెరిగిందని టిటిడి వర్గాల సమాచారం. రానున్న వేసవి సెలవుల్లో మరింత మంది భక్తులు జలప్రసాదిని నీటి వినియోగం పెరిగే అవకాశం ఉంది.

# మూలపేటలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

## ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి



**సంతబొమ్మాళి/కోటబొమ్మాళి, ఏప్రిల్ 19 ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి మూలపేట హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం లభించింది. జిల్లా పర్యటనలోభాగంగా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మూలపేటకు విచ్చేసిన ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతంపలికారు. అనంతరం ముఖ్యమంత్రి గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు భూమిపూజ చేసి గంగమ్మతల్లికి చీర సారే సమర్పించారు. అలాగే పోర్టు పైలాన్ ఆవిష్కరించి మూలపేట వద్దకు చేరుకున్న మండల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటిసి వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి, ఎంపీటీసీ నక్క భీమారావు, సర్పంచ్ జీరు బాబూరావు, భూములిచ్చి త్యాగాలు చేసిన మూలపేట యువతతో సీఎం కొంత సమయం ముచ్చటించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి బాబూరావు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, శాసన మండలి దువ్వాడ శ్రీనివాస్, వరుదు కల్యాణి, శాసనసభ్యులు గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, పిరియా సాయిరాజ్, కిల్లి రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌లాఠకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్‌పి రాధిక, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి దంపతులు ఆత్మహత్య

### అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం

### కనుమలోపల్లెలో ఘటన



**కడప క్రైం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వివాహమైన ఏడాదికే ఓ జంట రైలు కింద ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కడప జిల్లాలోని భాకరాపేట సమీపంలోని కనుమలోపల్లె వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలు 8 నెలల గర్భవతికూడా. విషాదకరమైన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. చెన్నూరు మండలం రామనపల్లెకు చెందిన సాయికుమార్ రెడ్డి(29), హేమామాలిని (28) లకు ఏడాది క్రితం వివాహమైంది. వీరిరువురు కడప నగరం విజయ దుర్గా కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. సాయికుమార్ ఈకాం వాటర్ డిస్ట్రిబ్యూటర్‌గా పని చేస్తూ జీవించేవాడు. హేమామాలిని మరియాపురంలోని ఓ రియల్ ఎస్టేట్ సంస్థలోపనిచేస్తోంది. అయితే కొంతకాలంగా భార్య భర్తలు ఆర్థిక సమస్యలతో సతమవుతున్నారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది భార్యభర్తలు ఇరువురు మంగళవారం రాత్రి కడప శివార్లలోని కనుమలోపల్లె సమీపంలో రైలు కింద ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం ఉదయం రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో రైల్వే ఎస్సై రారాజు ఘటనా స్థలానికి చేరుకొని చెల్లా చెదురుగా పడిన మృతదేహాలను పరిశీలించి శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించి వారి బందువులకు సమాచారం అందించారు. దంపతులు ఆర్థిక సమస్యలతోనా లేక వేరే కారణాలున్నాయా అని రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రారాజు తెలిపారు.

# టిడిపితోనే బిసిలకు సామాజిక న్యాయం



బిసిల ముఖాముఖీలో మాట్లాడుతున్న నారా లోకేష్

## వైఎస్సార్సీలో కబ్జా తప్ప అభివృద్ధి శూన్యం

### రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

### బిసిలతో ముఖాముఖిలో నారా లోకేష్

**ఆస్పరి,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు సామాజిక న్యాయం జరిగిందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం యువగళం పాద యాత్రలో భాగంగా 75వ రోజు ఆస్పరి మండలం వలగొండ క్రాస్ నుంచి పుప్పాలదొడ్డి,కైరిప్పుల, కారుమంచి మీదుగా ములుగుందం వరకు 14కి.మీలు నడిచారు. ఇప్పటివరకు 974కి.మీలు పూర్తి చేసుకున్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి అఖీలప్రియ, రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున, టిడిపి మాజీ సభ్యులు వీరభద్రగౌడ్,వైకుంఠం శివప్రసాద్, వ్యాపారవేత్త వైకుంఠం జ్యోతి,మాజీ జడ్‌పిటిసి బుజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, లోకేష్‌తో కలిసినడిచారు. ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగింది. కారుమంచి గ్రామ సమీపంలో జరిగిన బిసి సామాజిక వర్గం ప్రతినిధులతో ఏర్పాటు చేసిన బిసిల ముఖాముఖీలో నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేసిందని,బిసిల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు,అక్రమ కేసులు పెరిగాయన్నారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లను తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తే వైకాపా ప్రభుత్వం 10శాతానికి కోత పెట్టి 16,500మంది బిసిలకు పదవులు దక్కకుండ చేశారని ఆరోపించారు. బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చిల్లిగవ్వ డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు ఎవరి పాలనలో న్యాయం జరిగిందో వైఎస్సార్సీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తుందని ఇలా ఎన్నో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బోయలను ఎస్‌టిలలో కలపడానికి సత్యపాల్ కమిటీ సిఫారసు మేరకు టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్రం అడిగిన ప్రశ్నలకు జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పకుండ ఆ ప్రక్రియను మళ్లీ మొదలు పెట్టిందని ఆరోపించారు. ఇటినా ప్లాంటేషన్ కంపెనీ భూములపై చాలెంజ్ చేశా..ప్రభుత్వ ధర చెల్లిస్తే భూములు రైతులకు రాసిస్తా అని బెంజ్ మంత్రి అన్నారు ఆ డబ్బులు మేము చెల్లిస్తాం అని చెప్పా ఆ భూములు రైతుల పేరిట రాయడానికి బెంజ్ మంత్రి సిద్ధమేనా అన్నారు. నియోజకవర్గంలో కర్ణాటక మద్యం లెక్కలు, పేకాట, ఇసుక, మైనింగ్ లెక్కలు తెలియాల్సి ఉందని,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లెక్కలు తేలుస్తామన్నారు. దమాషా లెక్కల ప్రకారం బిసి సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు చురుకుగా ఏర్పాట్లు

## విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) :** మే నెల 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని, అందుకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం మంత్రి బొత్స పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపికా పాటిల్‌తో కలసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు చింతపల్లి వద్ద ఫ్లోటింగ్ జట్టికు కూడా శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారని, అందుకు అనువైన వేదికను రెండు రోజుల్లో గుర్తించాలని జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు, శాసన సభ్యులకు సూచించారు. శంకు స్థాపనకు అవసరమగు శిలాఫ లకం ఏర్పాటుకు, వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లను గావించాలన్నారు. విఐపిల వాహనాలకు, అధికారులకు, సాధారణ ప్రజలకు బహిరంగ సమావేశానికి వేర్వేరు రూట్లు ఉండే స్థలాన్ని గుర్తించాలన్నారు. వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో ఉండేలా చూడాలని, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీకు సూచించారు. శంకుస్థాపన జరిగే నాటికి ఆర్ అండ్ ఆర్‌లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని జెసి మయూర్ అశోక్‌కు సూచించారు. అందరికీ గృహాలు, అన్ని సౌకర్యాలతో ఉండేలా చూడాలని ఆర్‌డిఓ సూర్యకళకు ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ డిపార్టుమెంటు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.16 టూ 17/TO/GGMP-2/2023-24, తేదీ:15.04.2023
ఏలూరు పరిధిలో GGMP నిధులు నుండి మంజూరు కాబడిన 2 పనులకుగాను అంచనా విలువ: రూ.11.95 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల స్వీకరణ తేదీ: 20.04.2023 నుండి 04.05.2023 మ.3 గం.వరకు. వివరాలను www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్: 9100121271.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, రూరల్ వాటర్ సప్లై & శానిటేషన్ డివిజన్, ఏలూరు.
DIPR.No.9207/CL/Advt/1/1/2022-23 తేదీ: 19.04.2023

# ఐఐటిలతో భారతదేశానికి మహోజ్వల భవిష్యత్తు



తిరుపతి ఐఐటిలో పర్యటించిన కేంద్రమంత్రిని సత్కరిస్తున్న ప్రతినిధులు

## కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి : చౌహాన్

**శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** భారతదేశ మహోజ్వల భవిష్యత్తుకు ఐఐటిలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని కేంద్ర కమ్యూనికేషన్ శాఖామాత్యులు దేవసిన్హ చౌహాన్ అన్నారు. బుధవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిను పర్యటించారు. కేంద్రమంత్రికి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో ఘన స్వాగతం పలికారు.నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్న సందర్భంగా కేంద్ర మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఏర్పాట్లు,విద్యార్థులకు సదుపాయాల్ని కల్పించారు.ఇక్కడ విద్యార్థులతో మమేకమయ్యారు. ఇప్పటి వరకు అందించిన సదుపాయాలు ఇంకా కావాల్సిన సదుపాయాల గురించి విద్యార్థులతో చర్చించారు. ఇక్కడ డైరెక్టర్ సత్యనారాయణను మంత్రి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. తిరుపతి పేరుతో మంజూరుఅయిన ఐఐటిని ఏర్పేడులో అన్ని సదుపాయాలు వాతావరణం బాగుండటంతో ఏర్పాటు చేసారన్నారని మంత్రి చౌహాన్‌కు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలోని అన్ని కేంద్ర విద్యాసంస్థలను ఆధునాతనంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలతో తయారుచేసి, మేక్ఇన ఇండియాలో భాగంగా స్వదేశీకరణతో భారత దేశమును అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశ్యంతో కేంద్ర విద్యాసంస్థలను అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటుందని మంత్రి వివరించారు. ఈనేపథ్యంలోనే నేడు ఐఐటిని సందర్శించుటకు ప్రధాని ఆదేశాలతో వచ్చానని మంత్రి చౌహాన్ వివరించారు. తిరుపతి ఐఐటి దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుటకు అవసరమైన అన్ని సదుపాయాల్ని కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగాఉందని అయితే ఇక్కడ మౌలిక సదుపాయాలకు సంబంధించి తమ దృష్టికి తీసుకురావాలని సహాయం అందించుటకు సిద్ధంగా ఉందని వివరించారు. ఏర్పేడులోని ఐఐటి విద్యాసంస్థను ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసిన కేంద్ర కకమ్యూనికేషన్ మంత్రి చౌహాన్ బిజెపి నాయకుడు కోలా ఆనంద్ కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ రాగా బాలుర బ్లాకులు,బాలికలవసతిగృహాలు, క్లాసురూంలు, లాబ్స్,గ్రంధాలయాలు, ఆటస్థలం ప్రతిఅంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రితోపాటు రాష్ట్ర మీడియా, నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర పార్టీనేతలు భానుప్రకాష్‌రెడ్డి, నాగోతు రమేష్‌నాయుడు,సామంచి శ్రీనివాసులు, ఎస్మునిసుబ్రమణ్యం, మేళగారంసుబ్రమణ్యం రెడ్డి, కూనాటి నాగరాజు,వేదాం కృష్ణయ్య,బొబ్బిలి రెడ్డి,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఈ ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు.

-మోలియర్


# బాలకార్మిక వ్యవస్థకు మూలం పేదరికమే!

సూదిపోయిందని సోదికిపోతే ఉన్న సంగతంతా బయటకు వచ్చినట్లు ఉంది మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో సమాజంలో జరుగుతున్న లొసుగులు, అక్రమాలు,పాలకుల వైఫల్యాలు, వైద్యఆరోగ్యవ్యవస్థ ఎంతటి పతనావస్థలో ఉందో వీటన్నింటికంటే మించి బాలకార్మిక వ్యవస్థఎంత వేళ్లూనుకపోయిందో వెలుగుచూసింది. బాలకార్మిక వ్యవస్థను చాలావరకు నిర్మూలించామని గొప్పలు చెప్పుకునే పెద్దలు ఒకరుకాదు, ఇద్దరు కాదు ఆనాడు దేశవ్యాప్తంగా లక్షలసంఖ్యలో బాలకార్మికులు వెట్టిచాకిరిలో మగ్గుతున్న విషయం బయటపడింది.వారిని వారి వారి స్వగ్రామాలకు పంపడం ప్రభుత్వాలకు తలకుమించిన భారంగా తయారైంది. ఏదిఏమైనా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటనిలబెట్టుకోలేక పోతున్నారనేది కరోనా కాలంలో మరొకసారి రుజువు అయింది. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు.ఇందుకు ప్రధానకారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే అనేదివాస్తవం.చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. ఇప్పటి ప్రభుత్వాలే కాదు ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఇదే తంతు జరుగుతున్నది.ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు, చట్టాలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గం ద్వారా ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది.కరోనా సమయంలో హోటళ్లు, వ్యాపారసంస్థలు, పరిశ్రమలు లాక్‌డౌన్ కారణంగా మూతపడడంతో పెద్ద ఎత్తున కార్మికులతోపాటు బాలకార్మికులు బయటకు వచ్చారు. సొంత గ్రామాలకు వెళ్లి తల్లిదండ్రులను కలుసుకునేందుకు వారు పడిన ఆరాటం ఆనాడు అంతా ఇంతా కాదు. తిరిగి లాక్‌డౌన్ సడలించిన తర్వాత కరోనా శాంతించిన పిదప ఆ పసిపిల్లలు పనిచేస్తున్న సంస్థలలో పనులు ప్రారంభంకావడంతో వారి స్వగ్రామాల నుంచి వారిని మళ్లీ తీసుకువచ్చారు. మళ్లీ ఈ వ్యవస్థ యధాతథంగా కొనసాగడమేకాదు పాఠశాలలు నెలలతరబడి మూతపడడంతో బడులకు వెళ్లే లక్షలాది మంది చిన్నారులు పనుల బాట పట్టారు.దీంతో వ్యవస్థ అంతకుముందు కంటే పెరిగిందనే చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా, ఎంత మంది అధికారులను నియమించినా దీన్ని నిరోధించలేక పోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. చాలా మంది అధికారులకు ఈవాస్తవం తెలిసినా పాలకుల వద్ద మన్ననలు పొందేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలామ్ తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు పెట్టి ప్రోత్సహించిన వారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధి కరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులుగా చేయాలని నడుం బిగించి చట్టానికి మరింత పదును పెట్టారు.ఈ చట్టం ప్రకారం హోటళ్లు, ఇళ్లు, రెస్టారెంట్లు, బార్‌లు, ఇటుక బట్టీలు ఇలా వివిధ చోట్ల పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే చట్టానికి విరుద్ధంగా బాలలను పనిలో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానా లతోపాటు జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు.అయినా ఇవేమీ ఈవ్యవస్థను రూపు మాపలేకపోయాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. ఈ వ్యవస్థకు మూల కారణం పేదరికమే. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్న బిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కేవలం వారి ఆర్థిక పరిస్థితులనేది నగ్న సత్యం. ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్య్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకొని కార్మికవ్యవస్థ నిర్మూలకు పెద్ద ఎత్తున కృషిచేస్తున్నామని ప్రకటించుకుంటుంటే మనలం మనం మోసం చేసుకోవడమే.



తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.

నెపోలియన్



ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.

థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు

### రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే!

వివేకానందరెడ్డి హత్యచేసుమరోవైపు కోడికత్తి కేసులతో ముఖ్యమంత్రి అధికార,అనధికార, వ్యక్తిగత పర్యటనలను రద్దు చేసుకొని ముఖ్యులతో సమావేశాలు నిర్వహించడం, ఎవరో విఐపి బ్రోకర్లను ప్రత్యేక విమానంలో రప్పించడం వంటి వార్తలు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. నిజంగా ముఖ్యమంత్రి అంతగా ఆందోళన చెందడం ఆశ్యర్యంగా ఉంది. నిందితులకు శిక్షపడితే ముఖ్యమంత్రి వచ్చినా ఇబ్బంది ఏమిటి? నిన్నటికి నిన్న నిందితున్ని అరెస్ట్ చేసి తీసుకువెళుతుంటే ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వైకాపాశ్రేణులు అడ్డుపడటం,నిరసన వ్యక్తం చేయడం చూశాం. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తే ముఖ్యమంత్రి గారు నిందితులను కాపాడే ప్రయత్నం, కోడికత్తి డ్రామా నుంచి గౌరవంగా బయటపడడం గురించి ఆందోళన పడుతున్నట్లు స్పష్టమవుతున్నది. పాలకులే హంతకులను కాపాడటమా?ఈపరిస్థితుల్లో రాష్ట్రంలో ఏ పెట్టుబడిదారుడైనా పెట్టుబడులు పెట్టగలరా? ఇక మన రాష్ట్ర భవిష్యత్తు అంధకారమే అని చెప్పకతప్పదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరీ కొత్త స్వామీజీ!

మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇవ్వడానికి ప్రత్యేకవిమానంలో ఓ ఖరీదైనస్వామిజీ రావడం రాష్ట్ర ప్రజలందరికీ సంతోషదాయకం. ప్రత్యేక విమానాల్లో పెట్టుబడిదారులే వస్తారు అనుకుంటున్న తరుణంలో ఇలా స్వామీజీలు రావడం రాష్ట్రప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలి. ముఖ్యమంత్రి గారు కూడా ముందుగా నిర్ణయించిన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని స్వామి వారి ఆశీస్సుల కోసం తన నివాసంలోనే ఉన్నారంటే స్వామి వారు చాలా శక్తివంతులని భావించాలి. అయితే వీరు ఏ పీఠాధిపతులో తెలియరాలేదు. ఇకపై ముఖ్యమంత్రి గారి బటన్ నొక్కుడుకి ఉద్యోగుల బకాయిలు, చెల్లింపులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆశిద్దాం.

-జి. భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గతం మర్చిపోయారా?

ఉత్తరాంధ్రకు మీరేం చేశారు అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చంద్రబాబుని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది.గతంలో చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు వోక్స్ వాగన్ వాహన కర్మాగారాన్ని తీసుకువస్తే ఏమి జరిగిందో మంత్రిగారు గుర్తుకు తెచ్చుకోవాలి.చంద్రబాబు చేసిన అభివృద్ధి చెప్పాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది. చంద్రబాబుని ప్రశ్నించే నైతిక అర్హత బొత్స గారికి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అభివృద్ధి దిశగా కీలకమైన అడుగులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ నేడు శంకుస్థాపన చేయనున్న భావనపాడుపోర్టు రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధికికీలకం కానుంది. దశాబ్దాల ఉత్తరాంధ్ర వాసుల కలకు సాకార రూపం అందించడంద్వారా రాష్ట్రప్రగతి చిత్రాన్నే ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి అభినందనీయులు. దేశంలో రెండో పొడవైన తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ నూతన వాణిజ్య అవకాశాల కోసం దాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి. ఇంతవరకూ తూర్పు తీర ప్రాంతానికి విశాఖపట్నం ఒక్కటే పోర్టు కలిగి ఉంది మూలపేట పోర్టుగా నామకరణం గావించబడ్డ భావన పాడు పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే మత్స్య సంపద, గ్రానైట్ ఇతర ముడిసరుకుల ఎగుమతులు, దిగుమతులు సులభతరమై విదేశీ మారకద్రవ్యం నిల్వలు పెరుగుతాయి. రాష్ట్రానికి, కేంద్రానికి అదనపు ఆదాయం పెరగడమే కాకుండా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు,ఉపాధి అవకాశాలు భారీగా అందివస్తాయి. మిగతా పరిశ్రమలు, పర్యాటకం రంగాలకు ఊతం దొరుకుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మండు వేసవిలో మంచు వర్షం

ఓవైపు సూర్యుడు రోజురోజుకు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఏప్రిల్ నెలలోనే పగటి ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఎండ వేడికి వృద్ధులు, పిల్లలు,వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే జనం బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి. మూగజీవాల వేదన వర్ణనాతీతం. మరోవైపు తెల్లవారుజామున మూడుగంటల నుంచి మంచు వర్షం తెరలు తెరలుగా కురుస్తుంది. ఉదయం ఏడు గంటల వరకు శీతాకాలం తలపించేలా ఉంటుంది. ఈ మంచులో రోడ్లు సరిగా కనిపించక వాహక చోదకులు ఇబ్బందిపడుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెలూర్లుజిల్లా

### కోర్టుల జోక్యం ప్రశ్నార్థకం?

వివేకానంద రెడ్డి హత్యకేసు దర్యాప్తు ఇప్పటికీ పలు కారణాలతో ఆలస్యం అయితే సుప్రీంకోర్టు దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించడం జరిగింది. నిందితులు ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు వేస్తూ దర్యాప్తు ప్రక్రియ ముందుకు సాగకుండా అడ్డుపడుతున్న వైనంసామాన్యులకుసైతం అవగతం అవుతుంది. ఈ దశలో తెలంగాణ హైకోర్టు దర్యాప్తు ప్రక్రియలో జోక్యంచేసుకుంటూ ఆదేశాలివ్వడం దర్యాప్తులో మరింత కాలహరణం జరగడం అనివార్యం అవుతుంది.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశుధ్యకార్మికుల జీవితాలు మెరుగుపడేనా?

*రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్‌వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది.కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీలవారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900,రూ.31,040 ఇవ్వాలని డిమాండ్‌ఉంది. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు కనీసంవేతనాలులేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది.*



మన్నారం నాగరాజు

పల్లెలైనా, పట్టణాలైనా వారి కష్టం లేకపోతే దుమ్ము, దుర్వాసన, దుర్గంధానికి నెలవే అన్నట్టు పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఈ నాగరిక సమాజానికి ఎంతో అవసరం,అనివార్యంకూడా. శుభ్రపరుచువానికి సమాజంలో గౌరవ స్థానంలేదు. వాళ్లకు కనీసం నీళ్లు కూడా పొయ్యరు. మన ఇండ్లలో పనిచేసినా కూడా కనీసం టీ కూడా ఇవ్వడానికి సంకోచిస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైనేజీలను, సెప్టిక్ ట్యాంకులను, మ్యాన్‌హోల్స్‌ను మనుషులతో పరిశుభ్రం చేయకూడని పని. మ్యాన్‌హోల్స్ లోపలికి ఎలాంటి రక్షణ పరికరాలు లేక చొచ్చుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోవడం మరీఘోరం.ఈ కర్మచారీ వ్యవస్థను ప్రభుత్వం నిషేధించినా నగరాల్లో ఎక్కడో ఒకచోట ఈ విధానం కొనసాగి పారిశుధ్య కార్మికుల బతుకులను కూల్చివేస్తోంది. పారిశుధ్యవృత్తిలో దాదాపురెండు కోట్ల మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పారిశుధ్య వృత్తిలో అంటే కర్మచారీ వ్యవస్థలో దాదాపు రెండు కోట్ల మంది బతుకుతున్నారు. వీరిలో చాలా మంది మహిళలే. వీరికి కర్మచారీ వ్యవస్థను నిషేధించే చట్టం అమలులో ఉందని తెలియకపోవడం గమనార్హం. అయినా వీరికి ఈ వృత్తి నుంచి విముక్తి కలిగించి వేరే పునరావాసం ఎందుకు కల్పించకపోతున్నారో పాలకులకు అర్థం కావడం లేదు. ఏదేశంలో చూసినా, మంరాష్ట్రంలో చూసినా ప్రపంచమంతా పారిశుధ్య కార్మికుల పనులను ప్రభుత్వాలు ప్రజలు విపరీతంగా పొగుడుతున్నారు. నిజంగా వీరి రెక్కల కష్టం లేకపోతే ఏఒక్కరూ శుభ్రంగా ఉండలేరు.వేలకు వేలు జీతం ఇచ్చినా మనుషులలో 90శాతం మంది ఇలాంటి పనిచేయడానికి ఏమాత్రం ఇష్టపడరు. అయినా ఏమాత్రం కష్టపడక, ఇష్టంతో మురికితీసేసి దేశాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న నిజమైన స్వచ్ఛ మనసుగల స్వచ్ఛమైన భారతీయులు పారిశుధ్యకార్మికులు. ప్రతి రోజు ఉదయం ఐదుగంటల నుండి 11వరకు వీరు పనిచేయవలసి ఉంటుంది. మధ్యాహ్నం రెండు నుండి ఐదువరకు రెండవసారి పనికి వెళ్లవలసి ఉంటుంది. ఒక్కోసారి ఆలోచిస్తే మనలో చాలా మంది చాలా ఆలస్యంగా లేస్తాం. అలా ఆలస్యంగా లేస్తే వారికి జీవనమే లేదు. సూర్యోదయానికి ముందే వీరి జీవనం ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత వీరి విధి నిర్వహణ పూర్తవుతుంది. అత్యవసరమైతే సమయం,సందర్భంలో ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సి ఉంటుంది. ఉదయం ఐదున్నరగంటలకే లేచి వెళ్లడం వలన ఏంజరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? తన కుటుంబ జీవితాన్ని పారిశుధ్య కార్మికులు పూర్తిగా మర్చిపోయినట్లే కదా. సమయానికి ప్రతి ఇంటికి వెళ్లి గడపగడపలో ఉన్న చెత్తను సేకరించి ఎక్కడో ఊరి చివర వేస్తుంటారు. కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుపైఉన్న కసువు ఇండ్లలో ఉన్న కసువు ఎత్తకుండా అదికూడా కాలువలో నెట్టే తీవ్రమైన మనుషుల వికృతచేష్టలను కూడా సహనంతో భరిస్తూ, తమ బాధ్యతలు నిర్వర్తిస్తారు. పరిశుభ్రతే తమ పనిగా భావించి, శుభ్రం చేసే వీరిని మించిన నిష్కళంకమైన మనసుతో ఇంకెవరున్నారు? కొంచెం వాసన వస్తేనే ముక్కు మూసుకుని మాట్లాడే మనుషులం మనం.అలాంటిది ఆ దుర్వాసనతో సహజీవనం చేస్తూ అశుభ్రమైన అవతారాలుగా కనిపిస్తున్న స్వచ్ఛమైన భారతీయులు కూడా వీరు. కాదంటారా? ఇకమానవ విసర్జితాలను సాటి మనుషులే ఎత్తిపోసే అత్యంత దుర్భరమైన వ్యవస్థను నిర్మూలించేందుకు 2013లో కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది.రెండేళ్ల కిందట దానికి సవరణలూ చేపట్టింది. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంటులో బిఎస్పీసభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతశాఖ మంత్రి రాందాస్ అరవాలే సమాధానమిచ్చారు. దేశంలో మానవ వ్యర్థాలను శుభ్రపరచే వృత్తిలో ఎవరూ లేరని ప్రకటించారు. అయితే సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలను శుభ్రం చేసే క్రమంలో గత అయిదేళ్లలో దేశవ్యాప్తంగా 330మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయనే వెల్ల



డించడం గమనార్హం. మానవ విసర్జితాలను ఎత్తివేసే దుర్భరమైన వృత్తిలో సమాజంలో అణగారిన వర్గాలు కొన్ని దశాబ్దాల పాటు మగ్గిపోయాయి.తదనంతర కాలంలో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువలు, మ్యాన్‌హోళ్లలో దిగి వాటిని శుభ్రం చేసే పనులన్నీ వీరే నెత్తికెత్తుకోవాల్సి వచ్చింది. ఈపనిలో యేటా వందల మంది ప్రాణాలు కోల్పోతూనేఉన్నారు. 2018లో 68 మంది, 2019లో 119 మంది కార్మికులు ఈ పనిలో ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వమే 2020లో రాజ్యసభలో ప్రకటించింది. ఆ రెండేళ్లలోనే దాదాపు 200మంది ఈ శుద్ధిప్రక్రియలో ప్రాణాలుకోల్పోతే 2017 నుంచి 2022వరకు అయిదేళ్లలో 330మంది మృత్యువాత పడ్డారని చెప్పడం కాకిలెక్కలేనని స్వచ్ఛంద సంస్థలు, సఫాయి కర్మచారుల సంక్షేమ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇవన్నీ ఠాణాల్లో నమోదైన కేసుల సంఖ్య మాత్రమేనని, ఇలా ప్రాణాలు కోల్పోయినవారు ఇంతకు ఎన్నోరెట్లు ఉంటారని వీరి జీవన స్థితిగతులను మార్చే లక్ష్యంతో దశాబ్దాలుగా పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సఫాయి కర్మచారీ ఆందోళనఆవేదన వ్యక్తం చేస్తోంది. పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన జాతీయ సఫాయీ కర్మచారీ కమిషన్ (ఎన్సీఎస్‌కె)2017జనవరి నుంచి ఆగస్టువరకు దేశవ్యాప్తంగా సెప్టిక్ ట్యాంకులు, మురుగుకాలువలు,మ్యాన్‌హోళ్లను శుభ్రంచేసే పనిలో 127మంది చనిపోయినట్లు ప్రకటించింది. అదే సమయంలో ఒక్క జాతీయ రాజధాని ప్రాంతం పరిధిలోనే 429 మంది పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్కేఎ లెక్క తేల్చింది. మృతుల సగటు వయసు 37 సంవత్సరాలేనన్న గణాంకాలు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డునపడ్డాయన్న కఠోరసత్యాన్ని కళ్లకు కడుతున్నాయి. 2013చట్టంలోని కొన్ని క్లాజులు ఇబ్బందికరంగా ఉన్నాయి.అత్యవసర పరిస్థితుల్లో కార్మికులు మ్యాన్‌హోల్లోకి ప్రవేశించవచ్చని చట్టంలో వివరణ ఇచ్చారు.కానీ 44 రకాల రక్షణ పరికరాలతోనే మ్యాన్‌హోల్‌లోకి కార్మికులు ప్రవేశించవలసి ఉంటుంది.చట్టంలోని రెండవ అధ్యాయంలో నిబంధన 3లో ఏ ఒక్క కార్మికుడు డ్రైనేజీని కానీ మ్యాన్‌హోల్స్‌లో కానీ పరిశుభ్రం చేయడానికి వీలు లేదు. నిబంధనల ప్రకారం రక్షణ సాధనాలు ఉంటేనే ఆ పనిచేయాలి. నిబంధన 'ఇ' ప్రకారం మనుషులచే ఈ పనులు చేయవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారిక సిఇఒ వద్ద లిఖితపూర్వక వివరణ సమర్పించి అనుమతిని పొందక తప్పదు. అయితే సుప్రీంకోర్టు మాత్రం అత్యవసర పరిస్థితుల్లోనైనా సరే మనుషులను మ్యాన్‌హోల్‌లోకి దింపరాదని ఆదేశించింది. మునిసిపల్ కార్పొరేషను ప్రమాదకరమైన ఈపనులన్నిటినీ కాంట్రాక్టు వర్కర్లకు అప్పగించడం పరిపాటిగా వస్తోంది. కాని భద్రత విషయం పట్టించుకోవడం లేదు. ముఖానికి మాస్కు, చేతులకు గ్లోవ్స్,హెడ్లైట్, గమ్బుట్లు వంటివి ముందుగా అందచేసిన తరువాతనే కార్మికులచే పనిచేయించాలి. అయితే ఇవన్నీ అందించే దాఖలాలు కనపడడం లేదని పారిశుధ్య కార్మికవర్గాలు, ఆరోపిస్తున్నాయి. ఈ రోజుల్లో మనుషులకే ఈ పనులు చేయించవలసిన అవసరం లేదు.అన్నిటికీ యంత్రాలు వచ్చేశాయి.ఒక్కొక్కసారియంత్రాల వల్ల పూడికతీత పూర్తిగా తొలగించడం సాధ్యం కాకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో మనుషులచే పనులు చేయించవలసి వస్తుందని మునిసిపల్ అధికారులు కొందరు పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఈ మురికి పనివల్ల కార్మికులు చర్మవ్యాధులకు గురవుతున్నారు. కొన్ని నగరాల్లో రోజు 10నుంచి 15 మంది ఇఎస్ఐ ఆస్పత్రికి వైద్యచికిత్స పొందవలసి వస్తోంది. చాలామంది శ్వాసకోశ వ్యాధి కోసం మందులు తీసుకుంటున్నారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలు 12,751 గ్రామ పంచాయతీలు అయితే దాదాపు45వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని కార్మిక సంఘాలు తెలియచేస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం గారడితో 35వేల మందికార్మికులు పనిచేస్తున్నారు చెబుతుంది. కనీసం కార్మిక చట్టం ప్రకారం వారికి సమానపనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు ఆదేశించినా ఈపాలకులు విస్మరిస్తున్నారనేది నగ్నసత్యం.రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో పనిచేసే పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్, కంటింజెంట్ సిబ్బందితో పాటు స్కీమ్ వర్కర్లకు కూడా2021లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచింది. కానీ 11వ పిఆర్సీ ఛైర్మన్ సిఫారసు చేసిన కేటగిరీల వారీగా నిర్ణయించిన వేతనాలు19వేలు, 22,900, రూ.31,040 ఇవ్వాలని డిమాండ్ ఉంది. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీసం వేతనాలు లేక శ్రమదోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ మున్సిపల్, పంచాయతీ కార్మికులపట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నదని ప్రశ్నిస్తున్నారు.స్వచ్ఛభారత్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా, విధానపరంగా చేయూతనిస్తేనే మానవ వ్యర్థాలను ఎత్తిపోస్తున్న వారి జీవితాల్లో వెలుగురేఖ కనిపిస్తుంది. ●

# మితిమీరిన వేగం యువత పాలిట శాపం!

బి.మధుసూదన రెడ్డి

ఈ మధ్యకాలంలో యువత బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేక ప్రమాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఉడుకు రక్తం నరనరాన ఉప్పొంగే యువతలో తాము బైక్‌ను నడపడం అనేది ఎంత ప్రమాదకరమో, ఒక్కొక్కసారి అది తమ ప్రాణాల మీదకు తెస్తుంది అనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. ముఖ్యంగా అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవినపెడుతూ యువత అత్యంత వాయువేగంతో తమ మోటార్ బైక్‌లను దౌడు తీయించడమే పనిగాపెట్టుకున్నారు. పైగా యువత ఒకే బైక్‌పై ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు ప్రయాణం చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిలో బైక్‌లలో కటింగులు కొడుతూ, సర్కస్ ఫీట్లు చేస్తూ అత్యంత వేగంతో ముందుకు దూసుకుపోతూ అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డుమీద నడిచే పాదచారులను వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టివేస్తుండడం కడుశోచనీయం. పోలీసుశాఖ వారు ఎంతో నిఘా పెట్టి ఈ యువత వేగానికి చెక్‌పెట్టేలా వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు ఎన్ని తీసుకుంటున్నా పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడం లేదు. అదేవిధంగా యువత తల్లిదండ్రులు సైతం తమవంతుగా బైక్‌లపై వేగంగా వెళ్లడం వల్ల



ఎన్నో అనర్థాలు ఉన్నాయి అని పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇవి చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు ఇలాంటి మాటలను సైతం బేఖాతర్ చేస్తూ యువత వేగంగా వెళ్లడమే తమ అభిమతం అనే మొండి వైఖరితో ముందుకు వెళుతూ అనేక ప్రమాదాలను కొని తెచ్చుకుంటూ వారి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదనను, ఎనలేని గర్భశోకాన్ని మిగుల్చుతున్నారు అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైనా ఈమితిమీరిన వేగంఅనే విషనాగుకుఅత్యంత అనారోగ్యపు అలవాటుకు పాదాక్రాంతం, బానిస అవ్వడమేగాక వేగంగా వెళ్లడం అనేది ఒక వెలంవెర్రిగా భావి స్తున్న యువత కోరికోరి పులి బోనులో అడుగుపెట్టినట్టుగా వీరి జీవితాలను వీరే సర్వనాశనం చేసుకుంటున్నారు. ఏమైన ప్రతియేడాది దేశ,రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక సందర్భంలో వేలాది మంది యువత ఈ అదుపు తప్పినవేగంకారణంగా తమవిలువైన ప్రాణాలనుమృత్యు కూపంలోకి నెట్టి వేసుకుంటుండటం అత్యంత దిగ్భ్రాంతికరం. ఇప్పటికైనాయువత తామువివేకంతో వ్యవహరించి తమ వేగానికి ముకుతాడు వేయకపోతే, కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని నిదానమే ప్రదానం అనేపెద్దల నానుడికి కట్టుబడి యువతవ్యవహరిస్తే అది మీకు, ఈ సమాజానికి ఎంతో ఆరోగ్యకరం.కాబట్టి నేటియువత రేపటి మనదేశబంగారు భవిష్యత్‌కు ఆశాకిరణాలు అనే అత్యంత ప్రధానమైన విషయాన్ని నేటియువత ఎల్లవేళలా గుర్తుపెట్టుకొని మసలుకుంటూ మితిమీరినవేగం అనే గుర్రానికి సంకెళ్లు వేయక తప్పదు.అలాచేస్తే అటు మిమ్మల్ని నమ్ముకున్న మీ తల్లిదండ్రులకు, ఇటు ఈ దేశానికి ఎంతో మేలు చేసిన వారవుతారు. ●

# పచ్చనాకుల నెత్తుటి గాయానికి 43యేళ్లు!

ఏబూసి ఆగయ్య

అది వసంత రుతువు ముగిసి వేసవి మరింత ముదురుతున్న కాలం.అక్కడరాలిపడ్డవి ఎండుటాకులు, రాలకులు కాదు అడవి నుంచి వరుసబెట్టి వచ్చిన పచ్చనాకులు తమహక్కుల కోసం జీవనం కోసం అడవి ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం పోడు వ్యవసాయం కోసం నినదించిన పాపానికి గుండ్ల వర్షంకురిపించగా అడవి అంత నెత్తురుమయమై ఎందరో ఆదివాసులు నేలకొరిగారు. మూగజీవులైన ఆదివాసులపై తూటాల వర్షం కురిసి ఎంతో మంది గిరిజనులు తమ ప్రాణాలుకోల్పోయినారు. ఈ గిరిజన పోరాటం ఖండాంతర ఖ్యాతిని పొంది ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పోరాటంగా చరిత్రకెక్కింది. అనేక దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులు కూడు లేక కనీస సౌకర్యాలు లేక జల్ జంగిల్ జమీన్ అనే అటువంటి నినాదం మీద సమీకృతం అవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 52 శాతం భూభాగం అడవులతోటి నిండి ఉంటుంది. ఆదివాసీలపై ఒకవైపు ఫారెస్ట్ సిబ్బంది దౌర్జన్యాలు అణచివేత ఉండగా మరొకవైపు షావుకార్ల దోపిడీ విపరీతంగా కొనసాగేది. తిండిలేక వారు విషపు గడ్డలు, కందలు తిని బతికే పరిస్థితులు. స్వాతంత్య్రం రాకపూర్వం పరిస్థితులు ఎలా ఉండెనో 1981 నాటికి కూడా ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల దుస్థితి అలాగే ఉంది. అభివృద్ధి లేక దారులు లేక గూడాలలో వాగులు వంకలు దాటుకొని ఇప్పపువ్వు, బంక, తేనె లాంటి అటవి ఉత్పత్తులపై ఆధారపడి బతికేవారు. అడవిలో గోండు కొలాం, కొయితూర్, కోయ తదితర ఏడుజాతుల ఆదివాసులు జీవిస్తుంటారు. గిరిజనులలో ఒక హక్కుల కోసం అలజడి మొదలైంది. గిరిజనుల గూడాలలోకి పోరకల దొరలు రంగ ప్రవేశం చేశారు. శ్రీకాకుళం పోరాటానంతరం 1978లో జగిత్యాల, సిరిసిల్ల, రైతాంగ పోరాటాల నిప్పురవ్వ క్రమంగా ఆదిలాబాద్ జిల్లా గిరిజన గూడాలలోకి పాకింది. జిల్లాలోని తూర్పు ప్రాంతానికి చెందిన విప్లవ నాయకులు గిరిజన గ్రామాల్లోకి వెళ్లి గోండు భాషను, వారి సంస్కృతిని నేర్చుకొని వారి సమస్యలపై వారిని చైతన్యపరచడం మొదలుపెట్టారు. గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటే ఫారెస్ట్ అధికారుల, చౌకీదారుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయబడింది. ఈ క్రమంలో ఉట్నూరు సమీపంలోని పలు గోండు గ్రామాలైన పిప్పల్‌దరి, కేస్లీగూడ, దస్నాపూర్, తిప్పిరి, పిట్టబొంగారం తదితర గ్రామాలలో గిరిజనులు చేసుకుంటున్న పోడు వ్యవసాయాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని కేసులు బనాయించారు. అయినా ఆది వాసులు తమ పోడు వ్యవసాయం కోసం గుట్టలపైన, కొండలపైన కొనసాగిస్తూ ఉండేవారు. జొన్నలు, మక్క, కందులు, పత్తి, సోయ తదితర పంటలను పండించేవారు. ఈ క్రమంలో ఫారెస్ట్ వారు గిరిజనుల పోడు వ్యవసాయాన్ని అడ్డుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేసివారిని గోండు గ్రామాలపై ఉసికొల్పారు. ఇలాంటి సమయంలో ఉట్నూరు సమీప గ్రామాలలో పోడు చేసుకుంటున్న గిరిజనులను



అడ్డుకోవడానికి వచ్చిన పోలీసులను ఎదురించి ఏడుగురు పోలీసులను అడ్డుకొని తరిమికొట్టారు. దీనితో ఈ ప్రాంతంలో గ్రామాలపై గిరిజనులపై పోలీసుల వేధింపుల నిఘా పెరిగింది. గిరిజనులలో అన్నల సంబంధాలు, కార్యకలాపాలు మరోవైపు విస్తృతమైనవి. ఆకుల రేట్లు,కూలి రేట్లు ఇతర వారి హక్కుల కోసం వారుపోరాట కార్యక్రమాలు మొదలు పెట్టినారు. పీపుల్స్‌వారుకు చెందిన జిలాల్లోని అగ్రనాయకులు గిరిజన హక్కుల కోసం పోరాడేందుకు గిరిజన రైతు కూలీసంఘాన్ని 1981 ఆరంభంలోనే ఏర్పాటు చేసి మొట్టమొదటి సభను ఉట్నూరు తాలుకలోని ఇంద్రవెల్లిలో 1981 ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టినారు. అయితే ఈ సభను విజయవంతం చేయాలనే సంకల్పంతో వార్ నాయకులు నెల రోజుల ముందునుండే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించారు. అప్పటికే జిల్లాలో నలుదిశల వారి కార్యక్రమాలు వ్యాపింపచేస్తున్న నాయకులలోఇరువురు ప్రధానఅగ్రనాయకులైన గజ్జెల గంగారాం, ఆనంద్‌లు ఈకార్యక్రమం విజయవంతానికి పూర్తిగా పూనుకున్నారు.వీరిని అనుసరిస్తూ సాగర్‌బందెల రాములు, పులి మధునయ్య అజ్ఞాతంగా గిరిజనుల్లో పట్టు సాధిస్తూ గిరిజనుల్లో సంఘాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇంద్రవెల్లి సభ కొరకు దాన్ని అన్ని విధాలుగా సక్సెస్ చేసేందుకు 20 మంది వరకు యువకులను 20 రోజుల ముందే ఆదిలాబాద్‌కు పంపించి అక్కడ ఆదిలాబాద్, ఉట్నూర్, నిర్మల్, జయనూర్ ఏరియాలలో పలు కార్యక్రమాలను చేపట్టారు. అయితే సభకు పోలీసులు అనుమతిని నిరాకరించారు. నాలుగు రోజుల ముందునుండే ఆదిలాబాద్,ఉట్నూరు చుట్టుపక్కల ప్రాంతాలలో నిర్బంధం, నిఘాను పెంచారు. ఆదిలాబాద్ గిరిజన నేత కటియాతోపాటు కొందరిని ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో వాల్‌పోస్టర్లు వేస్తున్నవారిని సభకు రెండు రోజుల ముందే అరెస్టుచేశారు. గదిపైన దాడి చేసి 15మంది పైగా యువకులను తీసుకువెళ్లినారు. మొత్తం సభ జరగకుండా 144 సెక్షన్‌ను విధించి నిషేధాజ్ఞలను ప్రకటించారు.అయినా ఈవిషయం తెలియని గిరిజనులు 1981 ఏప్రిల్ 20 ఇంద్రవెల్లి సభకు భారీ ఎత్తున తరలిండ్రు. దీంతో ఇంద్రవెల్లి పట్టణం కోలాహాలంగా మారింది. పోలీసులు ఒకవైపు హెచ్చరిస్తున్నారు.సభాస్థలి నిండుకుండడంతో చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయినా గిరిజనులు వెనుదిరగకపోవడంతో అక్కడే ఉన్న ఆర్.డి.ఓ గిరిజనులపైకి ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చినారు. దీనితో ఆదివాసులపైన పోలీసులు తూటాల వర్షం కురిపించారు. గిరిజనులు ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పరుగెత్తినారు.అనేక మంది తూటాలకు నేలకొరిగినారు. 63మంది గిరిజనులు అక్కడ నెలకొరిగినారు. ఇది దేశంలో మరో జలియన్‌వాలా బాగ్ ఘటనగా మారినది. హక్కుల కోసం ఐక్యతను ప్రకటించిన మూగజీవాలపై తుపాకులతో ప్రభుత్వం సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా దేశంలోని ప్రజాస్వామిక శక్తులు నివ్వెరపోయాయి. కేవలం13మందే చనిపోయినట్లుగా ప్రభుత్వంప్రకటించింది. గిరిజన సంఘాలు20మంది పేర్లను సేకరించి ప్రకటించింది. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఈమహత్తర తిరుగుబాటు పాలకవర్గాలను కుదిపివేసినది.గిరిజనుల సమస్యలను ఏనాడూ గుర్తించని ప్రభుత్వాలు ఒక్కసారిగా వారు వారిహక్కులకోసం నినదించడంతో వారిని కాల్చిచంపినఘటన భారతదేశంలో ప్రజాస్వామిక శక్తులను ఆలోచింపచేసింది.42 సంవత్సరాలు గడిచినప్పటికి ఇంద్రవెల్లిపోరాట నెత్తుటి గాయం అక్కడి ప్రజలు, గిరిజనులు ఇంకా మరిచిపోలేదు. ●

# మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం 10 రైళ్లు రద్దు



**భోపాల్, ఏప్రిల్ 19:** ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టి మరో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రం షాడోల్ వద్ద జరిగింది. సరుకు రవాణా రైలు పట్టాలు తప్పడంతో ఇద్దరు లోకోమోటివ్ పైలట్‌తో సహా ఆరుగురు రైల్వే సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటన కారణంగా బిలాస్‌పూర్, కట్నీ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బిలాస్‌పూర్ రైల్వే డివిజన్ పరిధిలోని సింగపూర్ స్టేషన్ సమీపంలో సిగ్నల్ ఓవర్ షూట్ అయింది. ఈ కారణంగా రైలు ప్రమాదం జరిగిందని సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే అధికారి ఒకరు చెప్పారు. దీంతో ఈ మార్గంలో నడిచే 10 రైళ్లను రద్దు చేసినట్లు ఆయన వివరించారు. ఇనుప ఖనిజంతో వెళుతున్న గూడ్స్ రైలుకు చెందిన ఎనిమిది వ్యాగన్‌లు, ఇక ఇంజన్ పట్టాలు తప్పాయని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. రైళ్ల రాకపోకలను పునరుద్ధరించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

## 68.58 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 68.43 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 19:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో చిన్నదేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 68.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమంది చనిపోయారు. మరో 39,572 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలపరంగాచూస్తే 65.86 కోట్ల మంది వరకూ కోలుకోగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.83 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకు నమోదుకాగా మరో 21.33 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6761 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,619 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.85 కోట్ల మందికిపైగా నమోదుకాగా వారిలో 13.53 లక్షల మందిచనిపోయారు. మరో 10,165 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.14లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికిపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 2,58,693 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లు.

## మణిపూర్‌సిఎంపై పెరుగుతున్న అసమ్మతి
## మరో ఇద్దరు ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా



**ఇంఫాల్, ఏప్రిల్ 19:** మణిపూర్ ముఖ్యమంత్రి ఇఎన్ బీరేన్‌సింగ్‌పై అసమ్మతి పెరుగుతోంది. ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు తోక్‌చామ్ రాధేశ్యామ్‌సింగ్; కరమ్‌శ్యామ్‌లు పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి సంబిత్‌పాత్రాను న్యూఢిల్లీలో కలిసి తమ అసమ్మతిని తెలియజేసారు. రాధేశ్యామ్; శ్యామ్‌లు చర్చల వివరాలను వెల్లడించకపోయినా సుదీర్ఘభేటీలో ఎక్కువశాతం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వైఖరిపైనే ఏకరువు పెట్టినట్లు తెలుస్తోంది. కొందరు బిజెపి ఎమ్మెల్యేలు ఇప్పటికే కొన్నిరోజులుగా ఢిల్లీలో మకాం వేసి పార్టీ కేంద్ర నాయకులను కలిసి తమ సమస్యలను చెప్పుకోవాలని నిర్ణయించారు. బీరేన్‌సింగ్ వైఖరిని వారు ఎంతమాత్రం అంగీకరించడంలేదు. గత వారంలోనే రాధేశ్యామ్ సిఎం సలహాదారు పదవికి రాజీనామాచేసారు. తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించని పదవి తనకు వద్దని ఆయన చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఆ తర్వాత బిజెపికి మరో షాక్ తగిలింది. ఎమ్మెల్యే శ్యామ్ టూరిజం కార్పొరేషన్‌ఛైర్మన్‌పదవికి రాజీనామాచేసారు. తనకుసైతం పదవి ఇచ్చినా బాధ్యతలు ఎలాంటివి లేవని, అధికారాలు బాధ్యతలు లేని పదవులు నాకొద్దు అని చెపుతూ ఆయన రాజీనామాచేసారు. ఇదే విషయం తాను ముఖ్యమంత్రికిసైతం స్పష్టంచేసినట్లు చెప్పారు. బిజెపి మణిపూర్ అధ్యక్షురాలు శార్దాదేవి మాట్లాడుతూ ఈరాజీనామాలు పార్టీకి ఎలాంటి విఘాతం కలిగించవని అయితే బీరేన్‌తో చర్చలుజరుపుతున్నట్లు తెలిపారు. బిజెపి హైకమాండ్ మణిపూర్ నేతల అసమ్మతిపై చర్చలు జరుపుతుందని ఆమె అన్నారు.

## సూడాన్ ఘర్షణల్లో 30 మంది మృతి
## 250 మందికిపైగా తీవ్ర గాయాలు



**ఖర్తూమ్(సూడాన్), ఏప్రిల్ 19:** దేశంలో జరుగుతున్న సాయుధ తిరుగుబాటు అణిచివేత కారణంగా జరుగుతున్న అల్లర్లలో ఇప్పటి వరకూ 30 మందికిపైగా చనిపోగా సుమారు 245 మందివరకూ తీవ్ర గాయాలపాలయ్యారు. సాయుధ దళాలు, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య జరుగుతున్న పోరులో అమాయక పౌరులు కూడా మరణిస్తున్నారు. సూడాన్ రెగ్యులర్ ఆర్మీ, ఆర్ఎస్ఎఫ్ మధ్య జరుగుతున్న సాయుధ పోరు రానురాను సూడాన్‌లో విధ్వంసాలు పెంచుతున్నాయి. సూడాన్ రాజధాని ఖర్తూమ్‌లో కూడా ఈ కాల్పులమోత పెరిగింది. అంతేకాకుండా సాయుధ తిరుగుబాటు అణిచివేతకు వైమానిక దాడులు కూడా నిర్వహిస్తున్నారు. మొత్తంగా ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 30 మందివరకూ మరణించగా 245 మందికిపైగా గాయపడినట్లు ఆర్మీకమిటీ సోషల్‌మీడియా వేదికగా ప్రచురించింది.

# అతిక్ అహ్మద్ హత్య వెనుక పెద్ద స్టోరీ!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** అతిక్ అహ్మద్ ఒకప్పుడు డాన్. చాలా మంది కీలక నేతలతో సంబంధాలు ఉన్న ప్రజాప్రతినిధి. ఎన్నికల సమయంలో అతిక్‌అహ్మద్ చాలా మందికి అవసరం. అలాంటి వ్యక్తిని పోలీసులు మీడియా చూస్తుండగా ముగ్గురు వ్యక్తులు పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకులు పెట్టి కాల్చి చంపారు. ఆ తర్వాత జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసి లొంగిపోయారు. ఆ తర్వాత ఆ ముగ్గురు నిందితులు చెప్పిన మాటలు అనేక అనుమానాలకు దారితీశాయి. అండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలని కోరికతో అతిక్ అహ్మద్‌ను చంపేశామని నిందితులు లవలేష్ తివారి, సన్నీ, అరుణ్‌మౌర్య ప్రాథమికంగా అంగీకరించారు. ఇక్కడే అనుమానాలు మొదలయ్యాయి. నిజంగాఅండర్ వరల్డ్‌లో ఫేమస్ కావాలనే కోరిక వారికి ఉంటే ఇప్పుడు చేసినట్లు వేరే ఎవరినైనా హత్య చేయవచ్చు. ఇంకా ఏమైనా చేయవచ్చు. కానీ అతిక్‌నే ఎందుకు టార్గెట్ చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ కిల్లర్స్ వెనుక చాలా పెద్ద వ్యక్తులు ఉన్నారనే ప్రచారం జోరందుకుంది. పైగా నిందితులు వాడిన గన్స్‌పై భారత్‌లో నిషేధం ఉంది. అవి కావాలంటే ఇల్లీగల్ స్మగ్లింగ్ ఒక్కటే మార్గం. అయినా ఒక్కోదానికి తక్కువలో తక్కువ రూ.10 లక్షలు కావాలి. అలాంటి గన్స్ వారికి ఎలా వచ్చాయి. ఎవరు ఇచ్చారు అనేది ఇప్పుడు కీలకంగా మారింది. మరోవైపు తనను చంపేస్తారని అతిక్‌కు ముందే తెలుసని అతని సన్నిహితులు చెబు తున్నారు. పలుమార్లు అతిక్ ఈ విషయాన్ని చెప్పారని, అందుకే గుజరాత్ జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరపాలని ఆయన కోరినట్లు చెబుతున్నారు. అంతేకాదు అతిక్ పలు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అతిక్ కుమారుడు అసద్ ను ఎన్‌కౌంటర్‌లో లేపే శాక అతను మనోవేదన చెందినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాను అన్ని విషయాలు పోలీసులకు చెప్పడానికి రెడీ అయ్యానని సన్నిహితులకు చెప్పినట్లు సమాచారం. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఒకవేళ అతిక్ నోరు విప్పితే చాలా మంది కీలక నేతల పేర్లు బయటకు వస్తాయని ఆ తర్వాత వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందననే భయంతో అతిక్‌ను హత్య చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఏ ఎన్నికలు జరిగిని అవసరం ఉన్నప్పుడు అతిక్‌డబ్బులు అరేంజ్ చేసేవాడని, చాలా మందికీలక నేతలు ఇతని ద్వారా పాకిస్తాన్‌లో ఆస్తులు కొన్నారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎన్నికల కోసం డబ్బులు అవసరం ఉన్నప్పుడు ఆ ఆస్తులను అమ్మి డబ్బును హవాలా ద్వారా దుబాయ్ తరలించి అక్కడినుంచి భారత్‌కు తీసుకొచ్చేవారని ఈ మొత్తం వ్యవహారంలో అతిక్ చాలా కీలకంగా వ్యవహరించారని తెలుస్తోంది. అంతేకాదు కొన్ని సందర్భాల్లో వేరే నేతల కోసం అతిక్ నేరాలు చేసినట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో అతను నోరు విప్పితే ఇబ్బందులు తప్పవని గ్రహించిన కొందరు నేతలు అతక్ మర్డర్‌కు ప్లాన్ వేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ నేతలు కూడా ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల్లో ఉన్నారని వారే అతిక్ మర్డర్‌కు స్కెచ్‌వేసి ఆయుధాలు సమకూర్చి ముగ్గురు కిల్లర్స్‌ను రంగంలోకి దింపారనే టాక్ ఉంది.

అంతేకాదు మర్డర్‌కు కిల్లర్స్‌కు ట్రైనింగ్ ఇచ్చినట్లు ప్రచారంజరుగుతోంది. అందుకే ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా ఉంది. విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో అతిక్ హత్య కేసులో కీలక నేతల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 10,531, మృతులు 27
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,45,401

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,531 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,45,401కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,50,649మంది కోలుకోగా 63,562మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,190కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,57,293కి చేరగా,80,02,690మంది వరకు కోలుకున్నారు.1,48,485మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,72,539కి చేరింది.
అందులో 67,81,153మంది కోలుకున్నారు.71,705మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,804కి చేరింది.అందులో 40,40,409 మంది కోలుకున్నారు.40,339మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,03,263కి చేరింది.అందులో 35,61,751 మంది కోలుకున్నారు. 38,057 మంది మరణించారు.

# అజిత్‌పవార్ వస్తే మంచిదే
## అయితే మేం ప్రభుత్వంలో ఉండబోం
### శివసేన షిండే వర్గం ప్రతినిధి సంజయ్ సిర్సాత్



**ముంబయి, ఏప్రిల్ 19:** ఎన్‌సిపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్ బిజెపితో చేతులుకలిపితే ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండబోదని శివసేన ప్రతినిధి సంజయ్ శిర్సాత్ వెల్లడించారు. మీడియాతో మాట్లాడుతూ బిజెపితో మహారాష్ట్రలో ఏపార్టీ అధికారం పంచుకుంటుందన్న ప్రశ్నలపై ఆయన స్పందించారు. ఎన్‌సిపి బిజెపితో నేరుగా సంబంధాలకు రాబోదని ఆయన అంచనావేసారు. మావరకూ మా విధానం ఎంతో స్పష్టంగా ఉందని, ఎన్‌సిపి విద్రోహక పార్టీ అని మేం ఎంతమాత్రం అధికారంలో ఎన్‌సిపితో కలిసి ఉండబోమని ఆయన అన్నారు. మహారాష్ట్ర ఈ తరహా రాజకీయాలు ఎంతమాత్రం సరిపడవని ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కలిసి వెళ్లడం నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయామని ఆయన స్పష్టంచేసారు. మహారాష్ట్ర ప్రజలు ఎవిఎ కూటమి విధానాలు నచ్చకపోవడం వల్లనే మేం విడిపోయి బిజెపితో చేరినట్లు తెలిపారు. అజిత్‌పవార్ ఇప్పటివరకూ ఏవిషయం స్పష్టంగా చెప్పలేదని, అందువల్ల ఆయన ఎన్సీపీని వీడి వచ్చేందుకు సముఖంగా లేరని తెలుస్తోందన్నారు. ఎన్‌సిపి, కాంగ్రెస్‌లో కొనసాగడం ఇష్టంలేకనే తాము ఎంవిఎ కూటమినుంచి వేరుపడి వచ్చామని, అజిత్‌పవార్ ఎన్‌సిపిని వీడి వస్తే మేం స్వాగతిస్తామని, అయితే మేం మాత్రం ప్రభుత్వంలో ఉండబోమని సిర్సాత్ స్పష్టంచేసారు. అజిత్‌పవాం కుమారుడు పార్థపవార్ ఎన్నికల్లో గతంలో ఓడిపోయారని,ఆ అసంతృప్తి ఆయనకు ఉందని, అయితే 16 మంది శివసేన ఎమ్మెల్యేల అనర్హత కేసు పరంగా అజిత్‌కు ఎలాంటి సంబంధం ఉండదని ఆకేసు సుప్రీంలో నడుస్తోందని చెప్పారు. 2019 ఎన్నికల్లో పార్థ పవార్ మావాల్ నియోజకవర్గంనుంచి పోటీచేసి ఓడిపోయారు. అజిత్‌పవార్ ఒక సీనియర్ నాయకుడని, ఆయన ఆలోచనలు ఎలా ఉన్నాయో ఎవ్వరికీ అంతుబట్టదని అన్నారు. ఎవిఎ కూడా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించడాన్ని తప్పుపట్టారు. ఇది కేవలం వారి బలం చూపించుకునే ప్రహసనమేనని చెప్పారు. ఎవిఎ ర్యాలీలతో అజిత్‌పవార్ బలం స్పష్టం అవుతుందని, అయితే ఆయన నాగ్‌పూర్ ర్యాలీలో ఎలాగూ మాట్లాడలేరన్నారు. పార్టీపరంగా 15 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఉద్ధవ్ థాకరే ఈ ర్యాలీల్లో కీలక స్పీకర్‌గా ఉండటంవల్ల తమకు వచ్చిననష్టం ఏమీ ఉండదని చెప్పుకొచ్చారు.

## దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరం



### మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడి

**ఐజ్వాల్, ఏప్రిల్ 19:** మన దేశంలో సంతోషంగా ఉండే ప్రాంతం ఒకటి ఉందా? ఖచ్చితంగా ఇది ఆసక్తికరమైన విషయమే. గురుగ్రామ్‌కు చెందిన మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ రాజేశ్‌కే పిలానియా ఇదే విషయమై ఓ అధ్యయనం నిర్వహించారు. దేశంలో సంతోషకరమైన రాష్ట్రం మిజోరాం అని ఈ అధ్యయనంలో వెల్లడైనట్లు ఆయన ప్రకటించారు. దేశంలో మిజోరం నూరు శాతం అక్షరాస్యత సాధించిన రెండో రాష్ట్రం. విద్యార్థులకు అవకాశాలకు కొదవ ఉండదు. ఆరు అంశాల ఆధారంగా మిజోరం రాష్ట్రానికి సంతోషకరమైన ట్యాగ్ లైన్ ఇచ్చినట్లు రాజేష్ కే పిలానియాతెలిపారు.కుటుంబ సంబంధాలు, పని ప్రదేశంలో పరిస్థితులు, సామాజిక అంశాలు, దాతృత్వం, మతం, సంతోషం, భౌతిక, మానసిక ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఐజ్వాల్‌లోని ప్రభుత్వ మిజో హైస్కూల్ విద్యార్థి తన చిన్నప్పుడే తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్లినప్పటికీ చార్టర్డ్ అకౌంటెంట్ అయ్యాడు. సివిల్‌సర్వీస్ పరీక్షలకు హాజరవ్వాలని అనుకుంటున్నాడు. అదే స్కూల్‌కు చెందిన మరో పదో తరగతి విద్యార్థి నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరాలని కలలు కంటున్నాడు. అక్కడి టీచర్లు తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తారు.

మిజోరంలో ఉన్న సామాజిక నమూనా అక్కడ సంతోషానికి కారణమన్నదివాదన. తమది కులరహిత సమాజమని, పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల వైపు ఒత్తిడి ఉండదని ఓ టీచర్ చెప్పారు. బాలికలు, బాలుర పట్ల అక్కడ వివక్ష ఉండదు. అందరినీ సమానంగా చూస్తారు.



## కర్ణాటకకు 40 మందితో బిజెపి స్టార్ క్యాంపెయినర్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: కర్ణాటక అసెంబ్లీఎన్నికలకోసం స్టార్ క్యాంపెనర్లు అంటే విశేష ప్రచారకులుగా ప్రధానిమోడీ, బిజెపి అధ్యక్షుడు జగత్‌ప్రకాష్ నడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్ వంటి వారితోపాటు పలువురు కేంద్ర మంత్రులు కూడా వస్తున్నట్లు బిజెపి హైకమాండ్‌ప్రకటించింది. మొత్తం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకోసం 40 మంద ఇస్టార్ క్యాంపెనర్లజాబితాను సిద్ధంచేసింది. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నితిన్‌గడ్కరీ, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరాని, ధర్మేంద్రప్రధాన; మన్సుక్ మాండవీయ, ప్రహ్లాద్‌జోషిలు కూడా ఎన్నికల్లో వివిధ నియోజకవర్గాల్లో ప్రచారంనిర్వహిస్తారు. వీరితోపాటే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్, అస్సాం ముఖ్యమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, హిమంత బిశ్వశర్మ వంటివారు కూడా ప్రచారానికి వస్తారు. అలాగే మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కూడా సరిహద్దునియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై, కర్ణాటక బిజెపి స్ట్రాంగ్ మ్యాన్ బిఎస్ యెడియూరప్ప, మాజీ సిఎం డివి సదానంద గౌడ, కర్ణాటక మంత్రులు రాష్ట్రపార్టీ నాయకులు కూడా ఈ ప్రచారజాబితాలోనే ఉన్నారు. కర్ణాటకలో ఈసారి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రభుత్వం సొంతంగా ఏర్పాటుచేసేదిశగా బిజెపి వ్యూహాలు సిద్ధంచేస్తోంది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, జెడిఎస్‌లు కూడా బిజెపికి ధీటుగా పావులు కదుపుతున్నాయి. ఎన్నికల పోలింగ్‌మే 10వ తేదీ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు 13వ తేదీ జరుగుతుందని వెల్లడి అయింది.

## బెంగాల్‌లో ముకుల్‌రాయ్ చుట్టూ రాజకీయం
### బిజెపిపై మండిపడ్డ ముకుల్ కుమారుడు

**కోల్‌కతా, ఏప్రిల్ 19:** పశ్చిమబెంగాల్ రాజకీయాలు ఇప్పుడు టిఎంసి సీనియర్ నేత ముకుల్‌రాయ్ చుట్టూ తిరుగుతున్నాయి. బిజెపిలో చేరబోతున్నట్లు ఆయన ప్రకటిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనతో ఈ నీచ రాజకీయాలు ఏంటంటూ ఆయన కుటుంబం బిజెపిపై విరుచుకుపడుతోంది. ముకుల్‌రాయ్ గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారన్న రాజకీయ నిపుణుల ఊహాగానాలను నిజం చేస్తూ గత రాత్రి ఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. తానింకా బిజెపి శాసనసభ్యుడిగానే ఉన్నానని, పార్టీలోకి తిరిగి వెళ్లిపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్‌షాను కలుస్తానని చెప్పుకొచ్చారు. వ్యక్తిగత పనుల నిమిత్తం ముకుల్‌రాయ్ ఢిల్లీ వెళ్లారు. అయితే అంతకుముందు ఆయన కుటుంబ సభ్యులు మాత్రం ఆయన కనిపించకుండా పోయారని, ఎక్కడున్నారో కూడా తెలియడంలేదని ఆవేదన వ్యకనతం చేశారు. ముకుల్ ఆరోగ్యం బాగా లేదని, ఆలోచనలు సరిగా లేని వ్యక్తితో బిజెపి నీచ



రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించించారు. అయితే, ముకుల్‌రాయ్ మాత్రం తానింకా బిజెపి శాసనసభ్యుడినేనని, తాను బిజెపితోనే ఉండాలని అనుకుంటున్నానని తేల్చి చెప్పారు. తానిక్కడ ఉండేందుకు పార్టీ అని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అమిత్ షాను కలవాలనుకుంటున్నానని, పార్టీ చీఫ్ జెపి నడ్డాతో మాట్లాడాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నట్లు బెంగాల్ న్యూస్‌ఛానల్‌పేర్కొంది. టిఎంసి వ్యవస్థాపకసభ్యుల్లో ఒకరైన ముకుల్‌రాయ్ 2017లో బిజెపిలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున విజయం సాధించారు. అయితే ఆ తర్వాత ఆయన బిజెపికి రాజీనామా చేయకుండానే తిరిగి టిఎంసి గూటికి చేరుకున్నారు. తనకు కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేదని, కాబట్టే రాజకీయాలకు దూరంగా ఉన్నానని ముకుల్‌రాయ్ చెప్పారు. అయితే ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని, రాజకీయాల్లో తిరిగియాక్టివ్ అయ్యానని చెప్పుకొచ్చారు. తాను టిఎంసితో సంబంధం పెట్టుకోనని వందశాతం నమ్మకంతో ఉన్నానని అన్నారు. అంతేకాదు, తన కుమారుడు సుభరంగ్‌సును కూడా బిజెపిలో చేరాలని కోరారు. ఆ పార్టీ ఆయనకు సరిగ్గా సరిపోతుందన్నారు.
సుభరంగ్‌సు మాత్రం తన తంనరడి ఆరోగ్యం బాగాలేదని, అలాంటి వ్యక్తిని పట్టుకుని రాజకీయాలు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తంనరడి అదృశ్యమైన తర్వాత పోలీసులకు కూడా ఫిర్యాదు చేశానన్నారు. గత నెలలో తన తండ్రి మెదడుకు సర్జరీ అయిందని, ఆ తర్వాతి నుంచి ఆయన కుటుంబ సభ్యులను, సన్నిహితులను కూడా గుర్తించలేకపోతున్నారని అన్నారు. ఇదే విషయమై బెంగాల్ మంత్రి, టిఎంసి నేత సోవాన్‌దేబ్ ఛటోపాధ్యాయ్‌మాట్లాడుతూ ముకుల్‌రాయ్ తనకు కొన్ని దశాబ్దాలుగా తెలుసన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎవరినీ గుర్తు పట్టలేకపోతున్నారని అలాంటి వ్యక్తితో నీచ రాజకీయాలకు పాల్పడడం బిజెపికి తగదని హితవు పలికారు.

## 100% స్థానికులకే ఉద్యోగాలు
## జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలు

**రాంచి, ఏప్రిల్ 19:** ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరుశాతం స్థానికులకే ఉపాధి కల్పించాలనికోరుతూ జార్ఖండ్‌లోనివివిధ విద్యార్థిసంఘాలు రోడ్డెక్కాయి. రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహించాయి. రాంచి పాట్నా హైవేను స్తంభింపచేసాయి. అలాగే జెంషెడ్‌పూర్‌లోని ఆదిత్యపూర్‌టోల్‌ప్లాజా రోడ్డును కూడా స్తంభింపచేసి వాహన రాకపోకలను నిలిపివేసారు. అంతకుముందు విద్యార్థులు వర్తకులను షాపులు మూసివేయాలని పట్టు బట్టారు. మోర్హాబండి వెజ్‌మార్కెట్‌ను మొత్తం మూసివేయాలని పట్టుబట్టారు. కొన్నిచోట్ల ధ్వంసంచేసారు. మరికొన్నిచోట్ల అన్నింటినీ పీకిపారేసారు. సిటి డిఎస్‌పి దీపక్‌కుమార్ అప్పటికే ఆప్రాంతానికిచేరుకుని పోలీస్ బలగాలను అల్లరిమూకలను చెదరగొట్టాలని ఆదేశాలు జారీచేయడంతో లాఠిఛార్జిచేసి అందరినీ చెదరగొట్టారు. ఇతర జిల్లాల్లో కూడా విద్యార్థులు బంద్‌కు పిలుపునిచ్చినా సాధారణ జనజీవనం మాత్రం యధావిధిగా కొనసాగింది. భూరికార్డుల ఆధారంగా ఉపాధికల్పన జరగాలని పట్టుబడుతోంది. 60:40నిష్పత్తిని రద్దుచేయాలని, ఉద్యోగాల్లో నూరుశాతం ఉపాధిని స్థానికులకే కేటాయించాలనికోరింది. వివిధ కేటగిరీల్లో 60శాతం ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో సీట్లు స్థానికులకు కేటాయించారు. 40శాతం ఇతర రాష్ట్రాలవారికి కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడురోజులపాటు కొనసాగుతున్ననిరసనల్లో జార్ఖండ్ విద్యార్థి సంఘాల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఘెరావ్ తర్వాత జెఎస్ఎస్‌యు టార్చిలైట్లతో ర్యాలీని నిర్వహించింది. జార్ఖండ్ బంద్‌కు సహకరించాలని ముందు రోజు నుంచే ర్యాలీలు నిర్వహించి ప్రజలకు విజ్ఞప్తులుచేసింది.



# పోలవరంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్
# ఇతర పనుల నిర్మాణానికి రూ.2.020కోట్లు!

### - పాలనామోదం తెలిపిన జలవనరులశాఖ

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:**పోలవరం ప్రాజెక్టులో దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు,ఇతర పనుల కోసం రూ.2.020 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసారు.ఇందుకు ఏపీ జలవనరుల శాఖ పాలనామోదం తెలిపింది.ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ పాలనామోదం ఇచ్చారు.ఇందుకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు అనుమతినిచ్చారు. ఈ మేరకు ఉత్త ర్వులు జారీ అయ్యా యి. ఇదే సంద ర్భంలో పోలవరం కుడి కాల్వపై ఎత్తి పోతల పనులకు రూ.68. 85 కోట్లు కేటా యించారు. భారీ వరదలకు పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ దెబ్బ తిన్నది. ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రదేశంలో పెద్ద,పెద్ద గుంటలు ఏర్పడ్డాయి.దాంతో ప్రాజెక్టు నిర్మాణం పనులు కొన్ని సాగుతున్నా, ప్రధాన పనులకు ఆటంకం ఏర్పడింది.ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి సాంకేతిక నిపుణులు కమిటీ అక్కడ అధ్యయనం చేసింది.ఈ కమిటీ నివేదికను ఇచ్చింది.ఈ నివేదికను డ్యాం రివ్యూ ఫ్యానల్ నిర్ణయాలు తీసుకుంది. ఇక్కడ పూర్తిగా డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన అవసరం లేదనే సిఫార్సును పరిగణనలోకి తీసుకుంది.



డయాఫ్రం వాల్ కొత్తగా నిర్మించాల్సిన అవసరం లేదని స్పష్టతకు వచ్చింది.దెబ్బతిన్న డయాఫ్రంవాల్ మేర సమాంతర డయాఫ్రం నిర్మించి ప్రస్తుత డయాఫ్రంతో అనుసంధానం చేయాలనే నిర్ణయానికి వచ్చింది.దీంతో పాటుగా దెబ్బతిన్న మేరకు అవసరమైన మరమ్మతుల కోసం రూ.331.31 కోట్లు అంచనా అవుతుందని అంచనా వేసారు.ఇందుకు సంబంధించిన పనులపై డాక్యుమెంట్లను జ్యూడిషియల్ ప్రివ్యూకు పంపారు.ఇక పోలవరం ప్రాజెక్టు దెబ్బతిన్న డయాఫ్రంకు సమాంతరగా వాల్ నిర్మించేందుకు, ఇతర పనుల కోసం ప్రధాన డ్యాం నిర్మించే మొదటి గ్యాప్‌లో కోత పడ్డ చోట ఇసుకను నింపేందుకు రూ.46.66 కోట్లు అంచనా వేసారు.ఆ ప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్ ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.97.87 కోట్లు, ప్రధాన డ్యాం రెండో గ్యాప్‌లో కోతపడ్డ చోట ఇసుక నింపేందుకు రూ.156,85 కోట్లు,ఇసుక సాంద్రత పెంచే పనులకు రూ.392.21కోట్లు, ఇతర చోట్ల ఇసుక నింపేందుకు రూ.56.96 కోట్లు,ఇతర చోట్ల ఇసుక సాంద్రత పెంచేందుకు రూ.213.30 కోట్లు,డయాఫ్రం వాల్ పనులకు రూ.331.37 కోట్లు, ప్రధాన గ్యాప్2లో నీటిని ఎత్తిపోసేందుకు రూ.127.91 కోట్లు, గ్యాప్2లో పంపింగ్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.149కోట్లు, ఇతర చిన్న పనులకు రూ.55.67 కోట్లు అంచనా వేసారు. పోలవరం కుడి కాలువపై పెదవేగి మండలం జగన్నాథపురం వద్ద ఎత్తిపోతల పనులకు రూ.68.85కోట్లుతో పనులు చేపట్టేందుకు పాలనామోదం లభించింది.

## పైరసీ కట్టడి చట్టం సవరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** సినిమా పైరసీని అరికట్టేదిశగా కేంద్రం కీలక అడుగులువేసింది. ఇంటర్నెట్‌లో పైరేటెడ్ కంటెంట్‌ను అడ్డుకునేందుకు కొత్తగా సినిమాటోగ్రఫీ సవరణ బిల్లు 2023ను తీసుకు రావాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర కేబినెట్ బుధవారం తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని నేతృత్వంలోజరిగిన కేంద్ర కేబినెట్‌సమావేశం ఆమోదించినట్లు కేంద్ర సమాచార ప్రసారశాఖలమంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు. తదుపరి సమావేశాల్లో ఈ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యు, ఎ, యుఎ పేరిట వయసుల వారీ సినిమా వర్గీకరణ విధానాన్ని మార్చనున్నట్లు ఠాకూర్ తెలిపారు. సవరణ బిల్లును తీసుకువచ్చే ముందు భాగస్వామ్య పక్షాలతో విస్తృత స్థాయిలో సంప్రదింపులునిర్వహించినట్లు ఠాకూర్ వెల్లడించారు. పరిశ్రమ కోరుకుంటున్నవన్నీ ఈ బిల్లులో ఉన్నాయి. వారి అంచనాలకు అనుగుణంగా ఈ బిల్లు ఉంటుంది. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ ఈ బిల్లు సంతృప్తిపరుస్తుందని ఠాకూర్‌చెప్పారు. పైరసీ పరంగా వచ్చిన డిమాండ్లకు అనుగుణంగా బిల్లులో కొన్ని నిబంధనలు పొందుపరిచినట్లు మంత్రి వివరించారు. వయసులవారీ వర్గీకరణ విధానంతోపాటుప్రస్తుత చట్టంలోని అవసరమైన మార్పులుచేసామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ విధానాలకు అను గుణంగా ఈ బిల్లు ఉంటుందన్నారు. బిల్లుకు సంబంధించి అంతకుమించిన విషయాలేవీ ఠాకూర్ వెల్లడించలేదు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఆడుకుంటూ వెళ్లి నీటి తోటిలో పడి మృతి చెందిన బాలుడు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని దొరసానిపాడు గ్రామంలో ఓ బాలుడు ఆడుకుంటూ వెళ్లి నీటితొట్టెలో పడి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని దొరసానిపాడు చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తానిగడప రాంబాబు,లత దంపతులకు జాన్ భూషణ్( 4) ఇంట్లో ఎవరిపనిలో వారుండగా చిన్నారి బాలుడు ఆడుకుంటూ తొట్టె లోకి జారాడు. ఆతరువాత నీట మునిగి ఊపిరాడక మృతి చెందాడు. పిల్లాడు కనిపించకపోయేసరికి పరిసరాలు వెదుకుతున్న తల్లితండ్రులకు తొట్టెలో తేలి ఉన్న బాలుడి మృతదేహం కనిపించింది. బాలుడ్ని స్థానిక పిహెచ్సికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు

# విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వద్దు

## రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కె .వి. ఉషా శ్రీచరణ్



భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త : బుధవారం భీమవరంలో పలు అంగన్ వాడీ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఉషాశ్రీచరణ్. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం విస్సాకోడేరు ప్రాజెక్టు పరిధిలోని యనమదుర్రు, దెయ్యాలతిప్ప,కోమటితిప్ప అంగన్ వాడీ సెంటర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు కే.వి.ఉషాశ్రీచరణ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అంగన్ వాడీ సెంటర్ల యందు హాజరు పట్టీని పరిశీలించి అంగన్ వాడీ సెంటర్లో చిన్నారులకు అందస్తున్న విద్య మరియు గర్భిణీ లకు,బాలింతలకు పాలు,గుడ్లు సంపూర్ణ పోషణ వంటి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారా.?లేదా? తదితర సౌకర్యాలపై పిల్లలను అధికారులును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి స్త్రీ శిశు సంక్షేమ శాఖకు పెద్దపీట వేస్తూ అంగన్ వాడీ సెంటర్ల ద్వారా పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా పిల్లలకు గర్భిణీ లకు,బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తూ మహిళా సాధికారత లక్ష్యంగా పరిపాలన చేస్తున్నారన్నారు. అంగన్ వాడీ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడా బాధ్యతగా వ్యవహరిస్తూ అంగన్ వాడీ కేంద్రం ద్వారా గర్భి ణీలు,బాలింతలు చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలని మంత్రి కె వి.ఉషాశ్రీచరణ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి బి. సుజాత రాణి, సి డి పి ఓ లు , తదితరులు పాల్గొన్నరు.

# లారీ ఢీకొని యువకుడు దుర్మరణం



జీలుగుమిల్లి, ఏప్రిల్-19, ప్రభాతవార్త: లారీ ఢీకొని మోటార్ సైకిల్ పై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని రమణక్కపేట జాతీయ రహదారిపై అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేటకు చెందిన సాయి చరణ్ (15) అతని స్నేహితుడు రిజ్వాన్ జంగారెడ్డిగూడెం నుండి అశ్వరావుపేటకు వస్తుండగా బైక్ పై తిరిగి అశ్వారావు పేటకు వస్తుండగా బుధవారం రమణక్కపేట జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో సాయి చరణ్ తలకు బలమైన గాయం తో మృతి చెందాగా, రిజ్వాన్ ప్రమాదం నుండి క్షేమంగా బయట పడ్డాడు. మృతుడు తల్లిదండ్రులు పరమేశ్వరరావు దంపతులు జీలుగుమిల్లిలో గత కొంతకాలంగా ఫ్యాన్సీ దుకాణం నడపకుంటూ జీవిస్తున్నారు. వీరికి సాయి చరణ్ ఒక్కడే కొడుకు కావడం తో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కాలువలో గల్లంతయిన యువకుడి మృతదేహం లభ్యం



నిడదవోలు ఏప్రిల్ 19 ప్రభాతవార్త : నిడదవోలు కాలువలు గల్లంతయిన యువకుడు మృతదేహం లభ్యమైనట్లు టౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన రాళ్లపల్లి అఖిల్ సూర్య శశి కాలేజీ నందు ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసి హైదరాబాద్ వెళ్ళిపోయాడని తిరిగి ఎంసెట్ కోచింగ్ నిమిత్తం 17వ తేదీ రాత్రి గౌతమి ఎక్స్ప్రెస్ లో సికింద్రాబాద్ లో బయలుదేరి ఉదయం నిడదవోలు చేరి నిడదవోలు ఓవర్ బ్రిడ్జి పైనుండి కాలువలోకి దూకినట్లు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు తమ కుమారుడు కాలేజీకి వెళ్లడం ఇష్టం లేక కాలువలో దూకి చనిపోయి ఉంటాడని అనుమానంతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి కాలువలో గాలింపు చర్యలు చేపట్టగా నిడదవోలు బసిరెడ్డి పేట కాలువ రేవులో నీటిలో తేలియాడుతున్న యువకుడు మృతదేహాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 11 నెలల చిన్నారి మృతి



జీలుగుమిల్లి, ఏప్రిల్-19, ప్రభాతవార్త: మండలంలోని తాటి రామన్నగూడెం లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం మండలం తాటిరామన్న గూడెం చెందిన తాటి విజయ్, మౌనిక దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు మొదటి పాపకు(3),మృతురాలైన రెండోవ పాపకు (11) నెలలు ఈ క్రమంలో కరువు పనులకు వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం చిన్నారిని ఇంట్లో ఉంచి తండ్రి బయటికి వెళ్ళగా తల్లి వాళ్ళ మామయ్యకు అన్నం ఇద్దామని పొలం వెళ్లి వచ్చేసరికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తన పూరి గుడిసెంత కాలిపోయి చిన్నారి కూడా ఆ మంటల్లో చిక్కుకుని తీవ్ర గాయాలు పాలైంది. ఈ క్రమంలో చిన్నారిని అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 80 శాతం కాలిపోవడంతో మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో చిన్నారి మృతి చెందినట్లు తండ్రి తాటి విజయ్ తెలిపాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలే అని కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాము అని తెలిపాడు. తమది చాలా నిరుపేద కుటుంబం అని ప్రమాదం జరిగే సమయంలో ఇంట్లో 35 వేల రూపాయల నగదు, టీవీ డ్రెస్సింగ్ టేబుల్, మంచం, బీరువా ఉన్నాయి అని పూర్తిగా అవి కాలిపోయాయని సుమారు లక్ష యాభై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దంపతులిద్దరూ కోరారు.


# భీమవరం వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక



భీమవరం టౌన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బేతపూడి తాడేరు గ్రామలలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు రేవు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధిని చూసిన ప్రజలు జగన్ నియంత పాలనలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా అంటిస్తున్న స్టిక్కర్లను చూసి తిట్టుకుంటున్నారని జగన్ నమ్ముకున్న వైసీపీ కార్యకర్తలు జగన్ పరిపాలనతో విసుగుచెంది తెలుగుదేశం వైపు చూస్తున్నారని రానున్నది చంద్రబాబు పరిపాలనేనని టిడిపి ప్రభుత్వాన్ని కోరుకునే వారందరినీ పార్టీలోకి స్వాగతిస్తామన్నారు.ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇదేంకర్మ మాకు అని గ్రామపంచాయతీ సర్పంచుల నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు జగన్ ను వ్యతిరేకిస్తున్నారని వరంతా త్వరలోనే తెలుగుదేశంపార్టీలోకి వస్తారని తెలిపారు. భీమవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నేత చంద్రబాబుని తిరిగి ముఖ్యమంత్రి చేసే వరకు ప్రతిఒక్కరు కష్టించి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ బేతపూడి తాడేరు గ్రామాలలో నిర్వహించిన ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వీరవాసరం మండలం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని చంద్రశేఖర్ టిడిపి అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగని నారాయణమ్మ రాష్ట్ర పార్టీ కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ భీమవరం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృధ్వీశంకర్ తాడేరు గ్రామ అధ్యక్షుడు అంగర వెంకటేశ్వరరావు జిల్లా గౌడ సాధికార కమిటీ కన్వీనర్ వీరమల్లు సూరిబాబు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశంపార్టీలోకి అంగర రంగారావుతోబాటు మైలాభత్తుల ప్రవీణ్ వీరవల్లి వీరబాబు జుత్తిగ నాగేంద్ర బలగం దావీదు యాతం సత్యనారాయణ మరియు 50 మంది అనుచరులు టిడిపిలోకి చేరారు. ఈకార్యక్రమంలో వీరవాసరం, భీమవరం మండలలు భీమవరం పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు వెనకడుగు లేదు

## ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం ప్రభాతవార్త : సంక్షేమ, అభివృద్ధి కి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు బుధవారం నరసాపురం పట్టణంలో 1, 2, 30 వ వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14వ,15వ ఫైనాన్స్ నిధులు , గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుంచి ఈ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఒకటో వార్డులో యానాదులు కాలనీలో 14 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు మరియు సిసి కల్వర్టును, రెండో వార్డులో 46 లక్షల రూపాయలతో వాటర్ వర్క్స్ కాంపౌండ్ వాల్ నుండి పోతుల శ్రీను పితాని సత్యనారాయణ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం , గడప గడప మన ప్రభుత్వం నిధుల నుంచి 20 లక్షల రూపాయలతో సీసీ రహదారి డ్రైనేజ్ నిర్మాణం, 30 వ వార్డులో 1 కోటి 1 లక్ష 37 వేల రూపాయల నిధులతో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి గ్రేస్ నగర్ వరకు నూతనంగా నిర్మించిన రహదారిని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు అభివృద్ధికి అత్యధిక నిధులు ఖర్చుపెట్టి నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని దానిలో భాగమే నేడు ప్రారంభోత్సవాలు చేసిన ఈ రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలని అన్నారు. పట్టణంలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టామని వివరించారు. విమర్శలు ప్రతి విమర్శలు చేయడం తన నైజం కాదని పనిచేసి చూపించడమే తన కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు. నరసాపురం నడిబొడ్డులో బస్టాండ్ ఆధునికరించి చూపించామని, అలాగే 50 పడకలుగా ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్ ను వంద పడకలుగా మార్పు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే స్టీమర్ రోడ్ను నూతనంగా నిర్మించామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న సమస్యలను పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో ఉంటే ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదని ప్రతిపక్షాలు కోర్టులో వేసి అడ్డుకుంటున్నాయని ఈ సందర్భంగా అన్నారు. ఎప్పటినుంచో కలగా ఉన్నా వశిష్ట వారదిని ఖచ్చితంగా ఈ ప్రభుత్వంలో పూర్తి చేయాలని పట్టుదలతో ఉంటే అనేకసార్లు కోర్టులో వేసి అడ్డుకున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ భాగంగా వార్డులో ఉన్న ప్రజలను పలకరిస్తూ ముందుకు వెళ్ళారు. ఇటీవల ఆక్సిడెంట్ గురైన పున్నాని రాములు ను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైస్ చైర్పర్సన్ కామని నాగిని, కౌన్సిలర్లు భవాని భారత్, సిర్ర కాంతమ్మ, అడుదుల విజయ శామల, మొగల్తూరు జడ్పిటిసి తిరుమల బాపూజీ, గోపీనాథ్, బోసరపు జయ , బుల్లిమస్తాన్, నల్లిమిల్లి జోసఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పీఎంశ్రీ పథకానికి 51 పాఠశాలలు


జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకానికి ఉమ్మడి జిల్లా నుంచి 51 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఇందులో ఏలూరు జిల్లా నుంచి 27, పశ్చిమగోదావరి జిల్లా నుంచి 24 ఉన్నాయి. సమగ్ర శిక్షలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేంద్ర దానికి అదనంగా ఈ పథకం కింద మరిన్ని నిధులను వెచ్చించనున్నది. ఇటీవల విడుదలైన తొలి జాబితాలో మండలానికి ఒక పాఠశాల చొప్పున ఎంపికయ్యాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు, గురుకుల, జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఎంపికైన పాఠశాలల్లో నాలుగేళ్ళ పాటు ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఏలూరు జిల్లాలో లక్కవరం, గవరవరం, గూటాల, బుట్టాయగూడెం, బొర్రంపాలెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, తడికలపూడి, రంగాపురం, గుండుగొలను, బొమ్మిడి, అడవినెక్కలం, చిన్నంపేట, కోరుకొల్లు, పల్లెర్లమూడి, అటపాక, కొవ్వలి, కొప్పాక, ఎర్రగుంటపల్లి, మండవల్లి, పెదనింద్రకొలను, పెదపాడు, ముదినేపల్లి, గణపవరం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు రామశింగవరం ప్రాథమిక పాఠశాల, ముసునూరు ఏపీ రెసిడెన్షియల్ స్పెషల్ బాలికల పాఠశాల, ద్వారకాతిరుమల ఏపీ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఉన్నాయి.

# లయన్స్ వితరణ



భీమవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ అంటేనే సేవా చేయడమని, ఆపదలో ఉన్నవారికి పేదవారికి లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని జిల్లా గవర్నర్ డాక్టర్ వికే పంకజాక్షన్ అన్నారు. భీమవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డాక్టర్ వికే పంకజాక్షన్ పాల్గొన్నారు. ముందుగా మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎడ్వర్డ్ ట్యాంక్ వద్ద మొక్కలను నాటారు. ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో జరిగిన సభలో పేద విద్యార్థులకు సైకిల్స్, పేద మహిళలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు, రిక్షా కార్మికులకు వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. జిల్లా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ విద్య వైద్య కార్మిక పేదవారికి అన్ని విదల సహకారాలను అందిస్తుందని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందమూరి రాజేష్, కార్యదర్శి నరహరిశెట్టి కృష్ణ, కోశాధికారి బోండా రాంబాబు, వబిలిశెట్టి కనకరాజు, వేగిరాజు విశ్వనాథ రాజు, అల్లు వనజాక్షి, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# గాలి నాణ్యతను మెరుగుపరచడానికి రూ.4 కోట్లతో కార్యాచరణ : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగర వాసులకు స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన కాలుష్య నియంత్రణ మండలి, నగరపాలక సంస్థ, రవాణా, పోలీస్, అటవీ, పరిశ్రమలు, ఎన్ హెచ్ తదితర అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్ సిఎపి) జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్య నియంత్రణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఏలూరు నగరపాలక సంస్థకు ముందస్తుగా సుమారు 4 కోట్ల రూపాయలు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో నగరంలో చేపట్టిన, చేపట్టబోయే పనులపై సమీక్షించడం జరిగింది. నగరంలో పాత బస్టాండు, ఎఎస్ఆర్ స్టేడియం, జూట్ మిల్ సెంటర్, గూడ్స్ షెడ్ జంక్షన్, బిర్లా సెంటర్, కండ్రికగూడెం, తంగెళ్లమూడి, విజయవిహార్ సెంటర్, శాంతినగర్, ప్రాంతాల్లో వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ దృష్ట్యా పౌరులకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు తీసుకోవలసిన చర్యలను సమావేశంలో చర్చించారు. వాయు కాలుష్య స్థాయిని 20 నుండి 80 శాతం వరకు తగ్గించి, గాలిలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు. కేంద్ర పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖ, కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు ఏలూరు నగరంలో వాయు కాలుష్యం పెరుగుటకు కారణాలు, నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. శాంతినగర్ వై.జంక్షన్, జూట్ మిల్, పాత బస్టాండు దగ్గర, వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆశ్రమం ఆసుపత్రి నుంచి కలపర్రు టోల్ గేట్ వరకు జాతీయ రహదారి డీవైడర్ పై గ్రీన్ బెల్ట్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. శాంతినగర్ ప్రాంతంలో ప్లాంటేషన్ గార్డెనింగ్ పై సోషల్ ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జూట్ మిల్ వద్ద కృష్ణాకాలువ బండ్ పై పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గూడ్ షెడ్ వద్ద, ఏలూరు రైల్వే ప్లాట్ ఫ్లామ్ పై వెట్ మ్యాపింగ్ చేయాలన్నారు. ఏలూరు నగర ముఖ ద్వారాలైన ఆశ్రమం ఆసుపత్రి వద్ద, కలపర్రు సమీపంలోని ఎస్వి రంగారావు విగ్రహం ప్రాంతాల్లో గోతులను పూడ్చి గ్రీనరీ పెంచేందుకు ఎన్ హెచ్ అధికారులు చర్యలు

8వ పేజీలో

# ఆక్వా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఉండి. ఏప్రిల్18. ప్రభాత వార్త : ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ,సీడు, పీడు, నాణ్యత మెరుగుపరచడంలోను,విద్యుత్ సబ్సిడి ఇవ్వడంలోనూ ,ఆక్వా రైతులకు ప్రభుత్వం అండదండగా ఉంటుందని అప్స డా వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం వెల్లడించారు. వాంద్రం ఫిష్ అసోసియేషన్ భవనంలో ఫిష్ అసోసియేషన్ అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు అధ్యక్షతన ఆక్వా రైతుల సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది . ఈ సమీక్ష సమావేశానికి తూర్పు,పశ్చిమ ,గోదావరి, కృష్ణా ,గుంటూరు జిల్లాల నుండి వివిధ మండలాల నుండి ఆక్వా రైతులు హాజరయ్యారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వడ్డీ రఘురాం మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వం అక్వా రైతులకు అండదండగా ఉందని అన్నారు .గిట్టుబాటు ధరకల్పించడంలోనూ విద్యుత్ సబ్సిడి కల్పించడంలోనూ,సీడు ,పిడు నాణ్యత మెరుగుపరచడంలోనూ ,మేతల ధరలు తగ్గించడంలోనూ ఆక్వా రైతులకు మేలు చేయడంలోనూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు . ఆక్వా రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని పేర్కొన్నారు . అక్కడక్కడ ఉన్న చిన్నాచితగా సమస్యలను ఆక్వారైతులు అప్పడా సభ్యులు సమీక్షించుకొని వాటి పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు . ఫిష్ అసోసియేషన్ అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను ఆక్వారైతులు ఫిష్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు . జగన్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని వెల్లడించారు . ఆక్వా రైతులు ఫిష్ రైతులు అధిక దిగుబడు లుసాధించేందుకు మత్స్య శాఖ అధికారులు సూచనలు సలహాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు . అనంతరం భీమవరం ఎఫ్టిఓ లావణ్యను రైతులుకు అందిస్తున్న మెరుగైన సేవలుకు గాను దుస్సాలువ మెమొంటో తో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రుద్రరాజు సత్యనారాయణ రాజు యువరాజు ,వెస్ట్ గోదావరి అసోసియేషన్ అధ్యక్షులు గజపతిరాజు ,గోపాలకృష్ణంరాజు ,మత్స్యశాఖ జేడీ ఆర్ .వి. ప్రసాద్ ,భూషణం ,వివిధ జిల్లాల ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు .

# మావుళ్లమ్మ ను దర్శించుకున్న మంత్రి ఉషశ్రీ చరణ్



భీమవరం టౌన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త: బుధవారం భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఉష శ్రీ చరణ్ గారు దర్శించుకున్నారు వీరికి ఆలయ ప్రధానర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ , ముత్యాల వెంకట రామారావు , మావూరి సుందరరావు పాల్గొన్నారు

# సేవలో తరించ వచ్చు - జిల్లా లయన్స్ గవర్నర్ పంక జాక్షం



ఉండి. ఏప్రిల్19. ప్రభాతవార్త.. సమాజంలో నిరుపేదలకు మనకు కలిగిన సంపద లో ఏ కొంచం ఖర్చు పెట్టి సేవ చేయగలిగితే ఆ తృప్తి మరిదేనిలోనూ దొరకదని లయిన్స్ క్లబ్ జిల్లా గవర్నరు వికె పంకజాక్షం అన్నారు. బుధవారం అధికారిక పర్యటనలో భాగంగా ఉండి లయిన్స్ క్లబ్ కు విచ్చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ అధ్యక్షులుగొట్టుముక్కల రాము అధ్యక్షత వహించారు.పంకజాక్షం మాట్లాడుతూ జిల్లా లోని అన్ని క్లబ్ లు పరిశీలించటం దాదాపుగా పూర్తి అయిందాన్నారు. క్లబ్ నిర్వహించే రికార్డులు, చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించాను అన్నారు. ముందుగా జెడ్స్ సి ఆర్థిక సహకారంతో 20మంది మహిళలకు చీరలు పంపిణీ, భవిత కేంద్రంలో దివ్యంగవిద్యార్థులకు చిత్రలేఖనం మెటీరియల్, పడవల వాని పేట పాఠశాల విద్యార్థులకు కంచాలు, గ్లాసులు, రాష్ట్రక్రీడాకారిణి శిరీష కు ఐదు వేలు ఆర్థిక సహాయం తదితర సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా రీజినల్ ఛైర్మెన్ రుద్రరాజు వెంకట సూర్య నారాయణ రాజు, జిల్లా కమిటీ సెక్రటరీ శ్రీహరి, శ్రీమతి గీతా పంకక్షం మాట్లాడారు. అనంతరం వార్ని క్లబ్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి, కలిదిండి సీతారామరాజు, కోశాధికారి శ్రీమతి కన్నెగంటి రూత్ కళ, కూనపరాజు రామ రాజు, రుద్ర రాజు నరసరాజు, గాదిరాజు రంగరాజు, కాగిత మహం కాళి, సత్తి బ్రహ్మ రెడ్డి, పాలతీర్థపు నరసింహ రావు, బొండాడ కేశవరావు, బుద్ధరాజు సుబ్బరాజు, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, ముదునూరి శివరామరాజు, శ్రీమతి వేగేశ్న అనంత లక్ష్మి, బొండాడ బ్రహ్మ నందం, ఉపాధ్యాయులు చంద్రకళ, తబిత, కూనరాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్రులో మెగా వైద్య శిబిరం



ఉండి. ఏప్రిల్19. ప్రభాతవార్త : మండల పరిధిలోని పాములపర్రు గ్రామంలో స్థానిక గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద డాక్టర్ రమణ, హెల్త్ అసిస్టెంట్ కృపాకర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు . ఈ వైద్య శిబిరానికి వృద్ధులు ,వికలాంగులు, బాలింతలు ,గర్భిణీ స్త్రీలు ,వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు . డాక్టర్ పి హెచ్ ఎన్ రమణ, కృపాకర్,వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు ,సలహాలు ఇవ్వడంతో పాటుగా ఉచితంగా మందులు ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా రమణ ,కృపాకర్ మాట్లాడుతూ వేసవిలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు . వడగాల్పులు , వేడుగాలులు, సమయంలో ఇంటి నుండి బయటకు రాకుండా ఉండాలన్నారు . బయటికి వచ్చిన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హిత వుపలికారు . కూల్ డ్రింకులు జ్యూసులు జోలికి వెళ్లకుండా, కొబ్బరినీళ్లు ,సబ్జా నీళ్లు ,సగ్గుబియ్యం నీళ్లు తీసుకోవాలని వెల్లడించారు. ఈగలు, దోమలు చేరకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు . ఈ మెగా వైద్య శిబిరంలోగ్రామ సర్పంచ్ కేసన శాంతి కుమారి బలుసులరావు ఏ.ఎన్.ఎం. జయమణి ,ఎం .ఎల్. ఎన్ . తనుజ ,ఆశ వర్కర్లు ఏసు మణి ,ఆదిలక్ష్మి పాల్గొన్నారు .

# సేవకు గుర్తుగా అవార్డు అందుకున్న శ్యామలాదేవి



దేవరపల్లి ఏప్రియల్ 19 (ప్రభాతవార్త): బిఆర్. అంబేడ్కర్ ట్రస్ట్ ద్వారా శ్యామలాదేవి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజా యోనా అన్నారు. ఈనెల 15వ తేదీన విజయవాడలో ఫిలంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని కృష్ణంపాలెం లోని అంబేద్కర్ వయోవృద్ధుల ఆశ్రమ నిర్వాహకురాలు గుదే శ్యామలాదేవి "భాయ్ ఫూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డ్" ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ సెక్రటరీ తిలక్, శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, ప్రముఖ సామాజిక వేత్త మేదర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన నరసింహా రాజు ...



ఉండి . ఏప్రిల్19. తర్వాత వార్త : మండల పరిధిలోని యండగండి గ్రామంలో తిమ్మరాజు లేఔట్ లో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఉండి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు బుధవారం ప్రారంభించారు . ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటం వల్ల తిమ్మరాజు జగనన్న లేఅవుట్లు లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తీరుతుంది అన్నారు . లో వోల్టేజ్ కారణంగా ఇళ్లల్లోని విద్యుత్ పరికరాలు ,నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయటం వల్ల ఆ సమస్యను అధిగమించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న కృష్ణమూర్తి ,ఎంపీపీ సుజాత రాణి ,ఎలక్ట్రికల్ ఏఈ ముదునూరి మాధవ రాజు ,ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు .

# అగ్ని ప్రమాద బాధితులకు మానవత ఆర్థిక సహాయం



దేవరపల్లి ఏప్రియల్ 19 (ప్రభాతవార్త): మండలంలోని యర్నగూడెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో కిల్లి కొట్టు, చర్మకారుడి బడ్డీ కొట్టు దగ్ధమయ్యాయి. మానవతా సంస్థ జిల్లా ప్రతినిధి బళ్ళ సూర్యచక్రం ద్వారా సంఘటనను తెలుసుకున్న దేవరపల్లి మానవత సేవా సంస్థ యర్నగూడెం వెళ్లి షేక్ అమీనా కిళ్ళి కొట్టు సుమారు లక్షల 50 వేల రూపాయలు విలువైన వస్తువులు దగ్ధమయ్యాయి. సంస్థ తరఫున ఆమెకు 2000 రూపాయలు కాశీ విశ్వనాథం వెయ్యి రూపాయలు మొత్తం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కడిమి దావీదు చర్మకారుడు బడ్డీ కొట్టులో మిషన్లు ఇతర సామాగ్రి సుమారు 50 వేల రూపాయలు విలువైన వస్తువులు దగ్ధం అయ్యాయి. దావీదుకు సంస్థ తరఫున 2000 రూపాయలు తక్షణ సహాయం అందించడం జరిగింది. సందర్భంగా మండల మానవతా అధ్యక్షులు బండి సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారికి వెంటనే తక్షణ సహాయం అందించడం జరిగిందని అన్నారు. మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే దేవరపల్లి మండల మానవతా సంస్థ స్పందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశిరాజు రాజ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## బావాయిపాలెంలో నేడు జగనన్న మా భవిష్యత్

నిడమర్రు, ఏప్రియల్ 19, ప్రభాతవార్త : మండలంలోని బావాయిపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం 4 గంటలకు జగనన్న మా భవిష్యత్, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొనే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## నిడమర్రు మసీదులో నేడు ఇఫ్తారు విందు

నిడమర్రు, ఏప్రియల్ 19, ప్రభాతవార్త : నిడమర్రు గ్రామంలోని ఖాదిరియా మసీద్లో గురువారం సాయంత్రం 8గంటలకు ఇఫ్తారు విందు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు హాజరై జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్ కోరారు.

## తల్లాపురంలో నేడు జనంలోకి జనసేన

నిడమర్రు, ఏప్రియల్ 19, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం తల్లాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 4 గంటలకు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జనసేన నాయకులు తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జనసేన ఆధ్వర్యాన చలివేంద్రం



నిడమర్రు, ఏప్రియల్ 19, ప్రభాతవార్త : జనసేన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉంగుటూరులో బుధవారం చలివేంద్రం నిర్వహించారు. దాత గణపవరానికి చెందిన పెరుమాళ్ళ రూపేష్ ఆర్థిక సాయంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు.

## గౌతు లచ్చన్న మార్గం అనుసరణీయం




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఎక్కడో మారుమూల ప్రాంతం శ్రీకాకుళం జిల్లాలో జన్మించి స్వాతంత్ర్య సమరయోధుడిగా స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొన్న నాయకుడు గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. బీసీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జంగారెడ్డిగూడెంలో గౌతు లచ్చన్న 17వ వర్ధంతి నిర్వహించారురీ సందర్భంగా శ్యామ్చంద్రశేషు మాట్లాడుతూ బలహీనవర్గాల నాయకుడిగా రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలు సాగించారని కొనియాడారు. బీసీ నాయకులు తూటికుంట దుర్గారావు, చిట్రోజు తాతాజీ, రాజాన పండు, రాష్ట్ర బీసీ సెల్ టీడీపీ కార్యదర్శి చిట్టిబోయిన రామలిన్త్రంగేశ్వరరావు, కౌన్సిలర్లు చిటికెల అచ్యుత రామయ్య, లోకారవు వెంకటేశ్వరరావు ఎల్ఆర్. కృష్ణబాబు, ఆర్జెఎస్ఎస్. వెంకటేశ్వరరావు, తూటికుంట రాము, సుంకర లక్ష్మణరావు, బూసా సత్యనారాయణరెడ్డి, మిడతా పెంటయ్య గౌడ్ (ఎంపీ), చల్లారి సుబ్బారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నిడదవోలు ఏప్రిల్ 19 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక మసీదు నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని మనమంతా సోదర భావంతో ఉందాము అని ప్రస్తుత పరిస్థితిలో ప్రజలందరూ చాలా బాధలతో ఉన్నారని రాబోయే రోజుల్లో మంచి రోజులు వస్తాయని మంచి రోజులు రావాలని అల్లాను ప్రార్థించుచున్నాము అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మతసామరస్ సాధ్యమని మతసామరసానికి పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హిరాలాల్, యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ క్యాబినెట్ ప్రమాణ స్వీకారం



నిడదవోలు ఏప్రిల్ 19 ప్రభాతవార్త : అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 221 నూతన క్యాబినెట్ అండ్ గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిడదవోలు ఆనంద్ హోటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చార్టెడ్ గవర్నర్ డాక్టర్ బండి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరూ సేవా కార్యక్రమాలలో అగ్రభాగా నా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడ్వైజర్ బుచ్చిరాం రాజమండ్రి ఏ 106 గవర్నర్ లక్ష్మి మాజీ గవర్నర్ సరోజ రావు కుయ్యన కుమారి ముఖ్య అతిథులుగా నూతన గవర్నర్ కాకర్ల వెంకటేశ్వరరావు ట్రెజరర్ గా శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పరిధిలోని అలయన్స్ క్లబ్ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రైతులకు గిట్టబాటు ధర కల్పించాలి



దేవరపల్లి ఏప్రియల్ 19 (ప్రభాతవార్త): వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను కంటనీరు పెట్టిస్తుందని మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విమర్శించారు. దేవరపల్లి లోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల ప్రభుత్వం, రైతురాజ్యం అని చెప్పుకుని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోని వచ్చి గత 4 సంవత్సరాలలో తుఫానులు, వర్షాలు, ఈదురు గాలులు వచ్చి పంట నష్టపోయి రైతులు ఆత్మహత్యలు, అప్పులపాలు అవుతుంటే రైతులను ఆదికోక పోగా విత్తనాలు, ఎరువుల ధరలు పెంచి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతుల నడ్డి విరగొట్టి రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా 90% సబ్సిడీ తో రైతులకు పరికరాలు అందించారని. కాని జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకపోగా, రైతులు పండించిన పంటలో 60% మాత్రమే కొనుగోలు చేస్తామని, 1156 రకం వరిని కొనుగోలు చేయబోమని, 17% ఆరుదల వున్న వరిని మాత్రమే కొనుగోలు చేస్తామనడం దారుణమని, రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించి, పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దుద్దుకూరు ఉప సర్పంచ్ కొలుకులూరి రవికుమార్ పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పథకానికి 51 పాఠశాలలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకానికి ఉమ్మడి జిల్లా నుంచి 51 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఇందులో ఏలూరు జిల్లా నుంచి 27, పశ్చిమగోదావరి జిల్లా నుంచి 24 ఉన్నాయి. సమగ్ర శిక్షలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేంద్ర దానికి అదనంగా ఈ పథకం కింద మరిన్ని నిధులను వెచ్చించనున్నది. ఇటీవల విడుదలైన తొలి జాబితాలో మండలానికి ఒక పాఠశాల చొప్పున ఎంపికయ్యాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు, గురుకుల, జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఎంపికైన పాఠశాలల్లో నాలుగేళ్ళ పాటు ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఏలూరు జిల్లాలో లక్కవరం, గవరవరం, గూటాల, బుట్టాయగూడెం, బొర్రంపాలెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, తడికలపూడి, రంగాపురం, గుండుగొలను, బొమ్మిడి, అడవినెక్కలం, చిన్నంపేట, కోరుకొల్లు, పల్లెర్లమూడి, అటపాక, కొవ్వలి, కొప్పాక, ఎర్రగుంటపల్లి, మండవల్లి, పెదనిండ్రకొలను, పెదపాడు, ముదినేపల్లి, గణపవరం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు రామశింగవరం ప్రాథమిక పాఠశాల, ముసునూరు ఏపీ రెసిడెన్షియల్ స్పెషల్ బాలికల పాఠశాల, ద్వారకాతిరుమల ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఉన్నాయి.

## జంగారెడ్డిగూడెంలో గ్రామోత్సవం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయంలో మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా శివ పార్వతులకు పల్లకీ సేవ చేసి, గ్రామోత్సవాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త ఈమని శశికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, కార్యదర్శి మాడా రామ్మోహన్రావు, ఉపాధ్యక్షుడు కందులపాటి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా, లలిత సహస్ర పారాయణం జరిగి 41 రోజులు అయిన సందర్భంగా అమ్మవారి గుడిలో అత్యంత వైభవంగా దీపాలంకరణ జరిగింది. దీనికి మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలువలకు నీరు నిలుపుదల చేస్తాం

ఉండి . ఏప్రిల్19. ప్రభాతవార్త : ఈనెల 20వ తేదీ నుండి ఉండి మెయిన్ కాలువకు అనుసంధానంగా ఉన్న పంట కాలువలకు ,పిల్ల కాలువలకు నీరు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ పణిశంకర్ తెలిపారు . ఈనెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ గ్రామాలలో ఉన్న పంచాయతీ చెరువులు నింపుకోవటానికి అవకాశం ఇచ్చామన్నారు. ఉండి మెయిన్ కాల్వ పరిధిలో ఉండి మండల పరిధిలో 11 పంచాయతీలు ,కాళ్ల మండల పరిధిలో 12 పంచాయితీలు ,భీమవరం పరిధిలో ఐదు వంచాయతీలకు ఈ కాలువ నుండి నీటి సరఫరా జరుగుతుందన్నారు . వేసవిలో కాలువల మరమ్మతులు 10 వర్కులు గుర్తించామన్నారు . వాటిని నివేదిక తయారు చేసి ఉ న్నతాధికారులకు నివేదించడం జరిగిందని తెలిపారు . అన్ని గ్రామ పంచాయతీల మంచినీటి చెరువులను నింపుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .

## ఈనెల 23న ప్రవేశ పరీక్ష

గోపాలపురం ఎప్రిల్ 19, (ప్రభాతవార్త) : గోపాలపురం డా. బీఆర్ అంబేత్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి, ఇంటర్మీడియాట్ తరగతులకు ఈ నెల 23వ తేదీన ప్రవేశ పరీక్ష జరగనున్నదని ప్రిన్సిపాల్ టీ. ఉమాదేవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలకు అదేరోజు ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే గోపాలపురం బాలికల గురుకుల పాఠశాలలో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. 5వ తరగతిక ఉ.10 గంటల నుంచి మ.12 గంటల వరకు, ఇంటర్మీడియట్ కు మ.2 గంటల నుంచి సా.4:30 గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉమాదేవి సూచించారు.

## బిజెపి మతోన్మాదంతో పనిచేస్తుంది



కొయ్యలగూడెం, ఏప్రిల్-19, ప్రభాతవార్త: భారతదేశంలో మతన్మాదంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారాన్ని కొనసాగిస్తుందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఐ, సిపిఎం, పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత యాత్రను బుధవారం మంగపతి దేవి పేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకుని పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ అరాచకాలకు అడ్డు లేకుండా పోతుందని అన్నారు. భారత దేశ సంపదను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, భారతదేశ స్థితిగతులను మార్చే విధంగా మోడీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య మానవుడు బతకాలంటే, కష్టతరంగా మారిందని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తుందని తెలిపారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అలసత్వం వహిస్తుందని, దేశ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెడుతున్నారని, మోడీ గద్దె దిగాలని, మోడీని ఇంటికి సాగనంపుతాం అని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇటీవల ప్రమాదానికి గురైన వ్యక్తికి 10000వేలు రూపాయలు ఆర్థిక సహాయం



లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 19... లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన పామర్తి రవి ఇటీవల ప్రమాదనికి గురై ఇంటికి పరిమితమైన పరిస్థితిలో చింతలపూడి నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ధర్మాజీగూడెం ముద్దు బిడ్డ శ్రీ సొంగా రోషన్ కుమార్ రవి గారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాద వివరాలు తెల్సుకుని వారికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోరంపూడి ప్రసాద్ చెరుపుగట్టు రామమోహన్,గజ్జ వెంకటేశ్వర పరస రాజ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా పాతపాటి శ్రీనివాసరాజు



ఉండి. ఏప్రిల్19. ప్రభాతవార్త : రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్గా పాతపాటి శ్రీనివాసరాజు (వాసు )నియామకం అయ్యారు . శ్రీనివాసరాజు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ,మాజీ కార్పొరేషన్ చైర్మన్ పాత పా టిసర్రాజు కుమారుడు . శ్రీనివాసరాజు కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో భీమవరం పట్టణానికి చెందిన పలువురు క్షత్రియ ప్రముఖులు గాదిరాజు సుబ్బరాజు ,శ్రీనివాసరాజును భారీ గజమాలతో ,దుస్సాలువాతో ,పూల బొకేలతో ,బుధవారంశ్రీనివాసరాజు నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కార్పొరేషన్కు తగిన న్యాయం చేస్తానని వెల్లడించారు . కార్పొరేషన్ రుణాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో అందించే విధంగా కృషి చేస్తానన్నారు . తన తండ్రి ,దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ,ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో గాది రాజు సుబ్బరాజు , క్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు .

## మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ ప్రయోజనాలు వినియోగించుకోవాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మిషన్ వాత్సల్య ద్వారా అనాథలను, పాక్షిక అనాథలకు స్పాన్సర్ షిప్ కార్యక్రమం కలుగుతున్న ప్రయోజనాలను వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ జె. రాజేంద్రప్రసాద్ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జంగారెడ్డిగూడెం డివిజన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిషన్ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలపై, బాలల హక్కుల చట్టాలను గురించి వివరించారు. 18 ఏళ్ళ లోపు బాలబాలికలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు. మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ వారి దరఖాస్తులు వాత్సల్య పథకానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ వారి దరఖాస్తులను ఈ నెల 26వ తేది లోగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. కిరణ్కుమార్, సీడీపీవోలు కె. స్వర్ణకుమారి, పి. బ్యూలా, కె. వెంకాయమ్మ, సూపర్వైజర్లు ఎం. మంగతాయారు, కె. లక్ష్మి, విజయలక్ష్మి, సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో చలివేంద్రాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో బుధవారం రెడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్ మనోహర్ జేమ్స్ ఆధ్వర్యంలో మూడు చలివేంద్రాలు ప్రారంభమయ్యాయి. స్థానిక రాముడుకుంటలో వైసీపీ సీనియర్ నాయకుడు గూడపాటి రాధాకృష్ణ, ఎస్కె. రఫీలు, ఆటో నగర్లో 14వ వార్డు కౌన్సిలర్ తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సాగర్బాబులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన రీజనల్ కోఆర్డినేటర్ పాస్టర్ జోసఫ్ చిక్కాలను, రెడీమ్ ఇండియా వారిని అభినందించారు. రీజనల్ కోఆర్డినేటర్ జోసఫ్, రవి, ఎబినేజర్, మోషే, కాపుదాసు జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి వద్ద ప్రియురాలి న్యాయ పోరాటం



మొగల్తూరు ఏప్రిల్ 19 (ప్రభాత వార్త) : నాకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించనని మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధి వెంప గ్రామంలో ప్రియుడు ఇంటిముందు ప్రియురాలు, దళిత నాయకులు కలిసి మౌన పోరాటం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత యువతి యు ధన్య శ్రీ విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొండేటి సాయి అనే వ్యక్తి మోసం చేసి చివరికి ముఖం చాటేసుకున్నాడు అని అన్నారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ మొగల్తూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసుల నుండి ఎటువంటి హామీ రాకపోవడంతో మంగళవారం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టామన్నారు. ఆయన స్పందన లేకపోవడంతో ప్రియుడు కొండేటి సాయి ని అరెస్టు చేసి బాధిత యువతి ధన్యశ్రీ కి న్యాయం జరిగేవరకు పోరాటం ఆపేది లేదు అని దళిత నాయకులు స్పష్టం చేశారు. తమ సామాజిక వర్గానికి చెందిన యువతికి న్యాయం చేయాలని కోరుతూ నాయకులు వెంప శివన్నారాయణపురం లో ప్రియుడి ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెల్సుకున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ మరియు యం.ఆర్.పి.యస్.రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి కిషోర్ మాదిగ హుటాహుటీన వెంపా చేరుకుని బాధితురాలు కు మద్దతు తెలిపి మా దళిత బిడ్డకు అన్యాయం జరిగితే సహించేది లేదని "చలో వేంప" కార్యక్రమం కు పిలుపు నిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ముఖ్యంగా కాపు సంఘ నాయకులు స్పందించి దళిత బిడ్డకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత యువతి విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామపురం పంచాయతీ బాబాయిపల్లికి చెందిన తాను గ్రామంలో వాలంటీర్ విధులు నిర్వహిస్తున్నానన్నారు. అదే సమయంలో అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులానికి చెందిన కొండేటి సాయి అనే యువకుడు తనను ప్రేమిస్తున్నానని, పెళ్ళి కూడా చేసుకుంటానని నమ్మించాడనీ తనకు బెంగుళూరులో మరో ఉద్యోగం రావడంతో వాలంటీర్ ఉద్యోగాన్ని వదిలి వెళ్ళిపోయానని, బెంగుళూరుకు వచ్చి మాయమాటలు చెప్పి ఉద్యోగం మాన్పించాడన్నారు. ఇదే సమయంలో తన వద్ద రూ 3లక్షలు నగదు, రూ1.50లక్షలు విలువ చేసే బంగారు నగలు ఇచ్చానని బాధిత మహిళ తెలిపింది. అయితే ఇటీవల కొండేటి సాయిని పెళ్ళి చేసుకోమని కోరగా నిరాకరించడంతో పాటు తాను అగ్రవర్ణానికి చెందిన వాడినని, మీ తక్కువ కులం వారితో పెళ్ళికి తమ ఇంట్లో ఒప్పు కోరని చెప్పడంతో ఇదే విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు తెలిపానన్నారు. తనకు ఆ యువకునితోనే వివాహం జరిగే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని, న్యాయం జరగకపోతే ప్రియుడి ఇంటి వద్దే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. ఇదే విషయంపై సిఐ సురేష్ బాబును వివరణ కోరగా బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, జిల్లా అధ్యక్షుడు గుండె నోస్ ప.గో.జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి నాగరాజు, హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ పైల వరలక్ష్మి, నర్సాపురం నియోజక వర్గ డివిజన్ అధ్యక్షుడు గాడి రవి, సరెళ్ళ రఘు సంజీవరావు నల్లి సంజీవరావు విల్లూరి రమేష్ నల్లి మిల్లి రత్నరాజు మోజేస్ రాజు నాని, కర్రి బోగయ్య పట్టెం ముత్యాలు సికిలె సంపూర్ణ రాజు,ఏనుగుపల్లి చంద్ర శేకర్, కే.దిలీప్, ఇరుసు మంద నాగేశ్వరావు సురేష్ తెన్నేటి, కారు మంచి జీవరత్నం గుడిపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గాలి నాణ్యతను మెరుగుపరచడానికి ....

**ఒకటి తరువాయి**

తీసుకోవాలన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించే కార్యక్రమంలో భాగంగా నగరంలో ఉన్న ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి వాటిని సిఎన్జి వాహనాలుగా మార్పు చేసేలా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని రవాణా శాఖాధికారులను ఆదేశించారు. సిఎన్జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు, సిఎన్జి ఆటోలు సమకూర్చుకునేందుకు డ్రైవర్లకు వెసులు బాటు కల్పించే దిశగా సంబంధిత అధికారులు పరిశీలన చేయాలన్నారు. జన్మభూమి పార్కులో గ్రీనరీ, వాటర్ ఫౌంటేన్ కు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. అదే విధంగా విజయ డైరీ, మరో ప్రాంతంలో ఫుడ్ పార్క్ పనులను సోమవారం లోపు ప్రారంభించాలన్నారు. బుద్దాపార్క్ లో ఫౌంటేన్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలన్నారు.

**-నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడవేస్తే భారీ పెనాల్టీ**

ఏలూరు నగరంలో ముఖ్యంగా తమ్మిలేరు, తంగెళ్లమూడి, ఏలూరు రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గోదావరి కాలువగట్లపై ఇష్టానుసారం నిర్మాణ వ్యర్థాలు పడవేసే వారిని గుర్తించి భారీగా పెనాల్టీ విధించడంతో పాటు సంబంధిత వాహనాలు సీజ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించేందుకు సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. వారానికి ఒకసారి సంబంధిత సిసి కెమేరాలో నమోదైన చిత్రాలను రవాణా, పోలీసు శాఖ అధికారులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కాలుష్యనియంత్రణ మండలి ఇఇ కె. వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, డిఎస్పీ పైడేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ దుర్గాప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి. ఏసుదాసు, డిటిసి కె.శ్రీహరి, డిఎఫ్ఓ యం. హిమశైలజ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, నెడ్ క్యాప్ డియం డివి ప్రసాద్, పలువురు ఎన్ హెచ్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ పై మరింత దృష్టి సారించాలి : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అమలులో మెడికల్ ఆఫీసర్లు బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరం నుండి విద్య, వైద్య మరియు ఐసిడిఎస్ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లాలోని మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ మెడికల్ ఆఫీసర్లు ఎన్సిడి కేసులను కచ్చితంగా నిర్ధారించాలని, తదుపరి పర్యటనలో వారిని మళ్లీ పరీక్షించాలని తెలిపారు. అలాగే ఎఎన్సి, పిఎన్సి కేసులను కూడా పరీక్షించాలని తెలిపారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఎఫ్ఆర్ఎస్ ద్వారా మెడికల్ ఆఫీసర్లు మరియు వారి సిబ్బంది రోజూ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. పిఎమ్ఎస్ఎమ్ఎ యాప్ ద్వారా గర్భిణీలకు ప్రతి నెల 9వ తారీఖున స్క్రీనింగ్ చేయాలన్నారు. ప్రతి పిహెచ్ సి లో గర్భిణీలకు ప్రత్యేక రిజిస్టర్ పెట్టాలన్నారు. అలాగే బర్త్ ప్లాన్నింగ్ రిజిస్టర్ కూడా పెట్టాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో గుర్తించిన క్రిటికల్ కేసులను మానిటర్ చేయాలన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించి 5 ఎళ్లలోపు చిన్నారులు, కిషోరు బాలికలు, గర్భిణీలలో రక్తహీనత, పోషకాహార లోపం అధికమించే విధంగా దృష్టిసారించాలన్నారు. రక్తహీనత, పోషకాహార లోపం అధికమించడానికి అవగాహన సదస్సులు నిర్వహించి బాలికలకు, గర్భిణీలకు మరియు చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భిణులకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా సంపూర్ణపోషక ఆహారాన్ని అందించాలన్నారు. వీటికి సంబంధించిన అంశాలపై సిడిపిఓలు, మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేసి రక్తహీనత లేకుండా చూడాలన్నారు. రక్తహీనత కేసులు తగ్గించకపోతే పుట్టబోయేబిడ్డ, తల్లి మరణాల శాతం పెరుగుతుందని దీనిని అధికమించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెంచేందుకు విద్యాశాఖ అధికారులు డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించి తిరిగి బడికి పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఎంహెచ్ఓ డా. డి.ఆశ, డివిఇఓ ప్రభాకరరావు, డిసిహెచ్ఎస్ డా.ఎ.మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి నుంచి దేశాన్ని రక్షిద్దాం

ఆగిరిపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మతతత్వ బిజెపి పార్టీ నుండి దేశాన్ని రక్షించుదామని , బిజెపి వ్యతిరేక విధానాలపై సిపిఐ సిపిఎం ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు బుధవారం సాయంత్రం ఆగిరిపల్లి సెంటర్లో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పి జమలయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా జీవితాలతో చెలగాటమాడుతూ నిత్యవసర సరుకులు ధరలు పెంచుతున్నాయని, ప్రజాధనాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరిచి మోడీని మోడీ మద్దతు ప్రభుత్వాలను గద్దె దించడానికి కంకణం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి వెంకటేశ్వర్రావు,



సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చాట్ల పుల్లారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి రాజు సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, ముత్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై కళాశాలలో జాతీయ సదస్సు

ఆగిరిపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ఒకరోజు జాతీయ సదస్సును బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆరు మాధవి మాట్లాడుతూ స్త్రీలలో ఉన్న అనుకోవా ఓర్పు పాటు నాయకత్వ లక్షణాలు స్కిల్ లైఫ్ పెంపొందిస్తే వారి భవిష్యత్తు ఎంతో ఉద్యోగంగా ఉంటుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి నాగ భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని దానికి సంబంధించిన నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇటువంటి సదస్సుల ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి సాంబశివరావు సునీత విజయకృష్ణ రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి శ్రీలత తదితరులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## తిరుపతిపురంలో జగనన్న మా నమ్మకం విజయవంతం

అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి మండలం తిరుపతిపురం గ్రామం లో జగనన్న మా నమ్మకం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి మండలంలో ఆదర్శంగా నిలిచినట్లు అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు అన్నారు .గ్రామంలో సచివాలయ కన్వీనర్లు , గృహ సారధులు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపిపి మక్కా మాట్లాడుతూ గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినందుకు ఆనందాన్ని వెలుబుచ్చారన్నారు .గ్రామం లో వంతెన రోడ్డు , ప్రహరీగోడ నిర్మించేందుకు మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అదికారులను పంపారన్నారు .అంచనాలు తయారైన వెంటనే పనులు చేపడతారన్నారు .గ్రామ శివారు శివపురం గృహ సారధులు కూడా పాల్గొన్నారు .వైసీపీ నాయకుడు పంపన బుజ్జి తదితరనాయకులు పాల్గొన్నారు .



## ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

తణుకు – ప్రభాత వార్త :జిల్లా కలెక్టర్ ప్రశాంతి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఉమా మహేశ్వరరావు వేల్పూరు పిహెచ్ సీ పరిధిలో గల మహా లక్ష్మి చెరువు గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు . అక్కడ వున్న రోగులను పలు వివరాలు అడిగి తెలుసుకుని, ప్రజలతో వైద్య సేవలు,ఎఫ్ పి సి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వివరించారు . ప్రజలు అందరూ ఈ కార్యక్రమం ను ఉపయోగించుకుని ముందు జాగ్రత్త లు కోసం కుటుంబ సభ్యులకు అవసరం అయిన ముందస్తు పరీక్ష లు చేయించుకుని కుటుంబ సభ్యుల వైద్య చరిత్ర ను ఆన్లైన్ లో డేటా పొందుపరిచి భవిష్యత్ అవసరాలకు తగు జాగ్రత్తలు తీసుకుంటే భావి తరాలకు ఆరోగ్యం పట్ల ఇప్పటి నుంచే అవగాహన కల్పించే దిశ గా ప్రజలు సహకరించాలని తెలిపారు.. ఈ విధంగా గ్రామ నాయకులు వైద్యాధికారులు,సిహెచ్ ఓ లు , ఏ ఎన్ ఎం లు, ఆశాలు ప్రజలని చైతన్య పరచి ప్రజలకి అవగాహన కల్పించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పిఎన్ డి ప్రసాద్ , వైద్యాధికారి డాక్టర్ టిఎల్ ఎస్ హరిణి , కేఎం ఈ కిషోర్ , శివ ప్రసాద్ పాల్గొన్నారు.

### తూర్పు విప్పర్రు సంఘటనపై డిఎస్పీ సమావేశం

.ఇరగవరం – ప్రభాత వార్త :ఇరగవరం మండలం ఇరగవరం తహసీల్దార్ కార్యాలయంలో తూర్పువిప్పార్రు లో జరిగిన అంబేద్కర్ ఫ్లెక్సీ చించివేత వివాదంపై నరసాపురం డి.ఎస్.పి రవి మనోహరాచారి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామంలో ఇరువర్గాల నుండి పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. వారి సూచనల మేరకు అంబేద్కర్ విగ్రహాన్ని హై స్కూల్ ప్రాంగణంలో పెట్టారు. గ్రామంలో పోలీస్ పహార ఏర్పాటు చేశారు. మరికొన్ని రోజులు కొనసాగుతుందని తెలిపారు. పరామర్శలు పేరుతో గ్రామంలోకి ఎవరైనా వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే సంబంధిత డేట్లో మరల తొలగించాలి తేదీలలో తిరిగి తొలగించాలని అన్నారు. ఫ్లెక్సీలు పై రెచ్చగొట్టే వివాదాస్పద వ్యాఖ్యలు పెట్టకూడదని, ఫ్లెక్సీ చించిన వాళ్ళని అదుపులోకి తీసుకొని ఇరు వర్గాల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వివాదంలో మీడియా, అధికారులు సేకరించారని అభినందించారు.సమావేశంలో తణుకు రురల్ సిఐ సీహెచ్ ఆంజనేయులు , ఎంపిడిఓ పి .శ్రీనివాసరావు , ఇరగవరం ఎస్ ఐ చంద్రశేఖర్ , తాసిల్దార్ డి .మాలతి పాల్గొన్నారు .

### అత్తిలి అన్న కాంటీన్ 218 వ రోజు అన్నదానం


అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ 218వ రోజు అత్తిలి కు చెందిన ఆర్ ఎం పి డాక్టర్ వాసు, కిరణ్మయి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. పోలిశెట్టి రంగారావు,వగ్రి శ్రీను,కొత్తపల్లి శేషగిరి, బోడపాటి సూర్యచంద్రరావు,బలుసు వెంకటేశ్వరరావు,గొనగాల సూర్యారాజు,కందుల చైతన్య,,కాసా వీరభద్రుడు, బోడపాటి నరేంద్ర, చిట్టాల పార్వతి,దాసరి నాగరాజు,కొరిపల్లి సురేష్,కడిమి యోహాను, మరపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల పరిస్థితి మారాలంటే పవన్ రావాలి



గణపవరం ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని రంగాలు అధోగతి పాలయ్యాయని ముఖ్యంగా రైతాంగం మరింత ఇబ్బంది గురవుతున్నారని ఈ పరిస్థితి మారాలంటే పవన్ కళ్యాణ్ రావాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు గణపవరం మండలం ముగ్గళ్ల గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆక్వా వరి రైతులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు పంచాయితీలలో అభివృద్ధి లేక జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉందన్నారు కనీసం మంచినీరు వ్యవస్థ కూడా సక్రమంగా అందించలేని స్థితిలో గ్రామపంచాయతీ లు ఉన్నాయి సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిజాయితీపరుడు పవన్ కళ్యాణ్కు మద్దతు ఇచ్చి ముఖ్యమంత్రిగా చేస్తే గ్రామీణ ప్రాంతాలతో పాటు రైతన్నలు అభివృద్ధి చెంది అందరికీ ఉపాధి దొరుకుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంగా రఘు, తానేటి జోగేశ్వరరావు, ఎస్ అయ్యప్ప, పి శ్రీనివాసరావు ,కొండబాబు ,రేపాక కేశవ నాయుడు, ప్రభాకర్ రావు, బోరాల నారాయణ, దేవరపు లక్ష్మీ , గ్రామ అధ్యక్షుడు తిప్పిరి శెట్టి గోపాల్, చినిమిల్లి నరేష్,కాకర్లరాజేష్, మణికుమార్,పంజా గణేష్,కాకర్ల విజయ్, సిహెచ్ వరప్రసాద్ ,వీర్ల బాబి, దేవరపు చిన్ని,కే సుబ్బయ్య జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## గీతా సారము శాంతికి మార్గం



పెనుమంట్ర, ఏప్రిల్-19, ప్రభాతవార్త: మిత్రమా! ఎందుకు బాధపడుతున్నావ్ ! అయింది ఏదో అయింది – పోయింది ఏదో పోయింది ఈ లోకానికి వచ్చేటప్పుడు ఒట్టి చేతులతో వచ్చావు ! పోయేటప్పుడు లగేజ్ తో పోవాలి అనుకుంటున్నావు ! అందుకే నీకు ఈ ఆరాటం ఆ శాంతి. నీవు ఏమి పోగొట్టుకున్నావని విచారిస్తున్నావ్? నీవేమి తెచ్చావని నీవు పోగొట్టుకుంటావ్? నువ్వు ఏమి సృష్టించావని నీకు నష్టం వచ్చింది? నీవు ఏదైతే పొందావు అది ఇక్కడ నుండే పొందావు ఏదైతే ఇచ్చావు – ఇక్కడిదే ఇచ్చావు . ఈనాడు నీవు సొంతం అనుకున్నదంతా నిన్న ఇంకొకరి సొంతం కాదా ? రేపు మరియొకరి సొంతం కాగలదు. కావున జరిగేదేదో జరగక మానదు. అనవసరంగా ఆందోళన పడకు. ఆందోళన అనారోగ్యానికి మూలం. ప్రయత్న లోపం లేకుండా ప్రయత్నం చెయ్యి , ఫలితం ఏదైనా దైవ ప్రసాదంగా స్వీకరించు. కారు లేదని చింతించవద్దు-కాలు ఉన్నందుకు సంతోషించు. కోట్లు లేవని చింతించ వద్దు కూటికి ఉంది కదా ! సంతోషించు. కాలులో ముళ్ళు గుచ్చుకుందని బాధపడకు కంటిలో గుచ్చుకో నందుకు సంతోషించు. కాలం విలువైనది-రేపు అను దానికి రూపులేదు. మంచి పనులు వాయిదా వేయకు. అసూయ రూపుమాపు – అహంకారాన్ని అనగదొక్కు. హింసను విడనాడు-అహింసను పాటించు. కోపాన్ని దరిజేర్చకు- ఆవేశంతో ఆలోచించకు. ఉపకారం చేయకపోయినా పరవాలేదు అపకారం మాత్రం తలపెట్టకు. దేవుని పూజించు – సమస్త కోటి జీవరాశులను ప్రేమించి ఆదరించు సహకరించు. తద్వారా భగవంతుని అనుగ్రహం ఆశీర్వాదం శాంతి నీ వెంట – ఇంట ఉండగలవు ఓం శాంతి శాంతి శాంతిః

## రంజాన్ కానుకలు అందచేసిన మంత్రి కారుమూరి

.తణుకు – ప్రభాత వార్త : రంజాన్ మాసంలో నియమ నిష్టలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మంత్రి కెంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రంజాన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా తణుకు నియోజకవర్గం ప్రజలందరకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరుల కుటుంబాలు అందరూ రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకునేందుకు ఈ రంజాన్ కానుకను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. రంజాన్ పండుగ అందరి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని మంత్రి అన్నారు. పవిత్రమైన రంజాన్ నెల పురస్కరించుకొని రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంగెన సూర్య, చిట్టూరి వెంకట సుబ్బారావు , మెహర్ అన్సారీ ఇమామ్ లు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్ లెవెల్ బ్రీడింగ్ సోర్సెస్ ను పరిశీలించన మలేరియా అధికారి

ఇరగవరం – ప్రభాత వార్త :ఇరగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోటేరు గ్రామంలో రాండమ్ పద్ధతి లో గ్రౌండ్ లెవెల్ బ్రీడింగ్ సోర్సెస్ ను సబ్ యూనిట్ ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పి. హెచ్.సి. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీరామరాజు తో కలిసిపరిశీలించారు. ఈసందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ దోమకాటు వ్యాధుల బర్డెన్ తగ్గాలంటే బ్రీడింగ్ సోర్సెస్ తగ్గాలని,అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నీరు నిలబడడానికి అవకాశం ఉన్న నిరుపయోగ సామాగ్రిని ఎప్పటికప్పుడు తొలగించుకు కోవాలని కోరారు. అనంతరం వై.యస్.ఆర్. క్లినిక్ ను విజిట్ చేసి,ఓ.పి.కి వస్తున్న ఫీవర్ కేసుల డేటాను అడిగి తెలుసుకుని,మార్గ దర్శక సూచనలు చేశారు,ఇదే సందర్భంలో గ్రామ సర్పంచ్ జుత్తిగ గాయత్రిదేవి, గ్రామ సచివాలయం కార్యదర్శి గణేష్ కుమార్ తో రానున్న వెక్టార్ బోర్న్ డిసీజెస్,ముందస్తు వ్యూహం గూర్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యదర్శి డి.పద్మకుమరి,గ్రామ సామాజిక ఆరోగ్య అధికారి కె.ఇంద్రాణి, హెల్త్ అసిస్టెంట్ ఎ.అప్పారావు,ఆశా కార్యకర్త వి.చంద్రకళ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

.తణుకు' ప్రభాత వార్త: ధాన్యం కొనుగోలులో రైతులకు ఏటువంటి ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. తణుకు మండలం వేల్పూరు రైతు భరోసా కేంద్రం 4 లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో గొనె సంచులు అందజేయాలని సూచించారు. రైతులు ఆర్బికేకు ధాన్యాన్ని తీసుకొచ్చేముందు తెలియజేసి ఆర్బికే సిబ్బంది ఇచ్చిన సమయం ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టరు సూచించారు. రైతులకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు , గన్ని బ్యాగులకు చార్జీలు , హమాలీల చార్జీలు చెల్లించడం జరుగుతుందని,ఒకవేళ వాటిని రైతులే ఏర్పరచుకుంటే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఆర్బికేలో ఉన్న రైతులతో ధాన్యం కొనుగోలు పై రైతుల అభిప్రా యాలను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అడిగి తెలుసుకున్నారు. జిల్లా పౌరసరఫరాల మేనేజరు టి. శివరామ ప్రసాద్ , జిల్లా పౌరసరఫరాల అధికారిని ఎన్ . సరోజ ,ఏడిఏ ఎంవి రమేష్ , ఏ వో కె.కుసుమ , తణుకు తహశీల్దారు పి ఎన్ డి ప్రసాద్, ఆర్ బి కే సిబ్బంది , రైతులు పాల్గొన్నారు .

## పెనుగొండ మార్కెట్లోకి పచ్చడి మామిడికాయలు ..

పెనుగొండ ఏప్రిల్ 19 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ గ్రామంలో ప్రతి బుధవారం భారీ స్థాయిలో సంత నిర్వహించడం జరుగుతుంది. బుధవారం సంతకి పచ్చడి మామిడికాయలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన వ్యాపారస్తులు . మామిడికాయలు రకాలు బట్టి కాయకు రేటుచెబుతున్నారువ్యాపారులు. ప్రజలకు అందుబాటులోనే పచ్చడి పట్టుకునే విధంగా పచ్చడి కాయలురేట్లు ఉన్నాయనివ్యాపారులుతెలియజేస్తున్నారు. నేడు మార్కెట్లో పలు ప్రాంతాల నుండి పచ్చడి మామిడికాయ దుకాణాలు వెలిశాయి. ఎండలు విపరీతంగా ఉండడంతో సంతకి ప్రజలు రాక తగ్గిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం నాలుగు



గంటల నుంచివ్యాపారం కొనసాగుతుందని వ్యాపారస్తులు తెలియజేశారు..

## బిసీల ఆదర్శప్రాయులు గౌతు లచ్చన్న- ఎమ్మెల్సీ జయమంగళ

మండవల్లి ఏప్రిల్ 19 (ప్రభాతవార్త): బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయులు గౌతు లచ్చన్న అని ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండవల్లి ప్రధాన సెంటర్లో వున్న స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహానికి 17వ వర్ధంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకున్న వ్యక్తి లచ్చన్న అని కొనియాడారు. బీసీలలో ఎవరికైనా సమస్య వస్తే పట్టించుకోవడంలేదని బీసీలంతా ఐక్యత చాటుకోవాలని పేర్కొన్నారు. గౌడ సంఘ నాయకులు బొర్రా చలమయ్య మాట్లాడుతూ ఇచ్చాపురం నుండి తడ వరకు 2400 కిలోమీటర్లు మేర జమీందారీ వ్యవస్థల రద్దు కోసం సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. ఐదుసార్లు శాసనసభ్యుడిగా,



ఒకసారి శాసనమండలి సభ్యుడిగా సుదీర్ఘకాలం చట్టసభల్లో ప్రజా గొంతుకై ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు.బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు, తదితర నేతలు పాల్గొన్నారు.

## రూ.75 కోట్లతో అభివృద్ధి పనులు



నరసాపురం – ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గంలో చేపట్టే ఆర్ & బి పనులపై రాష్ట్రప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం సమీక్ష నిర్వహించారు. రూ. 75 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిధులు మంజూరై చాలాకాలమైనా ఇంతవరకు పనులుచేపట్టకపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. రహదారుల అభివృద్ధికి అధికారులు కూడా కృషిచేయాలని ఈ విషయంలో జాప్యాన్ని సహించేదిలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులను ఖర్చుచేయకుండా కాలయాపన చేయడం వల్ల ప్రజల సమస్యలు తీరకపోగా ప్రభుత్వానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. వివిధ రహదారుల పురోగతిపై ఆయన ప్రశ్నించారు. ఆర్& బి ఎస్.ఇ. జె.వి. భాస్కరరావు, డి.ఇ. జివిఎస్ కిరణ్ కుమార్, ఎ.ఇ. నిక్కీక్రీజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు నైపుణ్యత అవసరం

నరసాపురం – ప్రభాతవార్త : స్థానిక వైఎన్ కళాశాల కామర్స్ మరియు మేనేజ్మెంట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ రాహుల్జైల్ పాల్గొని విద్యార్ధులకు అవసరమయ్యే ఐదు రకాల నైపుణ్యాలపై మాట్లాడారు. సాంకేతికపరమైన నైపుణ్యతను పెంపొందించుకోవాలని అది లేనప్పుడు అనుకున్న లక్ష్యాన్ని విజయాలను సాధించలేరన్నారు. ప్రతి విద్యార్థి భయాన్ని వీడి అనుకున్నది సాధించాలన్నారు. అత్యధికంగా స్నేహాన్ని కలిగివుండాలన్నారు. తద్వారా మంచి సంబందాలు పెరుగుతాయని అవసరమైనప్పుడు వారు చేయూతగా నిలుస్తారని మనం ఇతర్లుకు చేయూత ఇవ్వడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. మంచి వైఖరి ప్రవర్తన స్వభావం విద్యార్థి కలిగివుండాలన్నారు. ప్రిన్సిపాల్ ఎపివి అప్పారావు, మేనేజ్మెంట్ కోర్సుల డైరక్టర్ ఆర్ పార్ధసారథి, అకడమిక్ డీన్ జి.రామకృష్ణ తదితరులు మాట్లాడారు.





## గౌతు లచ్చన్న మార్గం అనుసరణీయం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఎక్కడో మారుమూల ప్రాంతం శ్రీకాకుళం జిల్లాలో జన్మించి స్వాతంత్ర్య సమరయోధుడిగా స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొన్న నాయకుడు గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. బీసీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జంగారెడ్డిగూడెంలో గౌతు లచ్చన్న 17వ వర్ధంతి నిర్వహించారురీ సందర్భంగా శ్యామ్చంద్రశేషు మాట్లాడుతూ బలహీనవర్గాల నాయకుడిగా రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలు సాగించారని కొనియాడారు. బీసీ నాయకులు తూటికుంట దుర్గారావు, చిట్రోజు తాతాజీ, రాజాన పండు, రాష్ట్ర బీసీ సెల్ టీడీపీ కార్యదర్శి చిట్టిబోయిన రామలిస్త్రంగేశ్వరరావు, కౌన్సిలర్లు చిటికెల అచ్యుత రామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు ఎల్ఆర్.కృష్ణబాబు, ఆర్జెఎస్ఎస్.వెంకటేశ్వరరావు, తూటికుంట రాము, సుంకర లక్ష్మణరావు, బూసా సత్యనారాయణరెడ్డి, మిడతా పెంటయ్య గౌడ్ (ఎంపీ), చల్లారి సుబ్బారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నవాళులర్పించారు.

# పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే లక్షల ఆదాయం..



చదువు, ఆన్‌లైన్ క్లాసులంటూ ఈ కాలపు పిల్లలు గంటల కొద్దీ మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌పతో గడుపుతున్నారు. దీనివల్ల విజ్ఞానం మాటేమో గానీ.. చిన్నతనంలోనే వారు కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. తన చుట్టూ ఉన్న చాలామంది పిల్లల్లో ఈ సమస్యల్ని గుర్తించింది. హైదరాబాద్‌కు చెందిన రితికా అగర్వాల్. పిల్లల స్క్రీన్ టైమ్‌ను తగ్గించడంతో పాటు వారికి విజ్ఞానాన్ని అందించే బోర్డ్ గేమ్స్ తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఈ ఆలోచనతోనే చిన్నతనంలో తానెంతో ఇష్టంగా ఆడిన ఈ ఆటల్నే తన వ్యాపార సూత్రంగా మలచుకున్న ఆమె. ఓ వైపు పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతూనే, మరోవైపు లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. ఇలా తనదైన సృజనాత్మకతతో దూసుకుపోతున్న రితిక.. తన వ్యాపారం గూర్చి తెలుసుకుందాం.

మాది హైదరాబాద్ అంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ విభాగాల్లో ఎంబిఎ పూర్తిచేశా. చిన్నప్పట్నుంచీ గణితం నాకిష్టమైన సబ్జెక్టు. అలాగే బోర్డ్‌గేమ్స్ బాగా ఆడేదాన్ని. ఒక్కోసారి మా కజిన్స్‌తో కలిసి ఏకదాటిగా నాలుగు రోజుల పాటు బోర్డ్ గేమ్స్ ఆడిన సందర్భాలూ ఉన్నాయి. ఈ ఆటలంటే నాకు అంత మక్కువ మరి! ఇక ఎంబిఎ చదువుతున్నప్పుడూ 'గేమ్ స్పేస్' పేరుతో బోర్డ్ గేమ్స్ అంశంపైనే లైవ్ ప్రాజెక్ట్ చేశా. దీనివల్ల ఇటు బోర్డ్ గేమ్స్, అటు బిజినెస్.. రెండింటిపైన పట్టు పెరిగింది.

**మా పిల్లల కోసం చేసిన ఆలోచన...** ఇక పెళ్లై, పిల్లలు పుట్టాక.. నా ఇద్దరు కొడుకుల కోసం బోర్డ్ గేమ్స్ తయారుచేయాలనుకున్నా. అయితే అవి కేవలం వాళ్ల తెలివితేటల్ని పెంచడమే కాదు.. ఆ జ్ఞానాన్ని తమ చుట్టూ జరిగే విషయమాలను ప్రయోగాత్మకంగా అన్వయించి అర్థం చేసుకునే సామర్థ్యాన్నీ ఈ ఆటలతో అందించాలనుకున్నా. ఈ క్రమంలోనే మార్కెట్లో ఇప్పటివరకు ఉన్న బోర్డ్ గేమ్స్‌పనై ఓ చిన్నపాటి అధ్యయనం చేశా. చిన్నారుల తెలివితేటల్ని పెంచుతూనే, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే బోర్డ్ గేమ్స్ చాలా అరుదుగా ఉన్నాయన్న విషయం అర్థమైంది. దీనికి తోడు ఈ కాలపు పిల్లల్లో చాలామంది చదువు, ఆన్‌లైన్ తరగతులు పేరుతో గంటల తీరబడి మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌కే పరిమితమవుతున్నారు. దీంతో వారిలో కంటి సమస్యలు మానసిక ఒత్తిళ్లు తలెత్తుతున్నాయి. కాబట్టి బోర్డ్ గేమ్స్‌తో ఇలాంటి గ్యాడ్జెట్స్ నుంచీ వారి మనసు మళ్లించ వచ్చుని పించింది. ఈ ఆలోచనలే 2020లో యుకా ఛాంప్స్ అనే బోర్డ్ గేమ్స్ తయారీ సంస్థకు ఊపిరి పోశాయి. నా ఇద్దరు కొడుకులు యువాన్, కయాన్ పేర్ల మీదుగా ఈ సంస్థకు పేరు పెట్టా.

**'ఛాంపియన్‌ని వెలికితీసేందుకు...** ప్రతి చిన్నారిలో తమకే తెలియని విజేత దాగుంటారు. ఆ ఛాంపియన్‌ని వెలికితీసి వారిలో ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంచడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో పిల్లల మెదడుకు పదనుపెట్టేలా. వారిలో నిగూఢమైన తెలివితేటల్ని వెలికితీసేలా వినూత్నమైన బోర్డ్ గేమ్స్ రూపొందిస్తున్నా. వీటితో వారిని మరింత ప్రతిభావంతుల్నిచేసి, వారి భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఇందులో భాగంగానే ఏళ్ల కొద్దీ పరిశోధన చేసి, వినూత్న పద్ధతుల్ని క్రోడీకరించి ఇప్పటివరకు సుమారు ఆరు బోర్డ్ గేమ్స్ రూపొందించా. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే 'గ్రీన్‌డే' మెదడుకు పదను పెడుతూ.. గణిత నైపుణ్యాల్ని పెంచే మారథాన్, గడియారం గురించి మరింత లోతుగా నేర్పే టిక్ టాక్ టిక్, సరదాగా ఆడే 'దూ యూ సీ మీ?' వంటి ఆటలు అందులో కిన్ని ఆరేళ్ల పైబడిన చిన్నారులు ఎవరైనా మా బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. ఒంటరిగానే కాదు. జంటలుగా నలుగురూ ఒకేసారి ఆడేలా ఈ గేమ్స్‌ని రూపొందించాం.

**సరదాగా.. సులభంగా...** ఆడే కొద్దీ ఆసక్తిని పెంచుతూ ఎంతో సరదాగా, సులభంగా ఆడేందుకు వీలుగా ఉండడంతో మా బోర్డ్ గేమ్స్ ఎక్కువ మంది పిల్లల్ని ఆకట్టుకుంటున్నాయి. అలాగే మా బోర్డ్ గేమ్స్‌లో ప్రతిదీ దేనికదే ప్రత్యేకం. ఈ ప్రత్యేకతల్ని అర్థం చేసుకోవడానికి వీలుగా. ప్రతి గేమ్‌ను వివరించే వీడియోకు ఓ క్యూ ఆర్ కోడ్‌ను జతచేశాం. అంతేకాదు.. మేము వివిధ బోర్డ్ గేమ్ ఈవెంట్‌లనూ నిర్వహిస్తుంటాం. ఇందులో భాగంగా పిల్లలతో పాటు పెద్దలూ ఈ బోర్డ్ గేమ్స్ ఆడచ్చు. తద్వారా వాటిలోని ప్రత్యేకతల్ని ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు.

**మరో 50.. మా టార్గెట్...** తొలుత మా ఉత్పత్తుల్ని 30కి పైగా ప్రముఖ ఈ-కామర్స్ వేదికపై విక్రయించడం మొదలుపెట్టాం. ఇక ఐఎస్ఐ గుర్తింపు పొందాక ఆఫ్‌లైన్ మార్కెట్లోకీ అడుగుపెట్టాం. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు దేశవ్యాప్తంగా 300లకు పైగా రిటైల్ స్టోర్స్‌లోనూ మా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇటీవలే అమెరికా వంటి దేశాలకూ ఎగుమతి చేయడం ప్రారంభించాం. పలు కార్పొరేట్ పాటశాలలూ మా బోర్డ్ గేమ్స్‌ను ఉపయోగించి వారి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతున్నాయి. ❑



# భయం వదిలితేనే..

భర్త, పిల్లలు వారి బాగోగులు ఇలా అన్నింటి కోసం ఎన్నో త్యాగాలు చేస్తాం. కష్టపడి చదివిన డిగ్రీలు, పిజీలు కూడా పక్కకు పెట్టి ఇంటికే పరిమితమయ్యే వారూ ఉన్నారు. వృత్తి జీవితంలో ముందుకు సాగాలని, తమకంటూ సొంత గుర్తింపు సంపాదించుకుందామనుకున్నా అక్కడే ఆగిపోతుంటారు. ఆ పరిస్థితిని అధిగమించి లక్ష్యాన్ని సాధించాలంటే..

**కచ్చితంగా ఉంటే..** పిల్లలు పుట్టిన తర్వాత ఉద్యోగ ప్రయత్నం చేయాలంటే కొందరు ఆలోచిస్తారు. ఇందుకు కారణం. మార్కెట్ డిమాండ్‌కి తగ్గ నైపుణ్యాలు లేవనే భయం కాస్త సమయం కేటాయించుకుని వాటిని నేర్చుకోగలిగితే అవకాశాలు ఎదురువస్తాయి.

పనులు పంచాలి.. ఇంట్లో అన్ని పనులూ మీరే చేయాలన్న తపన వద్దు. ఆ బాధ్యతల్ని ఇతర కుటుంబసభ్యులకూ పంచాలి. ఏ పని ఎవరు ఎప్పుడు చేయాలో వివరంగా చెప్పగలగాలి. అప్పుడే ఒత్తిడి లేకుండా ఉండగలం. మనకంటూ కొంత సమయాన్నీ మిగుల్చుకోగలం.

**స్నేహితులతో బయటకువెళ్లి...** అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లండి. ఏ విషయం గురించైనా సలహా కావాలంటే సంకోచించొద్దు. మనలాంటి ఆలోచనలతో సరిపోలే వ్యక్తులతో తరచూ మాట్లాడుతూ ఉండండి. ఏవైనా మహిళలకు సంబంధించిన గ్రూపుల్లోనూ చేరండి. ఇవన్నీ మనకు కొత్త సమాచారం తెలుసుకునేందుకు ఉపయోగపడతాయి. ❑

# కొవ్వొత్తులతో హాయిగా నిద్ర..



పరిమళాల కొవ్వొత్తులు చీకట్లని తొలగించడమే కాదు. మానసిక ఆరోగ్యాన్ని చేకూర్చి ప్రశాంతతనూ అందిస్తాయి. వీటిలో ఉండే కొన్ని రకాల పరిమళాలు మెదడులోని లింబిక్ వ్యవస్థను ప్రేరేపించి సెరటోనిన్, డోపమిన్ వంటి హ్యాపీ హార్మోనుల్ని విడుదల చేస్తాయి. ఇవి మనసు ఉల్లాసంగా ఉంచేందుకు దోహదం చేస్తాయి. ముఖ్యంగా లావెండర్, లెమన్, వెనిల్లా వంటి పరిమళాలు కుంగుబాటుని తగ్గిస్తాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

**ఒత్తిడి తగ్గిస్తాయి...** ఒత్తిడి, ఆందోళనల నుంచి మనసుకి ఉపశమనాన్నిస్తాయి. మల్లె పరిమళం నరాలకు సాంత్వన కలిగించి రక్తపోటు, గుండె వేగాన్ని తగ్గిస్తుంది. ఆశారీరక శ్రమతోనో, మానసిక ఆలోచనలతోనో ఒత్తిడిగా అనిపించినప్పుడు కాసేపు ఈ అరోమాను పీల్చుకుంటేసరి.. ఎంతో హాయిగా ఉంటుంది. యూకలిప్టస్, పెప్పర్‌మింట్, చందన పరిమళాలిచ్చే కొవ్వొత్తులు ఈ విషయంలో మంచి ఫలితాలను ఇస్తాయి.

**నిద్రలేమి దూరం...** మానసిక ఆరోగ్యం బాగుండాలంటే మంచి నిద్ర తప్పనిసరి. ఇప్పుడు చాలా మందికి ఇది ఒక కల. ఈ ఇబ్బంది ఉన్నప్పుడు నిద్రపోయే ముందు గదిలో పరిమళాల కొవ్వొత్తిని వెలిగించి చూడండి. హాయిగా నిద్రలోకి జారుకుంటారు. ❑

# అందమైన పూసల నెక్లెస్‌లు







ఇప్పుడెక్కడ చూసినా 'గుత్తుపూసల'దే హవా! నెక్లెస్‌లు, హారాల్లో మెరిపించిన ఈ ట్రెండ్ నల్లపూలసతోనూ జోడీ కట్టేసిందిలా..









## చెలి చిట్కా

సన్నగా తరిగిన క్యాలీఫ్లవర్, క్యారెట్ ముక్కల్ని ఉప్పు కలిపిన నిమ్మరసంలో నాన బెట్టండి. కావాలనుకున్నప్పుడు పెరు గన్నంతో పాటు తినచ్చు.

## తామర కాడలతో పకోడీలు!



వాతావరణం కాస్త చల్లబడిందంటే చాలు. వెంటనే ఆలూనో, మిర్చీనో, సెనగపిండిలో ముంచి బజ్జీల్లో, పకోడీలో వేస్తాం, ఉత్తరాదిన మాత్రం ఇలాంటి సందర్భాల్లో వేయించిన కమల్‌కక్‌డీని ఇష్టంగా తింటారు. అదేంటి అనుకుంటున్నారా? తామరపూల కాడలు ఉంటాయిగా.. అవే ఈ కమల్‌కక్‌డీలు. వీటిని సన్నని స్లైసుల్లా తరిగి చిప్స్‌లా వేయించుకుంటారు. లేదంటే సెనగపిండిలో ముంచి బజ్జీల్లా వేస్తారు. పోషకాలు పుష్కలంగా ఉండే వీటితో చాలా మంది పచ్చళ్లు పెట్టుకోవడం, కూరలు వండుకోవడం సాధారణం అక్కడ. కశ్మీర్, పంజాబ్ ప్రాంతాల ప్రత్యేకం ఈ వంట. ❑

## వ్యథ

# ఆందోళన తగ్గితే మార్గం స్ఫురిస్తుంది



**ప్రశ్న:** ప్రేమ పవిత్రం అంటారు. ప్రేమికులు ఒకరి కోసం ఒకరు ప్రాణం ఇస్తారు అంటారు. స్నేహం, క్షమ, త్యాగం, సహకారం ప్రేమకు పునాది అంటారు. అలాంటి ప్రేమ విఫలమైతే హత్యలు, ఆత్మ హత్యలకు కొందరు పాల్పడుతుంటారు. అలాగే ప్రేమికుల మధ్య తలెత్తే మనస్పర్థలు, వివాదాలు, వాదనలు హింసకు దారితీస్తున్నాయి. ఈ మధ్య చిత్తూరులో ఒక యువకుడు తన ప్రియురాలిని గొంతుకోసి హత్యచేశాడు. తరువాత అతను తనగొంతు చేతులు కోసుకుని కొన ఊపిరితోపడి ఉంటే పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు. వారిద్దరికి రెండేళ్ల క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయ్యింది. అది ప్రేమగా బలపడింది. ఆఖరికి వివాదాలకు దారితీసింది. హత్య, ఆత్మహత్యకు ప్రేరణగా మారింది. ఇటీవల చిత్తూరు జిల్లాలోనే ఒక వివాయేతర బంధం హత్యకు దారితీసింది. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమించి వివాహం చేసుకున్నాడు. చేతినిండా సంపాదన ఉంది. అయితే ప్రేమించిన భార్య ఉండగానే మరొక ఇల్లాలితో సంబంధం పెట్టుకున్నాడు. ఆ విషయం బయటపడటంతో ఆమె భర్త, ఇతరులు కలిసి అతని మీద కోపంతో అతని అన్నను హత్య చేశారు. ఈ కేసు కూడ పోలీసుల దర్యాప్తులో ఉంది. ఇది కేవలం చిత్తూరు జిల్లాకే పరిమితంకాదు. రాష్ట్రంలోను, దేశంలోను ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు ఆడపిల్లలకు భయమేస్తోంది. నా పరిస్థితి అలాగే ఉంది. నేను బి.టెక్ పాసయ్యాను. బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నాను. ఏడాదిక్రితం ఒక అబ్బాయితో పరిచయం అయ్యింది. అతను నేను పనిచేస్తున్న కంపెనీలోనే ఉద్యోగం చేస్తున్నాడు. మా ఇద్దరికులాలు కుటుంబ ఆర్థిక పరిస్థితులు వేరు. అతనంటే నాకు ఇష్టమే అయితే మా తల్లిదండ్రులకు విషయం చెప్పాలంటే భయంగా ఉంది. మా అమ్మ, నాన్న ఏమాత్రం సమ్మతించరని తెలుసు. మా అన్నయ్య ఏమాత్రం సహించడు. విషయం చెపితే మా అన్న అతన్ని చంపడానికి కూడ వెనుకాడడని భయంగా ఉంది. ఇంట్లో వారికి భయపడి అతన్ని తిరస్కరిస్తే ఏమి చేస్తారో నన్న ఆందోళన ఉంది. అతను ఫోన్ చేసిన వెంటనే మాట్లాడక పోతేనే ఆవేశపడిపోతుంటాడు. ఒకసారి ఫోన్ కూడా పగులగొట్టారు. గత కొంతకాలంగా ఈ మానసిక సంఘర్షణతో సతమతమవుతున్నాను. క్రమంగా డిప్రెషన్‌కు గురవుతున్నాను. ఆత్మహత్యచేసుకుంటే ఏ బాధా ఉండదని అనిపిస్తోంది. అయితే ఈ విషయాన్ని పరిష్కరించుకోవడంమాని ఆత్మహత్య చేసుకోవడం పిరికి చర్య అనిపిస్తున్నది. అయితే పరిష్కార మార్గం తెలియడం లేదు. కాబట్టి నాకు మార్గం తెలుపగలరు. అలాగే ఇలాంటి మానసిక స్థితికి కారణాలు, పరిష్కార మార్గాలు తెలపండి. ప్రేమలో పడే ముందు లేని భయాలు తరువాత ఎందుకు కలుగుతున్నాయి? హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడే వారిలో ఏదైనా మానసిక సమస్యలు ఉంటాయా? అమ్మాయిలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అన్న అంశాలపైన అవగాహన కల్పించండి?

**- ఒక సోదరి, చిత్తూరు.**

**జవాబు:** అమ్మా, మీ బాధ, భయం ఆందోళన అర్థం చేసుకున్నాను. మీరు వ్యక్తం చేసిన సమస్యలు సమాజంలో అతికొద్ది శాతం మాత్రమే ఉన్నాయి. ఎప్పుడో ఎక్కడో ఒక సంఘటన జరిగినపుడు దానికి విశేష ప్రచారం జరుగుతుంది. దీంతో సమాజమంతా ఇంతేనా అన్న అనుమానం కలుగుతుంది. రైల్వే స్టేషన్లు, బస్టాండులు, గుడులు, యాత్రాస్థలాలలో దొంగలు ఉన్నారు జాగ్రత్త అన్న హెచ్చరిక బోర్టులు కనిపిస్తాయి. అక్కడికి వచ్చే వేలాది మందిలో నలుగురో, ఐదుగురో దొంగలు ఉంటారు. అంత మాత్రాన బోర్డును చూసి భయపడి అందరినీ దొంగలుగా భావించ కూడదుకదా? అలాగే ఎక్కడో ఒకటి రెండు సంఘటనలు చూసి మొత్తం సమాజానికి ఆపాదించడం మంచిది కాదు. ఇక ప్రేమ విషయానికి వస్తే అదొక ఉద్వేగ సమస్యగా భావించాలి. మనసు ఎరిగి, స్థాయి, స్థితికి తగిన వ్యక్తిని ప్రేమించిన వారికి సమస్యలు ఎదురయిన సందర్భాలు లేవు. అయితే ఉద్వేగంలో ఉన్నవారు. విపరీత ప్రవర్తన గలవారు మాత్రమే ఇలాంటి దారుణాలకు పాల్పడుతుంటారు. వ్యామోహం, లైంగిక వాంఛలు, తపన ప్రేరకాలుగా పనిచేసి ప్రేమలోపడే వారిలోనే సమస్యలు ఎదురవుతుంటాయి. ఆధునిక ప్రేమికుల్లో కొందరు మానసిక రుగ్మతలతో బాధపడే వారు ఉన్నారు. బైపోలార్ డిజార్డర్, సైకోసిస్, మానియా, డిప్రెషన్ సమస్యలతో ఉన్న వారు కూడ ప్రేమలో పడుతుంటారు. వారిలో ఉన్న లోపాలను గుర్తించకుండా తమలోని వ్యామోహాన్ని సంతృప్తి పరచేందుకు కొందరు ప్రేమలో పడుతుంటారు. ఇలాంటి వారు ప్రేమ విఫలం అయితే తట్టుకోలేక హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కాబట్టి అమ్మాయిలు కొంత జాగ్రత్త పడి వ్యక్తిత్వం, ప్రవర్తనను పరిశీలించి ప్రేమిస్తే మంచిది. అంతే తప్ప వెంటపడటం, ప్రేమకోసం చేతులు కోసుకోవడం లాంటి చేష్టలు ఉన్నవారికి ఆదిలోనే దూరంగా ఉంటే మంచిది. ఒక వేళ తెలియక ప్రేమలో పడిన వారు విషయం తెలిసిన వెంటనే నిపుణులను కలిసి కౌన్సెలింగ్ తీసుకోవడం మంచిది. ఇక మీ విషయానికి వస్తే మీకు ముందు నుయ్యి, వెనకగొయ్యి అన్నట్టు ఉంది. మీ ప్రియుడు ఒకసారి సెల్‌ఫోన్ పగులుగొట్టారని చెప్పారు. కాబట్టి ఆయనలో ఉద్వేగ, ప్రవర్తనా లోపాలు ఉండే అవకాశం ఉంది. ముందు ఈ ప్రేమను కొనసాగించడం మంచిదా? లేదా అన్నది తేల్చుకోండి. తరువాత వివేకంతో ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించండి. ఆందోళన తగ్గి మార్గం కనిపిస్తుంది. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

## ఆధ్యాత్మికం

# సాయీ రమణీయం



**మానవులంతా ఒకటే.** అంతే కాదు సత్పురుషులంతా ఒకటే. సత్పురుషులు సజీవంగా ఉన్నా, మహాసమాధి చెందినా వారంతా ఒకటిగానే భాసిస్తారు. చూడటానికి ఒకటిగానే అనిపిస్తారు కాని గ్రహించగల్గిన వారికి ఒకటిగానే అనుభవాలనిస్తారు. మూలే శాస్త్రి ఒకసారి షిరిడీకి వచ్చాడు-సాయిని దర్శించుకోవటం కోసం కాదు, కోటీశ్వరుడైన బుట్టీ ఆ సమయంలో షిరిడీలో ఉన్నాడు కాబట్టి ఆయనను కలుసుకోవాలని వచ్చాడు. మూలే శాస్త్రి గురువు రామచంద్ర దూండీరాజ్ ఘోలప్, ఘోలప్‌స్వామి భౌతికకాయాన్ని విడిచి కొన్ని ఏండ్లయినది. షిరిడీకి వచ్చిన మూలే శాస్త్రి సాయిని దర్శించటానికి వెళ్లాడు. సాయి స్థానంలో తన గురువైన ఘోలప్ స్వామి కనిపించాడు. అప్పుడు మూలే శాస్త్రికి కనువిప్పు కలిగింది. తన గురువు ఘోలప్, సాయిబాబా ఒకటేనని. ఇది సాయిబాబా సజీవంగా ఉన్నప్పుడు ద్వారాకామాయిలో జరిగిన సంఘటన. సాయి మహాసమాధి చెందాడు 15 అక్టోబరు. 1918న. లోకంలో సాయితో బాటు ఇతర సద్గురువులు కూడా ఉన్నారు. వారిలో ఒకరు తిరువణ్ణామలూ లోని రమణ మహర్షులు. ఆయన భక్తురాలు శ్రీమతి సుశీలాదేవి. ఆమె తన కుటుంబంతో స్విట్జర్లాండులో ఉంటోంది. రమణ మహర్షి ఏప్రిల్ 24, 1950న మహాసమాధి చెందారు. ఆ సమయంలో ఆమె రమణుల భౌతిక కాయాన్ని చూడలేక పోయానని విచారించింది. కాని రమణులు ఆమెను వ్యాకుల పడనిచ్చు? సుశీలా దేవి కుటుంబం రమణులు మహాసమాధి చెందిన తరువాత 15 రోజులకు మద్రాసు చేరారు. మద్రాసులో వారికి శ్రీ సాయిబాబా మందిరం వారు కలిసి, తాము తలపెట్టనున్న మందిర నిర్మాణానికి ఆర్థిక సాయం అడిగారు. ఆమె తన సద్గురువు రమణులని చెప్పింది. ఆ మందిరం వారు సాయి బాబాకు రమణులకు కించెత్తు కూడా తేడా లేదని తెలిపారు. ఆమె వెంటనే నిర్ధారణ కొరకు షిరిడీకి వెళ్లింది. సాయి కూడా సమాధి చెందారు. ఆమె గురుస్థానంలోని నంది విగ్రహానికి ఎదురుగా ఉన్న సాయిబాబా పటం చూసింది. ఆ పటంలో ఆమె కనిపించింది సాయి కాదు, రమణ మహర్షి, సత్యమే. ఆమెకే కాదు, శ్రీమతి డోంగ్రే అనే మహిళ అటువంటి అనుభవాన్ని పొందిన మరో భక్తురాలు. సాయి-రమణులు ఒకటే అని ఆమెకు గురుస్థానంలో అనుభం కల్గిన దినం మార్చి 3, 1953. ఇది సాయినాథుని రమణీయత.

**- యం.పి.సాయినాథ్**

## రోడ్డుప్రమాదంలో బంగ్లా చీఫ్‌క్యూరేటర్‌కు తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ:** మాజీ రంజీక్రికెటర్ బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు చీఫ్‌క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్న ప్రవీణ్ హింగానికర్ బుధవారం రోడ్డుప్రమాదానికి లోనయ్యారు. మహారాష్ట్రలోని బుల్దానాజిల్లాలోని మెకర్‌తాలూకీ సమీపంలోని సంవృద్ధిహైవేపై ఆగి ఉన్న



ట్రక్‌ను కారు వెనుకనుంచి వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రవీణ్ హింగానికర్‌భార్య సువర్ణ హింగానికర్ స్పాట్‌లోనే చనిపోయారు. తీవ్ర గాయాలతో ఉన్న ప్రవీణ్‌ను మెకర్‌రూలర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది. కారుడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విదర్భ తరపున ప్రవీణ్ క్రికెట్ ఆడాడు. 52 మ్యాచ్‌ల్లో 1400 పరుగులతోపాటు 47 వికెట్లు తీసిన రికార్డు ఉంది. 2018లో బిసిబి ప్రవీణ్ హింగానికర్‌ను అసిస్టెంట్ పిచ్‌క్యూరేటర్‌గా నియమించుకుంది. ప్రస్తుతం ప్రవీణ్ హింగానికర్ బిసిబి ప్రధాన పిచ్‌క్యూరేటర్‌గా విధుల్లో ఉన్నాడు.



## ఓటమి అక్కసుతో రొనాల్డో విలనిజం

**దుబాయి:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ఆటతీరులో ఎంత ముందుంటాడో పిచ్చిప్రవర్తనలో కూడా ముందుకుపోతున్నాడు. అల్ నసర్ కెప్టెన్ మ్యాచ్ ఓడిపోయామన్న కోపంలోప్రత్యర్థి ఆటగాడి తలను నేలకేసి కొట్టడం సంచలనం కలిగించింది. సౌదీ ప్రొ లీగ్‌లోభాగంగా మంగళవారం అర్థరాత్రి అల్ హిలాల్ అల్‌నసర్ మధ్య మ్యాచ్‌జరిగింది. మ్యాచ్‌లో రొనాల్డో సేన 0:2తో అల్‌హిలాల్‌చేతిలో ఓటమి పాలయింది. ఈ విషయం పక్కనపెడితే ఆట 56వ నిమిషంలో ఆల్ హిలాల్ ఆటగాడు గుస్టావోపైకి దూసుకు వచ్చిన రొనాల్డో ఆతని తలను తన చేత్తో అదిమిపట్టుకుని ఒక్కసారిగా కిందకు పడేసాడు. ఈ క్రమంలో గుస్తావో తల గ్రౌండ్‌కు బలంగా తాకింది. ఈ చర్యతో స్టాండ్స్‌లోని ప్రేక్షకులతోపాటు తోటి ఆటగాళ్లుకూడా షాక్ అయ్యారు. ఉద్దేశ్యపూర్వకంగా ఆటగాడిని గాయపరిచినందుకుగాను రిఫరీ రొనాల్డోకు ఎల్లో కార్డును జారీచేసాడు.




# పంజాబ్‌కింగ్స్‌తో మ్యాచ్‌కు జట్టులో మార్పులు

### నేడు ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడింట ఓడిపోయిన ఆర్సీబీ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అయింది. పంజాబ్‌కింగ్స్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో చేజేతులా ఓటమిని తెచ్చుకున్న ఆర్సీబీ మళ్లీ విజయాలబాట పట్టడంపై ఫోకస్‌పెట్టింది. ఈ క్రమంలోనే టీమ్ బలహీనతలను అధిగమించేందుకు జట్టులో మార్పులకు సిద్ధం అవుతోంది. బ్యాటింగ్‌లో టాప్ మూడు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం అవుతుండటం బౌలింగ్‌లో సిరాజ్ ఒక్కడే రాణిస్తుండటంతో ఆర్సీబీ విజయాలకు చేరువకాలేకపోతోంది. ఈ క్రమంలోనే బ్యాటింగ్ బౌలింగ్ లైనప్‌ను పటిష్టంచేస్తోంది. ఐదు మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శనచూపిన ఆటగాళ్లపై వేటు వేస్తోంది. బౌలింగ్‌లోను విఫలం అవుతున్న హార్షల్‌పటేల్‌పై వేటువేసి సిద్ధార్థ్‌కౌల్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భావిస్తోంది. అంతేకాకుండా వెటరన్ స్పిన్నర్ కర్ణ్‌శర్మను జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. అంచనాలను అందుకోలేకపోయిన వనిందు హసరంగాను కూడా పక్కనపెట్టేందుకు ఆర్సీబీ సిద్ధం అవుతోంది. ఆతని స్థానంలో మైకేల్‌బ్రేస్‌వెల్‌ను ఆడిస్తే టీమ్ బ్యాటింగ్ డెప్త్ పెరుగుతుందని భావిస్తోంది. ఓపెనర్లు విరాట్‌కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్‌లు రాణిస్తుండగా యువబ్యాటర్ మహిపాల్ లోమ్రోర్ విఫలం అవుతున్నాడు. ఆతనిస్థానంలో అనూజ్‌రావత్‌కు అవకాశాలివ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కూడా సూపర్‌ఫామ్‌లో ఉండగా దినేశ్‌కార్తీక్ షెహబాజ్ అహ్మద్ విఫలం అవుతుండటం జట్టు ఛాన్స్‌లను దెబ్బతీస్తోంది. ఇద్దరూ రాణిస్తే ఆర్సీబీకి తిరుగే ఉండదు. బౌలింగ్‌లో సిరాజ్‌మినహా అందరూ వేస్ట్ అన్నట్లు తయారయ్యారు. హార్షల్‌పటేల్, విజయ్‌కుమార్ వైశాఖ్‌ధారాళంగా పరుగులిచ్చారు. వ్యాన్‌పార్నెల్‌సైతం అటు బౌలింగ్ ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలం అవుతునానడు. ఆతనిస్థానంలో డేవిడ్ విల్లేను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా విరాట్‌కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, అనూజ్‌రావత్/మహీపాల్ లోమ్రోర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, వనిందు హసరంగా/మైకేల్‌బ్రేస్‌వెల్, వ్యాన్‌పార్నెల్/డేవిడ్‌విల్లే, కర్ణశర్మ/విజయ్‌కుమార్ వైశాఖ్, సిద్ధార్థ్‌కౌల్/హార్షల్‌పటేల్ మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని అంచనా.

## క్రికెట్‌లో మేమిద్దరం స్కూల్‌మేట్స్

### కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌ల మనోగతం



**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఐపిఎల్‌లో రెండో ఖరీదైన ఆటగాడు కామెరాన్‌గ్రీన్ బ్యాట్‌తోపాటు బంతితోనూ సత్తాచాటాడు. 40 బంతుల్లో 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గ్రీన్ నాలుగు ఓవర్లలో 29 పరుగులిచ్చి మార్‌క్రమ్ పడగొట్టాడు. మరో ఆసీస్‌క్రికెటర్ టిమ్‌డేవిడ్ ఫీల్డింగ్‌లో సత్తాచాటాడు. నాలుగు క్యాచ్‌లు అందుకున్న టిమ్ వాషింగ్టన్‌సుందర్‌నురనౌట్‌చేసి ముంబయి విజయంలో కీలకపాత్రపోషించాడు. సన్‌రైజర్స్‌పైముంబయిని గెలిపించిన ఈ ఇద్దరూ ఆస్ట్రేలియావాసులు బాల్యస్నేహితులు. కలిసే క్రికెట్ ఆడారు. మ్యాచ్ అనంతరం గ్రీన్, డేవిడ్ మాట్లాడిన విడియోను ఐపిఎల్ విడుదలచేసింద. ఇ గ్రీన్, తాను ఒకే స్కూలుకు చెందినవాళ్లమన్న టిమ్‌డేవిడ్ వయసులో తనకంటే చిన్నవాడైన గ్రీన్ తన బౌలింగ్‌లో గ్రీన్‌సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టేవాడని గుర్తుచేసాడు. గ్రీన్ ఇప్పటి అంత పొడుగ్గా ఉండేవాడు కాదన్నాడు. ఇపుడుగ్రీన్‌నుచూస్తే ఎంతో గర్వంగా ఉందన్నాడు. వాషింగ్టన్‌సుందర్‌ఋ రనౌట్‌చేయడం తనకు ఫేవరేట్ అనిటిమ్ డేవిడ్ తెలిపాడు. మిడాన్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న టిమ్ బుల్లెట్‌లా విసిరిన బంతి స్టంప్స్‌కు తాకింది. అప్పటికే వాషింగ్టన్ సుందర్‌క్రీజ్‌కు కొద్దిదూరంలో ఉండిపోయాడు. ఆ రనౌట్‌ను తాను ఊహించలేదన్నాడు.

## మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలంటూ సిరాజ్‌కు మెసేజ్‌లు

### దర్యాప్తు చేపట్టిన బిసిసిఐ యాంటికరెప్షన్ వింగ్

**ముంబయి:** క్రికెట్‌రంగంలోమరోసారి మ్యాచ్‌ఫిక్సింగ్‌కలకలం చెలరేగింది. మ్యాచ్‌ఫిక్సింగ్‌చేయాలని ఒక వ్యక్తి పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను సంప్రదించాడు. బెట్టింగ్‌లవల్ల చాలా సొమ్ము నష్టపోయానని, జట్టులోని అంతర్గత విషయాలు చెబితే భారీ మొత్తం చెల్లిస్తామంటూ ఒక వ్యక్తి సిరాజ్ వాట్సాప్‌కు సందేశాలుపంపించాడు.




దీనితో సిరాజ్ వెంటనే అప్రమత్తం అయి బిసిసిఐ అవినీతి నిరోధకవిభాగానికి ఫిర్యాదుచేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా జట్టు భారత్‌లోపర్యటించింది. అంతకుముందే జనవరి, ఫిబ్రవరిలో శ్రీలంక, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు వచ్చి వన్డే, టి20 సిరీస్‌లు ఆడాయి. ఈ సిరీస్‌ల్లో భారత జట్టుకు సంబంధించిన అంతర్గత విషయాలు చెప్పాలని సదరు వ్యక్తి సిరాజ్‌కు మెసేజ్‌లుచేసినట్లుసమాచారం. అయితే సిరాజ్‌ను సంప్రదించిన వ్యక్తి బుకీ కాదు. ఆతడు హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్. మ్యాచ్‌లపై బెట్టింగ్‌లు వేయడం ఇతనికి అలవాటు, బెట్టింగ్‌లో చాలా సొమ్మునష్టపోయాడు. దీనితో జట్టు అంతర్గత విషయాలు చెప్పాలంటూ సిరాజ్‌ను సంప్రదించాడు. ఈ విషయాన్నిసిరాజ్ వెంటనే మాకు తెలియజేసాడని, సిరాజ్ సమాచారం ఆధారంగా ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని విచారణలోమరిన్ని వివరాలు వస్తాయని బిసిసిఐ అధికారి ఒకరుతెలిపారు. ఆర్సీబీకి చెందిన కీలక సమాచారం ఇవ్వాలంటూ ఈ వ్యక్తి సిరాజ్‌ను సంప్రదించాడని బిసిసిఐ వెల్లడించింది. మహ్మద్‌సిరాజ్ స్వస్థలం కూడా హైదరాబాదే కావడంతో ఈ అంశంప్రాధాన్యతను సంతరించుకుంది. గతంనుంచే సిరాజ్‌తో ఆతనికి సంబంధాలున్నాయా? అన్న అంశంలో కూడా దర్యాప్తుచేస్తున్నట్లు బిసిసిఐ యాంటి కరెప్షన్ యూనిట్ తెలిపింది.

## ఢిల్లీ కేపిటల్స్ టీమ్ కిట్స్ చోరీ!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్ ఢిల్లీకేపిటల్స్ కలిసిరావడం లేదు. ఐదు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయిన జట్టు పాయింట్లపట్టికలో అట్టడుగున ఉంది. తర్వాత మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను ఢీకొడుతోంది. గురువారం సాయంత్రం ఏడున్నరగంటలకు ఈమ్యాచ్ షెడ్యూలు అయింది. ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియందీనికి వేదిక అవుతోంది. సొంతగడ్డపై జరుగుతున్న ఈమ్యాచ్‌లో



అయినా ఢిల్లీ కేపిటల్స్ బోణీచేయాలని ధీమాతో ఉంది. ఈక్రమంలో ఢిల్లీ కేపిటల్స్ కిట్స్ ఎవరో ఎత్తుకుపోయాయి. బ్యాటర్లు, ఆర్మ్‌ప్యాడ్స్, థైప్యాడ్స్, షూస్ గ్లోవ్స్ ఇతర విలువైన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులుచోరీ చేసారు. మొత్తంగా 16 బ్యాట్లు చోరీ అయ్యాయి. ఆర్సీబీతో బెంగళూరులో జరిగిన మ్యాచ్ ముగించుకుని ఢిల్లీకి వచ్చిన తర్వాత చోరీని టీమ్ గుర్తించింది. బసచేసిన హోటల్ గదుల్లో ఉంచిన కిట్‌బ్యాగుల్లోనుంచి వస్తువులన్నీ కనిపించలేదు.

టీమ్‌కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, ఫిల్‌సాల్ట్, యాష్‌ధుల్, కిట్ బ్యాగుల్లోనుంచి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. టీమ్‌మేనేజర్ ఢిల్లీ కేపిటల్‌ఫ్రాంచైజీకి తెలిపారు. దీనిపై ఫ్రాంచైజీ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసినట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్టు డిప్యూటి పోలీస్‌కమిషనర్ దేవేష్‌కుమార్ మహ్లాతెలిపారు. ఓవర్సీస్ ప్లేయర్లకు చెందిన ఒక్కోబ్యాట్‌మన కరెన్సీలో లక్షరూపాయలకుపైబడి ఉంటుందని వివరించారు. సమగ్ర దర్యాప్తుచేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

## మార్కెట్ నుంచి 53 లక్షల మంది ఇన్వెస్టర్ల ఔట్

**ముంబై, ఏప్రిల్ 19:** కరోనా మహమ్మారి అడుగుపెట్టిన కాలాన్ని గుర్తు చేసుకోండి. 2020 మార్చిలో స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చూశాయి. ఆ తర్వాత నుంచి ర్యాలీ బాటపట్టాయి. లాక్‌డౌన్‌లతో ప్రజలు చాలా మంది తమ ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. అది స్టాక్ మార్కెట్లకు ఒక విధంగా మద్దతుగా నిలిచింది. షార్ట్ టర్మ్ ట్రేడింగ్ కోసం లక్షలాది మంది ఈక్విటీ మార్కెట్లోకి వచ్చారు. డీమ్యాట్ ఖాతాలు తెరిచేందుకు పెద్ద రద్దీయే నెలకొంది. కానీ ఆ తర్వాత క్రమంగా పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. ఫలితంగా గత 9 నెలల కాలంలో యాక్టివ్ క్లయింట్లు 53 లక్షలు తగ్గిపోయినట్లు ఎన్‌ఎస్ఇ గణాంకాలు తెలియచేస్తున్నాయి. గడచిన తొమ్మిది నెలలుగా యాక్టివ్ క్లయింట్ల సంఖ్య నెలనెలా తగ్గుతూ వస్తోంది. మార్చి చివరికి 3.27 కోట్లకు పరిమితమైంది. కానీ 2022 జూన్ నాటికి ఇది 3.8 కోట్లుగా ఉండడం విశేషం. కరోనా కొంత తగ్గిన తర్వాత కూడా చాలా మంది వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఇంటి నుంచే పని చేశారు.




దాంతో ట్రేడింగ్‌కు, ఈక్విటీ ఇన్వెస్టింగ్‌కు వెసులుబాటు లభించింది. 2022-23 సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులు గడచిన మూడు సంవత్సరాల్లో తక్కువగా నమోదయ్యాయి. 2020-21లో రూ.68,400 కోట్లను రిటైల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులుగా పెట్టఆ, 2021-22లో రూ.1.65 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. కానీ 2022-23లో కేవలం రూ.49,200 కోట్లనే పెట్టుబడి పెట్టారు. అంతేకాకుండా రిటైల్ ఇన్వెస్టర్ల సగటు రోజువారీ టర్నోవర్ ఎన్‌ఎస్ఇలో మార్చి నెలకు సంబంధించి 29శాతం తగ్గి రూ.23,700 కోట్లుగానే ఉంది. కరోనా తర్వాత ఈక్విటీ మార్కెట్లు బుల్ ర్యాలీ చేశాయి. గత యేడాదిన్నర కాలంలో ఈక్విటీ ఎన్నో ప్రతికూల అంశాల ప్రభావంతో డౌన్ సైడ్ ప్రయాణం చేస్తున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఎక్కువగా నష్టపోయాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిల్లినట్లు తెలుస్తోంది.



## ఇండిగోకే ప్రయాణికుల మొగ్గు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** దేశీయ విమాన యాన రంగం పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటోంది. కొవిడ్ సమయంలో అతలాకుతలం అయిన ఈ రంగం ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయంగా ఏకంగా 3.75 కోట్ల మంది ప్రయాణాలు చేశారు. గతేడాది ఇదే సమయంలో 2.47 కోట్ల మంది ప్రయాణించారు. గతేడాదితో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య 51.7 శాతం మేర పెరగడం విశేషం. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (సిడిసిఏ) డేటాను విడుదల చేసింది. ఒక్క మార్చిలోనే 128.93 లక్షల ప్రయాణాలు చేసినట్లు పేర్కొంది. గతేడాది మార్చిలో ఈ సంఖ్య 106.19 లక్షలుగా ఉంది. ఫిబ్రవరి




నెలతో పోలిస్తే మార్చిలో ప్రయాణికుల సంఖ్య 21.41 శాతం మేర పెరగడం విశేషం. మార్కెట్ వాటాపరంగా దేశీయ అతిపెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో మార్చి అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ప్రయాణికుల్లో 56.8శాతం వాటా ఇండిగోదే. మార్చి నెలలో మొత్తం 73.17 లక్షల మంది ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఈ విషయంలో 8.9శాతం మార్కెట్ వాటాతో విస్తారా రెండో స్థానంలో నిలిచింది. ఎయిరిండియా 8.8శాతం వాటాతో మూడో స్థానంలో నిలిచింది. కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించి ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా మునుపటి నెలతో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు పెరిగిందని డిజిసిఏ తెలిపింది. అదే సమయంలో స్పైస్‌జెట్ మార్కెట్ వాటా 70 పాయింట్లు, గో ఫస్ట్ విమానాల మార్కెట్ వాటా 100 బేసిస్ పాయింట్లు తగ్గడం విశేషం. ఇక ప్యాసింజర్ లోడ్ ఫ్యాక్టర్ విషయాన్ని పరిశీలిస్తే, స్పైస్‌జెట్ ఈ విషయంలో 92.3 శాతంతో ముందు వరుసలో ఉంది. 91.6శాతంతో విస్తారా, 90.2శాతంతో గోఫస్ట్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## నష్టాల టెక్ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడుల పెంపు


**ముంబై, ఏప్రిల్ 19:** ప్రభుత్వ రంగంలోని దిగ్గజ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి. ప్రజల నుంచి సేకరించిన పాలసీ సొమ్మును అనేక మార్గాల్లో పెట్టుబడులు పెట్టి పాలసీదారులకు మంచి రాబడులను అందించడంలో ఈ సంస్థ మంచి పేరుగాంచింది. ఇటీవల అనేక ఆరోపణలతో కుప్పకూలిన అదానీ గ్రూప్ కంపెనీల్లో తన పెట్టుబడులను పెంచి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది ఎల్ఐసి. దీనిపై అనేక ఆరోపణలు, రాజకీయ వివాదాలు కూడా వచ్చిన విషయం విదితమే. ఈ త్రైమాసికంలో క్రమంలో ఇటీవల నాలుగో త్రైమాసికాలు విడుదలతో కుప్పకూలిన టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కంపెనీలో కూడా ఇన్సూరెన్స్ దిగ్గజానికి పెట్టుబడులున్నాయి. మార్చి 31, 2023తో ముగిసే



త్రైమాసికానికి ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన షేర్ హోల్డింగ్ వివరాలను విడుదల చేసింది. ఇందులోని సమాచారం ప్రకారం ఎల్ఐసి కొత్త పెట్టుబడుల ద్వారా ఇన్ఫోసిస్ కంపెనీలో వాటాను పెంచుకున్నట్లు వెల్లడైంది. ఇన్ఫోసిస్‌లో 29,82,44,977 ఈక్విటీ షేర్లను అంటే 8.19 శాతం వాటాను ఎల్ఐసి కలిగి ఉంది. అంతకుముందు ఎల్ఐసికి కేవలం 7.71శాతం వాటాలు మాత్రమే ఉన్నాయి. అలాగే ఇన్ఫోసిస్ కంపెనీలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 68.95శాతం వాటాలను కలిగి ఉండగా, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి 31.33శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 1.30శాతం, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 1.19 శాతం టెక్ కంపెనీలో పెట్టుబడులను కలిగి ఉన్నాయి. వీటికి తోడు హెచ్‌డిఎఫ్‌సి, యుటిఐ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ట్రస్టీ పెట్టుబడులు పెట్టిన టాప్ మ్యూచువల్ ఫండ్ కంపెనీలుగా నిలిచాయి. దేశీయ స్టాక్‌మార్కెట్లలో ఇన్ఫోసిస్ షేర్లపతనం కల్లోలం సృష్టించిన విషయం విదితమే.

## మళ్లీ 10 వేల మందికి మెటా గుడ్‌బై!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికాలోని చాలా టెక్ ఆధారిత కంపెనీలు తమ వ్యాపారాలను కాపాడుకునేందుకు ఉద్యోగుల కోతలను ప్రకటిస్తున్నాయి. ఖర్చుల మదింపుతో వ్యాపార పునర్నిర్మాణం చేపట్టి సంక్షోభ సమయంలో నిలదొక్కుకోవాలని యాజమాన్యాలు చూస్తున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా దిగ్గజం మెటా మరో రౌండ్ లేఆఫ్స్ వైపుగా అడుగులు వేస్తోంది. కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో బుధవారం నుంచి తొలగింపులు ప్రారంభించడానికి కంపెనీ సిద్ధంగా ఉందని తెలుస్తోంది. బృందాల పునర్నిర్మాణంలో భాగంగా సమర్థత లక్ష్యం దిశగా పనిచేసేందుకు మార్క్ జుకర్‌బర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీ ఉద్యోగులకు పంపిన మెమో ప్రకారం తొలగింపులు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్ విభాగాల్లో ఉండనున్నాయని తెలుస్తోంది. దీనికి ముందు మార్చిలో జుకర్‌బర్గ్ ప్రకటించిన విధంగా ఏప్రిల్ చివర్లో 10వేల మంది ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు తెలుస్తోంది. మే లో మరో రౌండ్ కోతలు అమల్లోకి రానున్నాయి. మెటా ఇప్పటికే నవంబరులో 13శాతం ఉద్యోగులను అంటే దాదాపు 11వేల మంది ఉద్యోగులను తగ్గించింది. సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల నిష్పత్తిని వ్యాపార-పరిపాలనా సిబ్బందికి రీబ్యాలెన్స్ చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం భారీ తొలగింపులకు కారణంగా తెలుస్తోంది.




## రూ.33 లక్షల కోట్ల సేవల ఎగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత సేవల ఎగుమతులు గణనీయంగా వృద్ధి చెందుతాయని సేవల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎస్ఇపిసి) అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం ఎగుమతులు భారీగా పెరగడంతో, ఈ యేడాది కూడా అదే ధోరణి ఉంటుందని తద్వారా 2023-24లో సేవల ఎగుమతులు 400 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని ఎస్ఇపిసి అభిప్రాయపడింది. 2022-23లో దేశ సేవల ఎగుమతులు అంతకుముందు యేడాది కంటే 42 శాతం పెరిగి 254 బిలియన్ డాలర్ల నుంచి 322.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రాథమిక డేటా చెబుతోంది. ఈ యేడాది మార్చితో ముగిసి 2022-23లో సేవల ఎగుమతులు రూ.25 లక్షల మార్కును చేరుకోవాలని లక్ష్యం నిర్దేశించాం. అయితే




అనుకున్న దానికంటే ఎక్కువగా రూ.26.50 లక్షల కోట్లను దాటాయి. ఇదే ధోరణి కొనసాగి, నిరంతర వృద్ధి సాధించగలిగితే సేవల ఎగుమతులు 375 బిలియన్ డాలర్ల నుంచి 400 బిలియన్ డాలర్లను చేరుకుంటుందని ఎస్ఇపిసి చైర్మన్ సునీల్ హెచ్ తలాటీ చెప్పారు.

## స్టాక్ సూచీలకు మళ్లీ నష్టాలే

**ముంబై, ఏప్రిల్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. చివరికి సెన్సెక్స్ 159.21 పాయింట్లు క్షీణించి 59,567.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 41.40 పాయింట్లు క్షీణించి 17,618.75 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు



నష్టాల్లో ముగిసాయి. జపాన్ బ్యాంకుతో ఇండస్ ఇండ్ బ్యాంకు రూ.821.11 కోట్లు విలువ చేసే రుణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బ్యాంకు షేరు బుధవారం 2.45 శాతం క్షీణించి రూ.1,118.80 వద్ద ముగిసింది.

## 90% తగ్గిన అమెజాన్ సిఇఒ వేతనం!

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ప్రపంచంలో అత్యధిక వేతనం తీసుకుంటున్న సిఇఒల జాబితా ఉన్న అమెజాన్ సిఇఒ ఆండీ జెస్సీ స్థానం మరింత దిగజారింది. స్వచ్ఛంద సంస్థ యేడాదికి అత్యధిక జీతం తీసుకుంటున్న 100 మంది సిఇఒల జాబితా 2022ను విడుదల చేసింది. అందులో ఆండీ జెస్సీ స్థానం కిందకు పడిపోయింది. 2021లో 212 మిలియన్ డాలర్లతో 9వ స్థానంలో ఉన్నారు. ఈ మొత్తం అమెజాన్ ఉద్యోగులకు ఇచ్చే యావరేజీ శాలరీ కంటే 6,474 రెట్లు ఎక్కువ. అయితే 2022లో 99 శాతం వేతనం కోతను ఎదుర్కొన్నారు. కాబట్టే మోస్ట్ ఓవర్ పెయిడ్ సిఇఒలా జాబితాలో తన స్థానాన్ని కోల్పోయారు. 2021లో ఆండీ జెస్సీ శాలరీ 212 మిలియన్ల నుంచి 2022 నాటికి 1.3 మిలియన్లకు అంటే దాదాపు రూ.10కోట్లు తగ్గిందని అమెజాన్ ఇటీవల దాఖలు చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. అయినప్పటికీ, జెస్సీ బేస్‌పే 1,75,000 డాలర్ల నుంచి 3,17,500తో 80శాతం పెరిగింది. ఆండీ వేతనం తగ్గడానికి 2022లో స్టాక్ గ్రాంట్ అందకపోవడమే కారణమని తెలుస్తోంది. అంతేకాకుండా, 2021లో అందించిన అతని షేర్లలో కొంత భాగం ఈ సంవత్సరం అమెజాన్ అందించనుంది. మిగిలిన షేర్లను 2026 నుంచి 2031 చివరి నాటికి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇతర టెక్ దిగ్గజాల సిఇఒల వేతనాలను పరిశీలిస్తే, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల గత యేడాది 55 మిలియన్లు పొందగా, ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ సుమారు 99.4 మిలియన్లు, 2020లో గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ వార్షికవేతనం రెండు మిలియన్‌డాలర్లుగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.